www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 1 - 6 - 2025 | సంపుటి : 21 | సంచిక : 255 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




2వ పేజిలో..

## పిసిసి చీఫ్‌వి చిల్లర వ్యాఖ్యలు

ఎక్స్ వేదికగా హరీష్ రావు ఖండన

2లో.



15 రోజుల పాటురెండు పూటలా

## రేషన్ పంపిణీ

పకడ్బందీగా రేషన్ దుకాణాల నిర్వహణ

డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

**అమరావతి, (నినాదం):** చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీని ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ- సీఎంవో కార్యాలయం ట్వీట్ చేసింది. జగన్ ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదని మండిపడ్డారు. 05



తెలంగాణ జరూర్ ఆన.. అంటూ ప్రపంచ దేశాలన్నీ మురిసిపోయేలా జరిగిన 72వ మిస్‌వరల్డ్ పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి సుచాతా చాంగ్‌శ్రీ విజయం సాధించారు. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో జూలియా మోర్లీ విజేత పేరు ప్రకటించగా.. 71వ మిస్ వరల్డ్ క్రిస్టినా ప్రిజ్కోవా సుచాతాకు కిరీటాన్ని ధరింపజేశారు. కాగా, మిస్ వరల్డ్-2025 గ్రాండ్ ఫినాలే పోటీలు శనివారం రాత్రి వైభవంగా జరిగాయి.

## పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

సకాలంలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం

దేశంలో ఎక్కడా లేని విధంగా ఎపిలోనే పెన్షన్లు

జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లో సరుకులు

గత ప్రభుత్వంలో అనేక అవతకతవకలు

కోనసీమ పర్యటనలో సిఎం చంద్రబాబు



కోనసీమ, (నినాదం): కూటమి ప్రభుత్వం పేదల పక్షమని, తమ లక్ష్యం వారిని ఆదుకోవడమేనని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలను ఆదుకునేందుకు వీలుగు పెన్షన్ మొత్తాన్నిపెంచడమే గాకుండా సకాలంలో అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు. కోనసీమ జిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. కాట్రేనికోన మండలం చెయ్యేరులో లబ్దిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లా డుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు పెంచామని అన్నారు. 05

టిడిపి కార్యాలయంపై

## దాడి కేసు

సిఐడి విచారణకు హాజరైన ఆర్కె



**గుంటూరు (నినాదం):** :వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సీఐడీ విచారణ ముగిసింది.. రెండుగంటలపాటు సీఐడీ అధికారులు ఆర్కేను విచారించారు.వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి గుంటూరు సీఐడీ కార్యాలయానికి వెళ్లారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి అంశంలో సీఐడీ విచారణకి ఆయన హాజరయ్యారు ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో తనకు నోటీ-సు ఇచ్చారని తెలిపారు. నోటీసు ఇవ్వడంతో తాను విచారణకు హాజరయ్యానని చెప్పారు. 05



ప్రజా సమస్యలపై టీజెఎఫ్‌తో

## కలిసి పనిచేసేందుకు సిద్ధం

స్పష్టం చేసిన ప్రజా సంఘాలు మేధావులు

- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని టీజెఎఫ్ కొనసాగించాలి ..
- స్వరాష్ట్రంలో మిగిలిపోయిన ప్రజల ఆకాంక్షల సాధనకు నడుం కట్టాలి..
- నాటి ఉద్యమంలో సమన్వయం చేసినట్టే ప్రజా సంఘాలను పార్టీలను సమన్వయం చేయాలి..
- టీ జె ఎఫ్ పోషించే పాత్రకు మా సంపూర్ణ మద్దతు
- టీజెఎఫ్ రజతోత్సవ సభలో పాల్గొన్న వక్తలు

**హైదరాబాద్, (నినాదం):** నాటి తెలంగాణ ఉద్యమం లో కనబరిచిన స్ఫూర్తి ని తిరిగి నేడు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగించాలని, రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఇంకా మిగిలిన ప్రజా ఆకాంక్షలను అవసరాలను పరిపూర్ణం చేసేదిశగా తెలంగాణ ప్రగతి ఎజెండాను రూపొందించి అమలుకోసం ప్రజల తరపున పోరాడాలని తెలంగాణ ప్రజాసంఘాల నేతలు, మేధావులు టీజేఎఫ్ కు సూచించారు. తెలంగాణ సమాజం తెలంగాణ జర్నలిస్టుల వైపు మరోసారి చూస్తున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. 25 ఏండ్ల తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఆవిర్భావ రజతోత్సవాల ప్రారంభోత్సవ సభ ఆదివారం హైదరాబాద్ జలవిహార్‌లో ఘనంగా జరిగింది. టిజెఎఫ్ అధ్యక్షుడు అల్లం నారాయణ అధ్యక్షతన జరిగిన సభకు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా జర్నలిస్టులు హాజరయ్యారు.నాటి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న విద్యార్థి ఉద్యోగ అడ్వకేట్ సాంస్కృతిక తదితర పలు సంఘాల నేతలు పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం దాకా సాగిన విమలక్క ఆటపాటల 02

## ప్రభుత్వం కేవలం ఆలోచన మాత్రమే చేస్తుంది

ఆచరణలో పెట్టాల్సింది మాత్రం అధికారులే

వారి కృషి వల్లనే సరస్వతి పుష్కరాలు విజయవంతం: మంత్రి శ్రీధర్ బాబు



ప్రభుత్వం ఏదైనా ఆలోచన మాత్రమే చేస్తుందని ఆచరణలో పెట్టాల్సింది అధికారులేనని, మీలాంటి అధికారులు సమగ్ర కార్యాచరణతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల సరస్వతి పుష్కరాలు విజయవంతం అయ్యాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

-భూపాలపల్లి, మే 31 (నినాదం న్యూస్)

మంత్రి శ్రీధర్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పుష్కరాలు ఘనంగా నిర్వహిం చాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు నిర్విరామంగా కష్ట పడ్డారని తెలిపారు. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పని చేస్తేనే అది అమలు అవుతుందని నిరూపించారని, పుష్కరాలు వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినట్లు తెలిపారు.రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని 02



నారీశక్తిని సవాల్ చేసిన

## ఉగ్రవాదులు మట్టిలో కలిశారు: మోదీ

న్యూఢిల్లీ, (నినాదం): పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. 'రాణి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో ప్రధాని మాట్లాడారు. 03

రాఫెల్ విమానాలు

## కూలిపోయాయా?

సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి

ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు

రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి




న్యూఢిల్లీ, (నినాదం): చైనా ,పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించా రని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు.

ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహాన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను స్లపై చేయడంలో హెచ్ఏఎల్ ఆలస్యం చేస్తోందని.. అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ 02

దేశవ్యాప్తంగా

## 2,700 కోవిడ్ కేసులు ఏడు మరణాలు

న్యూఢిల్లీ, (నినాదం): దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది.



02

కెసిఆర్ మోడల్

## అభివృద్ధే కావాలి



కాంగ్రెస్ అభివృద్ధిని గమనించండి

కాంగ్రెస్, బిజెపిల తీరుతో వెనకబాటు: వేముల

**నిజామాబాద్, (నినాదం):** కెసిఆర్ నమూనాలోనే తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటివన్నీ అటకెక్కడంతో మళ్లీ పాత తెలంగాణ ముందుకు వచ్చిందన్నారు. తెలంగాణ అవతరణ ఉత్సవాలకు వెళ్తున్న వేళ పథకాలను సమీక్షించి సాగాలన్నారు. 02

## 10న భారత్ బంద్

నంబాల సహా 27 మంది ఎన్‌కౌంటర్‌కి నిరసనగా

పిలుపునిచ్చిన మావోయిస్టు పార్టీ

కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ

జూన్ 11 నుంచి ఆగస్టు 3 వరకు 27 మంది అమరుల స్మారక సభలు

మే 21న చీకటి రోజు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)** భారత విప్లవోద్యమ నాయకుడు, మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ బసవరాజ్ అలియాస్ నంబాల కేశవరావుసహా 27మంది కామ్రేడ్లను ఎన్‌కౌంటర్‌లో చంపడాన్ని నిరశిస్తూ జూన్ 10న భారత్ బంద్‌కి మావో యిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఆమేరకు పార్టీ కేంద్ర కమిటి అధికార ప్రతినిధి అభయ్ పేరుతో మీడియాకి లేఖ విడుదల చేశారు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్-బీజేపీ కేంద్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు కామ్రేడ్ బసవరాజ్ సహా 27 మంది పార్టీ, పీఎల్‌జీఏ కార్యకర్తలను హత్య చేయడాన్ని లేఖలో తీవ్రంగా ఖండి చారు. జూన్ 11 నుండి ఆగస్టు 3వరకు దేశవ్యాప్తంగా కామ్రేడ్ బసవ రాజ్ (బీఆర్) సహా 27మంది అమరుల స్మారక సభలు నిర్వహిం చాలని పార్టీ నిర్ణయించింది. 04



కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై

## చార్ పత్తా సినిమా మొదలైంది...



6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించేందుకు కొత్త ఎత్తుగడ

బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ

ఆ పార్టీతో బీఆర్ఎస్ పొత్తు ప్రసక్తే లేదు

రేవంత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశద్రోహమే

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

12

కేసీఆర్‌పై ఈగ వాలినా

## ఊరుకునేది లేదు

కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు

నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా

బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ

ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం

తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ

నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

02



నటుడు శ్రీకాంత్

## ప్రైవేటుగా పూజలు

శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడి సస్పెన్షన్

**తిరుపతి, (నినాదం):** : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు పడింది. సినీ నటుడు శ్రీకాంత్ కుటుంబానికి ప్రైవేటుగా నవగ్రహ శాంతి పూజలు నిర్వహించిన వ్యవహారంపై శ్రీకాళహస్తి ఆలయ అర్చకుడిపై ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. 05



మెగా డీఎస్సీ 2025

## హాల్ టిక్కెట్ల విడుదల



**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ఏపీ మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్లను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అభ్యర్థులుకు అధికారిక పోర్టల్ లేదా వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 02

దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో

## తెలంగాణ బిడ్డలు సేవలు

తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం

ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం

ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్



# కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

**హైదరాబాద్, (నినాదం):** కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్నగర్లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు. తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలతో పాటు - అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు రేవంత్ నివాళు లర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ ఎక్కుపెట్టిన వాళ్లు.. ప్రస్తుత రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్ది. బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ.. జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని,లేకుంటే రైలురోకోలాంటికార్యక్రమాకలు వెనకాడమని అన్నారు.

## ఇక గోసంరక్షణ నిర్వహణ సులువు

ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశు పోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# దేశవ్యాప్తంగా 2,700 కోవిడ్ కేసులు

## ఏడు మరణాలు నమోదు

**న్యూఢిల్లీ, (నినాదం):** దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రావు జాదవ్ చెప్పారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

**అధ:పాతాళానికి వెళ్తున్న గురుకులాలు**
**ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష**
**బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**హైదరాబాద్, (నినాదం):** ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధ:పాతాళానికి వెళ్తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పుకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు. ఇదేనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టు-కుని చెబుతున్న రాజ్యాంగ నీతి అని ప్రశ్నించారు. సంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సీలకు బాయ్స్, గర్ల్స్కు ఒకే చోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోందని.. అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ ఏర్పాటు- చేస్తే దాన్ని ఎందుకు మూసివేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు- చేశారని గుర్తుచేశారు. ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని అన్నారు. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిని కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చిందని గుర్తుచేశారు. గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రభుత్వం ఎందుకు సప్లమెంటరీ ఫీజు కట్టలేదని ప్రశ్నించారు. గురుకులాల విద్యార్థులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. గురుకులాల అసిస్టెంట్ కేర్ టేకర్స్ను అలుగు వర్షిని తొలగించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాల్లో సమ్మర్ క్యాంపులు పెట్టారని.. రేవంత్రెడ్డి పాలనలో సమ్మర్ క్యాంపులను రద్దు చేశారని ధ్వజమెత్తారు. అందాల పోటీ-లకు వచ్చిన వారికి 30 తులాల బంగారం ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వానికి బడ్జెట్ వస్తుంది.. కానీ పేద పిల్లల చదువుకు మాత్రం బడ్జెట్ లేదా అని నిలదీశారు. గురుకులాల్లో ఔట్ సోర్సింగ్, పార్ట్ -టైమ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదని అడిగారు. కాంగ్రెస్లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు బానిస బతుకులు ఎందుకు బతుకుతున్నారని ప్రశ్నించారు. పేద ప్రజలపై బాధ్యత లేని అధికారులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గురుకులాలు రాష్ట్రంలో ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించారు. గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ఉందని చెప్పారు. టాయిలెట్లను విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అలుగు వర్షినిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలుగు వర్షినిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## కెసిఆర్ మోడల్

# అభివృద్ధే కావాలి

**కాంగ్రెస్, బిజెపిల తీరుతో వెనకబాబు: వేముల**

**నిజామాబాద్, (నినాదం):** కెసిఆర్నమూనాలోనే తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటివన్నీ అటకెక్కడంతో మళ్లీ పాత తెలంగాణ ముందుకు వచ్చిందని అన్నారు. తెలంగాణ అవతరణ ఉత్సవాలకు వెళుతున్న వేళ పథకాలను సమీక్షించి సాగాలని అన్నారు. నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఏం సాధించిందనే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. తమను విమర్శిస్తున్న వారు తాముచేసిన అభివృద్ధిని కూడా ప్రస్తావించాలని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని నిరూపించామని వివరించారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు పెరగడానికి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. తాము చేసిన అభివృద్ధిని కొనసాగిస్తే సమస్యలు రావని అననారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పథకం చూపాలన్నారు. సంపద పెంచడం, పేదలకు పంచడం కేసీఆర్కు మాత్రమే చేసి చూపారని అన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోదీకి అభివృద్ధి గురించి ఏం తెలుసని అన్నారు. సొమ్ము రాష్ట్రాలది, సోకు మోదీది అన్నట్లుగా మారిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటొచ్చిందని, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చాయని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయని, ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగొచ్చిందని, గొర్రెల సంపదతో గొల్లకురుమల వాకిళ్లు కళకళలాడాయని వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు జరిగాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు పట్టిన చీడ అని, కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చకు తాము సిద్ధమని అన్నారు.

## రాఫెల్ విమానాలు కూలిపోయాయా?

రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్రెడ్డి అన్నారు.

## అఖిల్ వివాహానికి రేవంత్కు నాగార్జున ఆహ్వానం



**హైదరాబాద్, (నినాదం):** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సినీ నటుడు నాగార్జున దంపతులు కలిశారు. తమ కుమారుడు అఖిల్ వివాహ వేడుకకు రావాలని ఆహ్వానాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ వారిని అభినందించారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తరవాత నటుడునాగార్జున సిఎం రేవంత్ను కలవడం ఇదే మొదటిసారి.

## పాక్ 600 డ్రోన్ల ప్రయోగం.. అన్నింటినీ కూల్చేశాం

**అహ్మదాబాద్, (నినాదం):** ఆపరేషన్ సిందూర్ (సమయంలో పాకిస్థాన్ 600కు పైగా డ్రోన్లు ప్రయోగించినట్టు- బీఎస్ఎఫ్ గుజరాత్ ఐజీ అభిషేక్ పాఠక్ సంచలన విషయం వెల్లడించారు. అయితే వాటన్నింటినీ భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్లు విజయవంతంగా కూల్చేసినట్టు చెప్పారు. పౌరులకు కానీ, సెక్యూరిటీ సిబ్బందికి కానీ ఎలాంటి హాని కలుగకుండా డిఫెన్స్ మెకానిజం అద్భుత పనితీరు ప్రదర్శించిందని గాంధీనగర్లో మీడియాతో శనివారంనాడు మాట్లాడుతూ చెప్పారు.

## పిసిసి చీఫ్వి చిల్లర వ్యాఖ్యలు

**ఎక్స్ వేదికగా హరీష్ రావు ఖండన**



**హైదరాబాద్, (నినాదం):** పిసిసి అధ్యక్షుడి హోదాలో ఉండి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్రావు పేర్కొన్నారు. సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు- అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. విలువలకు తిలోదకాలు ఇచ్చి,సిఎం రేవంత్రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారని మహేష్కుమార్ గౌడ్ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్ధాలు, నిజం అయిపోవు అని పేర్కొన్నారు. పెళ్ళిలోనో, చావు లోనో కలిసిన సందర్భాలే తప్ప ఆయన ఆరోపించినట్లు- ఇతర పార్టీ నాయకులను గానీ, తమ పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గాని ఎప్పుడూ తాను వ్యక్తిగతంగా కలిసింది లేదని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మహేష్కుమార్ గౌడ్ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను అని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని, స్థాయికి తగ్గట్లు- వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ-లు, 420 హామీలు అమలుపై దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్కు హరీష్రావు సూచించారు.

## పోరాటంలో నష్టం

# జరగడం సాధారణమే

**జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదు**
**వెంటనే వ్యూహాన్ని మార్చి పైచేయి సాధించాం**
**ఎయిర్ నష్టాలపై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్**

**న్యూఢిల్లీ, (నినాదం):** ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత్ కొన్ని ఎయిర్ నష్టాలను చవిచూసినట్లు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ శనివారం అంగీకరించారు. అయితే, భారత్కి చెందిన 6 ఫైటర్ జెట్స్ని కూల్చేశామనే పాకిస్తాన్ వాదనల్ని మాత్రం ఆయన తిరస్కరించారు. అవి పూర్తిగా తప్పు అని చెప్పారు. తొలిసారిగా, సైన్యం భారత్ కొన్ని విమానాలు కోల్పోయినట్లు ధ్రువీకరించింది. పాకిస్తాన్తో జరిగిన ఘర్షణల్లో మొదటి రోజు ఎయిర్ నష్టాలను చవిచూసిన తర్వాత భారత్ తన వ్యూహాలను మార్చుకుందని, మూడు రోజుల తర్వాత పొరుగువారు కాల్పుల విరమణ ప్రకటించే ముందు నిర్ణయాత్మక ఆధిక్యాన్ని స్థాపించిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. బ్లూమ్బెర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చౌహాన్ మాట్లాడుతూ.. జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదని, అవి ఎలా, ఎందుకు కూలిపోయాయన్నదే ముఖ్యమని చెప్పారు. తద్వారా సైన్యం తన వ్యూహాలను మెరుగు పరుచుకుని మళ్లీ దాడి చేయగలదని చెప్పారు. మే మొదటి వారంలో ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్ యుద్ధవిమానాలను కోల్పోయిందా అనే ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మంచి విషయం ఏంటంటే, మేము చేసిన వ్యూహాత్మక తప్పులను అర్థం చేసుకున్నాము, సరిదిద్దుకున్నాము, రెండో రోజుల్లో తర్వాత దాడిని మళ్లీ అమలు చేశాము. మేము మా అన్ని యుద్ధవిమానాలను సుదూర లక్ష్యాల వైపు నడిపామని అన్నారు. మే 7, 8, 10 తేదీల్లో పాకిస్తాన్ లోకి వెళ్లి వారి వైమానిక స్థావరాలపై ఖచ్చితమైన దాడులు నిర్వహించామని, మే 10న అన్ని రకాల ఆయుధాలతో అన్ని రకాల విమానాలను దాడులు చేశాయని చెప్పారు. అయితే, ఘర్షణ సమయంలో పాకిస్తాన్కి చైనా నుంచి వాస్తవ సహాయం లభించలేదని వెల్లడించారు. పాక్తో ఘర్షణ ఆగిపోయినప్పటికీ, మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఖచ్చితంగా నిర్ణయాత్మకంగా స్పందిస్తుందని ఆయన చెప్పారు.

## వేములవాడ గోశాలను

# సందర్శించిన కలెక్టర్

**అనారోగ్యంతోనే 8 కోడెలు మృత్యువాత**
**కలెక్టర్కు అధికారుల వివరణ**
**తగు రక్షణచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం**

**హైదరాబాద్, (నినాదం):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత , పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆధ్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అయితే కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు సూచించారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు- తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకు నేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుం టారు. గోశా లలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నా యనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపిలో ఎప్పటికీ

# బిఆర్ఎస్ కలవదు

**విలీనం వార్తలు అన్నీ అసత్య ప్రచారాలే**
**మాజీ స్పీకర్ మధుసూదనాచారి వెల్లడి**

**హైదరాబాద్, (నినాదం):** బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుందని కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్ఆర్ను కేసీఆర్ ఎదుర్కొన్నారు. తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజ నాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ పునాదులు కదులుతాయి. పరిపాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజల మెప్పు పొందాలి. కేంద్రమంత్రుల భాష, వారి పాలన ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉంది. కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్లో ఆవిర్భావ వేడుకలు జరుగుతాయి. కేసీఆర్ ఆలోచనలు నాకు తెలుసు. తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగదు. తెలంగాణ ప్రజలు ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటు-ంది. పార్టీలో ఏ నిర్ణయం అయినా కేసీఆర్ తీసుకుంటారు. జూన్ 2వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తారు అని మధుసూదనాచారి తెలిపారు.

## ప్రజా సమస్యలపై టీజెఎఫ్తో

# కలిసి పనిచేసేందుకు సిద్ధం







ధూమ్ధామ్తో రజతోత్సవ సభ సందర్భంగా నాటి ఉద్యమ వాతవరణం నెలకొంది. మానుకోట ప్రసాద్ బృందం కళాకారులచే సాగిన సాంస్కృతిక కార్యమాలు సభలో పండుగ వాతావరణాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కోదండరాం, దాసోజు శ్రవణ్,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వి సీ గంటా చక్రపాణి, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, సీనియర్ ఎడిటర్ కె శ్రీనివాస్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉపాధ్యక్షుడు వేదకుమార్, అరుణోదయ విమలక్క, వీక్షనం ఎడిటర్ వేణుగోపాల్, ఉద్యోగసంఘాల నేతలు దేవీప్రసాద్, సి విఠల్, అయాచితం శ్రీధర్, అడ్వకేట్ జేఏసీ రాజేందర్ రెడ్డి, నల్ల ప్రహ్లాద్, విద్యుత్ జేఏసీ నేతలు జానయ్య, శివాజీ, ఓయు విద్యార్థి సంఘాల నేతలు రాజారాం యాదవ్, కోట శ్రీనివాస్, మందల భాస్కర్, జంజర్ల రమేష్, స్టాలిన్, తదితర సంఘాల నేతలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కార్యాచరణ ను రూపొందించుకోవాలని తెలంగాణ సమాజం తెలంగాణ జర్నలిస్టుల దిశగా చూస్తున్నదని ఆ దిశగా టి జె ఎఫ్ అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర కార్యవర్గం చొరవచుపాలని వక్తలు సూచించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన లో తెలంగాణ జర్నలిస్టు ఫోరం టీజేఎఫ్ నిర్వహించిన పాత్ర గొప్పదనీ, విభిన్న భావజాలాలు కలిగిన తెలంగాణ ఉద్యమ సంస్థలను సంఘాలను పార్టీలను సమన్వయం చేస్తూ రాష్ట్ర సాధన పోరాటంలో సంఘటిత పరచడం చాలా సంక్లిష్టమైన కార్యాచరణ అని.. అంతటి కష్టతరమైన కార్యాన్ని దిగ్విజయంగా కొనసాగించి..రాష్ట్ర సాధనలో కీలక బాధ్యతను నిర్వర్తించిన... టి జె ఎఫ్ ను అభినందిస్తున్నామన్నారు. తమ ప్రజల అస్తిత్వ ఆకాంక్షలకోసం సంఘం పెట్టి పోరాడిన జర్నలిస్టుల సంఘం ప్రపంచంలోనే తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టీజేఎఫ్) మాత్రమే నని వక్తలు కొనియాడారు.

జై తెలంగాణ నినాదాలతో దద్దరిల్లిన సభ.. పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన పోరాడుతూ తెలంగాణ ప్రజల అస్తిత్వాన్నీ ఆకాంక్షలను కాపాడుకోవాల్సిన బాధ్యత %జేఏ% దే నన్నారు.ప్రజలు తెలంగాణ జర్నలిస్టుల వైపు చూస్తున్నారు.నాటి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలనీ పునరుద్ఘాటించారు. 25 ఏండ్ల రజతోత్సవ వేడుకలు ఏడాది పాటు కొనసాగుతున్న నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటమని అల్లం నారాయణ తెలిపారు .టీ జె ఎఫ్ రజతోత్సవ సభలో టీయూ డబ్ల్యూ జె ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, ఉపాధ్యక్షులు రమేష్ హజారీ, కోశాధికారి యోగి, తెమ్జు అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, కార్యదర్శి రమణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, పలు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న జర్నలిస్టులతో రజతోత్సవ సభ విజయవంతమైంది.

## భారత నారీశక్తిని సవాల్ చేసిన

# ఉగ్రవాదులు మట్టిలో కలిశారు: మోదీ

**న్యూఢిల్లీ, (నినాదం):** పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..' ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ బృందం మూడు రోజుల పాటు అఖ్నూర్లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు.

"మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్తాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయం" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

**బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు.. పాక్ ఇప్పట్లో కోలుకోదు: అమిత్ షా**

భోపాల్లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ కారిడార్లను వర్చువల్గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు.

# దిగ్గజ కార్పొరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు



**హైదరాబాద్, (నినాదం):** దిగ్గజ కార్పొరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వ శకులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ-ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీఆర్, ఇంగ్లాండ్లో యూనివర్సిటీ, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిం దన్నారు. మెక్లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్యూనివర్సిటీలో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్కు నిదర్శనంఅన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్కే పరిమి తం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారత దేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడు లను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్బుక్ వంటి కార్పో రేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయా లను హైదరాబాద్లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకో వాలన్నారు. పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీఆర్ ఆలోచన లు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటి ఒక్కటే కాదు అనేక రం గాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్కు రప్పించి తన పనితీరు ఆలోచనా దృక్పథంతో గ్లోబల్ లీడర్గా ఎదిగిన కేటీఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు.

**OXYGENTA PHARMACEUTICAL LIMITED**
**(Formerly known as S.S. Organics Ltd.)**
Regd. Office: Survey No.252/1, Aroor village, Sadasivapet Mandal, Medak District, Medak, Telangana, 502291, India.
Phone No. 040-23355938. CIN: L24110TG1990PLC012038
Email IDs: md@oxygentapharma.com, cs@oxygentapharma.com, website: www.oxygentapharma.com

**STATEMENT OF AUDITED STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER AND FINANCIAL YEAR ENDED 31ST MARCH 2025**

(Rs. in Lakhs)

| Particulars | For the Quarter Ended | | | For the Year Ended | |
|---|---|---|---|---|---|
| | March 31, 2025 | Dec 31, 2024 | March 31, 2024 | March 31, 2025 | March 31, 2024 |
| | Audited | Un-audited | Audited | Audited | Audited |
| Total Income | 4,951.56 | 3,369.43 | 1056.52 | 11,060.77 | 3,968.45 |
| Net Profit / (Loss) (before Tax, Exceptional and / or Extraordinary items) | (352.92) | (496.19) | (283.45) | (1,408.14) | (1,390.87) |
| Net Profit / (Loss) before tax (after Exceptional and / or Extraordinary items) | (379.93) | (496.19) | (258.71) | (1,435.14) | (1,387.17) |
| Net Profit / (Loss) after tax (after Exceptional and / or Extraordinary items) | (215.29) | (392.83) | 801.58 | (1,029.83) | (347.93) |
| Total Comprehensive Income [Comprising Profit after tax and Other Comprehensive Income (after tax)] | (226.02) | (392.83) | 808.69 | (1,040.56) | (340.82) |
| Paid up Equity Share Capital (Rs.10/- Per Equity Share) | 3,698.35 | 3,698.35 | 3,348.35 | 3,698.35 | 3,348.35 |
| Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year ended) | | | | (6,262.40) | (5,360.59) |
| Earnings Per Share (of Rs.10/- each) (Not Annualised): | | | | | |
| a) Basic | (0.60) | (1.07) | (2.27) | (2.86) | (1.09) |
| b) Diluted | (0.60) | (1.12) | (2.27) | (2.86) | (1.04) |

1. The above statement of audited Financial Results of the company for the Quarter and Financial Year ended March 31, 2025 has been Reviewed by the Audit Committee, and, thereafter approved by Board of Directors at its meeting held on 30th May, 2025.
2. The above statement of financial Results are prepared in accordance with the Indian Accounting Standards (Ind-AS) as prescribed under Section 133 of the Companies Act, 2013 read with Rule 3 of the Companies (Indian Accounting Standards) Rules, 2015 and Companies (Indian Accounting Standards) Amendment Rules, 2016.
3. The Company operates in the Single Segment and the Results Pertaining to the Single Segment.
4. The Ind-AS financial results are Audited by the statutory auditors of the company as per Regulation 33 SEBI (Listing Obligations and Disclosure) Regulations, 2015.
5. The Figures of the previous years/periods have been re-grouped whenever necessary, for the purpose of Comparison.

By and on behalf of the Board of Directors of
Oxygenta Pharmaceutical Limited
Sd/-
Sai Sudhakar Vankineni
Managing Director
DIN: 00733001

Place : Hyderabad
Date : 30.05.2025


# జూనియర్ అసిస్టెంట్ పరీక్షల్లో గొట్టం నరేశ్‌కు మొదటి ర్యాంక్

## సన్మానించిన తహసీల్దార్ రవికుమార్



మల్హర్, మే 31 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం తాడిచెర్ల గ్రామం లో గొట్టం నరేష్ జూనియర్ అసిస్టెంట్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ పాలనా అధికారి పరీక్షలో రాష్ట్ర స్థాయి లో 42 వ ర్యాంక్ సాధించారు మరియు భూపాలపల్లి జిల్లా స్థాయి లో మొదటి ర్యాంక్ సాధించినందుకు గాను, మల్హార్ రావు మండల్ తహసీల్దార్ రవి కుమార్ మరియు కార్యాలయం సిబ్బంది సన్మానించారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

**మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831) - మహబూబ్‌నగర్ రీజియన్,** ఫోన్: 9704127198; ఇ-మెయిల్: ubin0813834@unionbankofindia.bank.

Ref: 13831/SARFAESIA/Possession Notice/592745568/2025-26 Date: 29.05.2025

**స్వాధీనతా ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))

(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 04.03.2025** ప్రకారము రుణగ్రహీత/లు, **రుణగ్రహీత/దరఖాస్తుదారు: మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ ప్రతినిధిగా భాగస్వాములు/నిర్వహణ భాగస్వామి: నిర్వహణ భాగస్వామి: శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, భాగస్వామి: శ్రీ తండు శ్రీనివాసులు తండ్రి తండు లచ్చయ్య, హామీదారు: శ్రీమతి/శ్రీ రాపర్తి రమణ భర్త రాపర్తి లక్ష్మీనారాయణ గౌడ్, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, న్యూ బస్టాండ్ దగ్గర, బైపాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ-508213, **చిరునామా-3:** ఇం.నెం. 5-96, నకిరేకల్ మం॥, చందుపట్ల, నల్గొండ, తెలంగాణ-508211, మొబైల్: 9502143404, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com; **నిర్వహణ భాగస్వామి: శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, న్యూ బస్టాండ్ దగ్గర, బైపాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ-508213, మొబైల్: 9502143404, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com; **భాగస్వామి: శ్రీ తండు శ్రీనివాసులు తండ్రి తండు లచ్చయ్య, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 5-96, నకిరేకల్ మం॥, చందుపట్ల, నల్గొండ, తెలంగాణ-508211, మొబైల్: 9848993563, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com; **హామీదారు: శ్రీమతి/శ్రీ రాపర్తి రమణ భర్త రాపర్తి సత్యనారాయణ గౌడ్, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, న్యూ బస్టాండ్ దగ్గర, బైపాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ-508213, మొబైల్: 9963254353, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 3,43,93,631/- (రూపాయలు మూడు కోట్ల నలభై మూడు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల ముప్పై ఒక్కటి మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **29 మే, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID-13831)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 3,43,93,631/- (రూపాయలు మూడు కోట్ల నలభై మూడు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల ముప్పై ఒక్కటి మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును.**

రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**శ్రీమతి రాపర్తి మరణ భర్త రాపర్తి సత్యనారాయణ** కు చెందియుండి తెలంగాణ-508213, సూర్యాపేట జిల్లా, చివేముల మం॥, బలాపురం గ్రా॥ వద్ద సర్వే నెంలు. 94/ఇ1/1, 95ఎ2, 95ఇఇ, 95ఆర్‌యు1, 95ఎ, 95ఎ4, 95వియు1 లలో 2758.10 చు॥గు॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 1,2,7,8,9,10,11 & 12 లలో గల నివాస ఖాళీ ప్లాట్లు యావదాస్తి.

**సరిహద్దులు: ప్లాట్ నెం. 1 & 2 ల కొరకు: వాస్తవ ప్రకారం ప్లాట్ కొరకు: తూర్పు:** ప్లాట్ నెం. 3 & 4, **పడమర:** ప్రహరీగోడ & రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 5, **దక్షిణం:** 40'-0" వెడల్పు రోడ్డు.
**ప్లాట్ నెం. 7 నుండి 12 ల కొరకు: వాస్తవ ప్రకారం ప్లాట్ కొరకు: తూర్పు:** 33'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ఇతరుల రోడ్డు, **ఉత్తరం:** 30'-0" అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 6.

తేది: 29.05.2025
ప్రదేశం: నల్గొండ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL ID: 13831),



बैंक ऑफ़ इंडिया Bank of India BOI

**ఖైరతాబాద్ బ్రాంచ్,** గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్ ట్యాంక్, ఖైరతాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924.

**డిమాండ్ నోటీసు**

తేది: 28.05.2025న 13/2 తిరిగి వచ్చినందున పత్రికా ప్రచురణ ద్వారా తెలియజేస్తున్నాము

దిగువవారికి, (1) శ్రీ సావిత్రి వెంకన్న, ఇం.నెం. 2-6-485/21, జైపూరి కాలనీ, నాగోల్, హైదరాబాద్-500068.

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**

మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసిన వాటి మొత్తం **రూ. 15,00,00/-**. ఈ నోటీసు తేదీ నాటికి మాచే మంజూరు చేయబడిన క్రెడిట్ సదుపాయాల వివరాలను దిగువ తెలియజేయబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|
| గృహ రుణము (860975110000188) | రూ. 15,00,000.00 | రూ. 14,99,010.09 + 28.03.2024 నుండి సాలుకు 11.25% చొప్పున వడ్డీ + నెలవారి వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు మొ॥గు॥. |
| మొత్తం | రూ. 15,00,000.00 | |

2. బ్యాంక్‌చే మంజూరు చెయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తులు/అస్సెట్స్ వివరాలు).
శ్రీ రమేష్ బాబు గాదె పేరున ఉండి ఎల్.బి. నగర్ సర్కిల్, జిహెచ్‌ఎంసి క్రింద, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ రెవెన్యూ మం॥, ఫతుల్లాగూడ గ్రా॥ వద్ద సర్వే నెం. 49లో మొత్తం భూమి విస్తీర్ణము 4781 చు॥గు॥లు లేదా 3996.62 చు॥మీ॥లలో 52 చు॥గు॥లు లేదా 43.47 చు॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి "ప్రకృతి నివాస్" నందు 1075 చు॥అ॥ల కామన్ ఏరియాలు కలుపుకొని మరియు బాల్కనీలు మరియు 100 చు॥అ॥ల కార్ పార్కింగ్ గల 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 416 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్.
**మొత్తం భవనము సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నెం. 50లోని ప్లాట్లు, **దక్షిణం:** భూమ్ రెడ్డి కి చెందిన భాగములోని భూమి, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** సర్వే నెం. 42లోని ప్రభుత్వ భూమి.
3. సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాలను అనుసరించి **28.03.2024** నుండి వర్తింపు మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినాము.
4. పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించవలసిన బకాయి **రూ. 14,99,010.09** మరియు **28.03.2024** నుండి సాలుకు 11.25% వంతున తదుపరి వడ్డీ, నెలవారి వాయిదాలతో చక్రవడ్డీ చొప్పున 2.00% అపరాధ వడ్డీ మరియు అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు బ్యాంక్ ద్వారా వెచ్చించిన **గృహ రుణ ఖాతా (860925110000130)**లోని ఖర్చులతో బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణ బకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీచేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయ ప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
5. బ్యాంక్‌కు రావలసిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాలవ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
6. పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగిక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
7. సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టుకొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయుటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
8. పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
9. పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
10. బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాలసిన అవసరం లేదు.

తేది: 16.05.2025
ప్రదేశం: హైదరాబాద్

సం/- బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి
ఖైరతాబాద్ బ్రాంచ్


# ప్రభుత్వం కేవలం ఆలోచన మాత్రమే చేస్తుంది



సరస్వతి పుష్కరాల' నిర్వహణను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుని నిర్వహించిందని తెలిపారు. పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం 40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నిజానికి పుష్కరాల నిర్వహణ అంత తేలిక కాదని, ఏ చిన్న పొరపాటు జరిగినా, నిర్లక్ష్యంగా ఉన్నా జరిగే నష్టం అంతా ఇంతా కాదని పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉండి పనులు చేపట్టడానికి ఆటంకం ఏర్పడింది, అయినా ఇంజనీరింగ్ అధికారులు పనులను పూర్తి చేశారని అభినందించారు. మనకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉండి అయినా మీరంతా కష్టపడి ఒకరికొకరు సమన్వయం చేసుకుని, ఒక టీం వర్క్ లా పనిచేసి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకున్నారంటే అందుకు కారణం మీరేనని, మీరు పడిన శ్రమ మీరు చూపిన చొరవ విజయానికి కారణం అయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గ నిర్దేశనంలో 33 శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ మూడు నెలలు చాలా కష్టపడ్డారని, పుష్కరాలను విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని యంత్రాంగం కృషి వల్ల పుష్కరాలు తెలంగాణలో తొలిసారిగా కాశీ పండితుల వేదాల మీదుగా ప్రతి రోజూ సాయంత్రం నిర్వహించిన "సరస్వతి నవరత్న మాలా హారతి" కార్యక్రమం మొత్తం పుష్కరాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు.

ఈ పుష్కరాల ద్వారా ఆర్టీసీకి సుమారు 10 కోట్ల ఆదాయం వచ్చిందని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశాన్ని వినియోగించుకొని లక్షలాది మంది సోదరీమణులు పుష్కరాలకు విచ్చేశారని అన్నారు. 12 రోజుల పాటు దాదాపు 9 వేల ట్రిప్పులు బస్సులు నడిచాయని తెలిపారు. కొందరు సరస్వతి పుష్కరాలు విజయవంతం కాకుండా చేయాలని కుట్రలు పన్నారని, చిన్న చిన్న అంశాలను భూతద్దంలో చూపించే ప్రయత్నం చేశారని, అయినా భక్తులు అవన్నీ ఏమి పట్టించుకోకుండా లక్షలాదిగా పుణ్య స్నానాలు చేశారని అన్నారు. మీడియా మిత్రుల సహకారం గురించి ఈ రోజు ప్రత్యేకంగా చెప్పుకోవాలని, ఎప్పటి కప్పుడు పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని భక్తులకు తెలియజేసి విజయవంతంగా కావడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ సహకారం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు. స్వచ్ఛంద సంస్థల కృషి ప్రశంసనీయం. వారికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమేనని రాబోయే గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ముఖ్యంగా యంత్రాంగం యొక్క పాత్ర చాలా కీలకమని ప్రభుత్వం మీ వెంట ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందించారు. కాళేశ్వరం వెళ్లే జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలో కాళేశ్వరం, ఇతర ప్రాంతాల్లో కొత్త బస్సు డిపోల నిర్మాణానికి శ్రీకారం చుడతామని అన్నారు. ఒకవైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమంతో తెలంగాణను దేశంలోనే తొలిస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

అనంతరం భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం ఆసాంతం కష్టపడి పనిచేసి సరస్వతి పుష్కరాలను విజయవంతం చేసినట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలను బ్రహ్మాండంగా నిర్వహించిన యంత్రాంగం యొక్క కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి విజయానికి తోడ్పడ్డారని తెలిపారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో మంత్రి శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పుష్కరాలు విజయవంతంగా కావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కొమురవెల్లి గ్రామస్థులు ఇద్దరు వ్యక్తులు ప్రమాదంలో చనిపోయారని ప్రభుత్వం తరఫున పరిహారం అందజేయాలని సూచించారు. కనువిప్పు కలిగే విధంగా విజయవంతం చేశారని జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర మంత్రివర్యులు సిబ్బందిని అధికారులను ఆయన అభినందించారు. రానున్న గోదావరి పుష్కరాలకు ఈ అనుభవం ఉపయోగపడుతుందని గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లే అవకాశం ఉందని ఎలాంటి లోటుపాట్లు రాకుండా చేసేందుకు సరస్వతి పుష్కరాల అనుభవం దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ వరంగల్ ఆర్ ఎం విజయభాను, ఆర్డీఓ రవి, ఎస్పీ నరేష్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట ప్రతినిధి, మే 31 (నినాదం న్యూస్):** పాలకీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు తమ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 30 సంవత్సరాల క్రితం విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు. సుదీర్ఘకాలం తర్వాత ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని మురిసిపోయారు. ఉద్యోగరీత్యా వివిధ వృత్తులలో నిమగ్నమైన వారు ఇతర రాష్ట్రాల నుంచి సైతం స్నేహితులను కలవడానికి రావడం పట్ల మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. బాల్యంలో పాఠశాలలో అలవర్చుకున్న క్రమశిక్షణ తమ జీవితకాలంలో ఎంతగానో ఉపయోగపడిందని పలువురు పూర్వ విద్యార్థులు తెలిపారు.



ఉపాధ్యాయులు తెలుగు పండిట్ వీరభద్ర శర్మ, రామారావు, సుధాకర్, జగన్నాథం, సత్తయ్య, ప్రస్తుత మండల ఎంఈఓ వింజమూరు వెంకటయ్య, విజయలక్ష్మి, పొదిల రాములను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థులు మట్టపల్లి, కమలాకర్ రెడ్డి, వీరభద్రం, వీరారెడ్డి, రజిని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

## • ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**చింతపల్లి, మే 31(నినాదం న్యూస్):** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమైనదని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ ఆర్టీసీ డిపో ఉద్యోగులు ఆర్.శ్రీనివాస్ రావు, ఎన్. శ్రీనివాస్ రెడ్డిల ఉద్యోగ విరమణ కార్యక్రమంలో శనివారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగ విరమణ పొందిన వారిని శాలువాతో సత్కరించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధుల్లో చేరిన నాటి నుంచి సంస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే ప్రతి ఉద్యోగికి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని అన్నారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. టీజీఎస్ ఆర్టీసీ లో గత 35 ఏళ్లుగా పని చేసి, ఎలాంటి మచ్చ లేకుండా ఎంతో పని ఒత్తిడి తో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ చేయడం గొప్ప విషయమన్నారు. తమకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతతో పనిచేసి, తోటి సిబ్బందితో స్నేహభావకంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలను సురక్షితంగా గమ్యాలకు చేర్చేందుకు ఆర్టీసీ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయక పనిచేయడం గొప్ప విషయమని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఏం ఎఫ్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ.నాయకులు తదితరులు పాల్గొన్నారు.






**HINDUJA HOUSING FINANCE LIMITED**

నమోదిత కార్యాలయం: 27-ఎ, దెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600 032, తమిళనాడు. ఇ-మెయిల్: auction@hindujahousingfinance.coms

సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFL నుండి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు, కావున మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | LAN/రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/ హామీదారు(లు) / చిరునామా |
|---|---|
| 1 | AP/KRM/JGTL/A000000218 & CO/CPC/CPCO/A000000072. 1. శ్రీ ముమ్మడి రవి 2. శ్రీ ముమ్మడి లహరి. ఇం.నెం:15-91/2 మెయిన్ రోడ్ కోడిమెయిల్ జగిత్యాల, టిఎస్, కోడిమెయిల్, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505501. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ. 18,00,000/-. |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.18,82,843/- |
| | ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మల్లియాల్ & రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ అధికార పరిధి క్రింద జగిత్యాల జిల్లా, కొడిమియల్ మండలం, కొడిమియల్ శివారు & జిపి వద్ద ఉన్న 866.00 చ.అ.ల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో మొత్తం 232.00 చ.గ.లు లేదా 193.97 చ.మీ.ల విస్తీర్ణము కలిగిన సర్వే నెం. 1001లోని ఇం.నెం. 15-91/2 గల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పు దారి & అల్లం రాజ్ కుమార్ యొక్క ఓపెన్ ప్లేస్, పశ్చిమం: అల్లం నర్సయ్య మరియు ఇతరుల ఓపెన్ ప్లేస్, ఉత్తరం: గండి పరమేశ్వర్ యొక్క ఇల్లు, దక్షిణం: సూరంపేట నుండి కొడిమియల్ రోడ్డు & అల్లం రాజ్ కుమార్ యొక్క ఓపెన్ ప్లేస్. |
| 2 | AP/KRM/PDPL/A000000198. 1. శ్రీ తీపిరెడ్డి ప్రవీణ్ కుమార్ 2. శ్రీమతి తీపిరెడ్డి వెంకటమ్మ. ఇం.నం 1-47, టకుమట్ల, యెల్కాంతి, సెమిఅర్బన్, జైపూర్, తెలంగాణ, భారతదేశం - 504216. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ. 12,00,000/-. |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.12,07,305/- |
| | ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల, యెల్కంటి గ్రామ పంచాయతీ పరిధిలోని మంచిర్యాల జిల్లా, జైపూర్ మండలం, యెల్కంటి గ్రామ పంచాయతీ, యెల్కంటి గ్రామం, బ్లాక్ నెం.1 వద్ద ఉన్న 758.30 చ.మీ.లకు సమానమైన లేదా 906.92 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో 736.225 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన ఇం.నెం. 1-47 కలిగిన ఆర్‌సిసి రూఫ్ గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 25-0" వెడల్పు రోడ్డు. పశ్చిమం: 12'-0" వెడల్పు రోడ్డు. ఉత్తరం: బెజ్జంకి చంద్రశేఖర్ ఇల్లు, దక్షిణం:గుడెల్లి వెంకట రెడ్డి ఓపెన్ ప్లేస్. |
| 3 | AP/KRM/VMLD/A000000238. 1. శ్రీ శ్రీనివాస్ కావలి 2. శ్రీమతి దొర సాయమ్మ 3. శ్రీమతి కావలి పద్మ. 9-5-22/10/బి/1, వెంకట్రావు నగర్, వెంకట్రావు నగర్, సెమిఅర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, భారతదేశం-505301. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ.24,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.24,25,404/- |
| | ఆస్తి షెడ్యూల్: కరీంనగర్, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం & సిరిసిల్ల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం & మున్సిపల్ కౌన్సిల్ పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల మండలం & టౌన్, నెహ్రూనగర్/సాయినగర్ వద్ద ఉన్న ప్లాట్ నెం. 2/సి & సర్వే నెం. 720లో 823.05 చ.అ.ల జి.ఎఫ్ & 823.05 చ.అ.ల ఎఫ్.ఎఫ్. ప్లింత్ ఏరియాతో సహా 90.71 చ.మీ.లకు సమానమైన లేదా 108.5 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియాలో ఖాళీ ప్రదేశముతో మున్సిపల్ నెం. 9-5-22/10/బి/1 గల ఆర్.సి.సి. భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల ప్లాట్. పశ్చిమం: 100' రోడ్డు. ఉత్తరం: పి. తిరుపతి ప్లాట్. దక్షిణం: నారాయణ ప్లాట్. |
| 4 | AP/WGL/KMAM/A000000096. 1. శ్రీ సాయికుమార్ సిరికొండ 2. శ్రీమతి ఉపేంద్ర సిరికొండ. ఇం.నెం. సి-59, చిల్లంచెర్ల, చిల్లంచెర్ల, గంగమ్మ ఆలయం దగ్గర, రూరల్, మహబూబాబాద్, తెలంగాణ, భారతదేశం 506315 & డి.నెం. 3-38/13, చిల్లంచెర్ల (గ్రామం), మరిపెడ (మండలం), మహబూబాబాద్ (జిల్లా), తెలంగాణ, చిల్లెంచెర్ల, రూరల్, గంగమ్మ దేవాలయం దగ్గర, రూరల్, మహబూబాబాద్, తెలంగాణ, భారతదేశం-506315. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ. 7,80,000/-. |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.7,96,659/- |
| | ఆస్తి షెడ్యూల్: గ్రామ పంచాయతీ, చిల్చుర్ల, మండల పరిషత్, మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్ మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ గ్రామపంచాయతీ డోర్ నెం: 3-38/13 (అసెస్‌మెంట్ నెం: 503) ఆర్‌సిసి రూఫ్ 709.54 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఇల్లుతో సహా భూమి వైశాల్యం 212.22 చదరపు అడుగులు, 177.41 చదరపు మీటర్లకు సమానం, గంగమ్మ ఆలయానికి సమీపంలో ఉన్న ఇల్లు యావదాస్తి. తూర్పు: రోడ్డు, పశ్చిమం: ఆర్ కొమురయ్య ఇల్లు, ఉత్తరం: చెల్లమల్ల యమజాల ఇల్లు, దక్షిణం: దువా రమణ మరియు సిహెచ్ ముత్తయ్య ఇల్లు |
| 5 | AP/WGL/KMAM/A000000262. 1. శ్రీ సుధాకర్ తగరం 2. శ్రీమతి ప్రేమల తగరం. ఇం.నెం 8-15, మెయిన్ రోడ్, కొణిజెర్ల, మెయిన్ రోడ్, రూరల్, కొణిజెర్ల, తెలంగాణ, ఇండియా - 507305 & ఇం.నెం:1-19/1, తనికెళ్ల, కొణిజెర్ల, మెయిన్ రోడ్, రూరల్, కొణిజెర్ల, తెలంగాణ, ఇండియా - 507305. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ.5,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.5,17,714/- |
| | ఆస్తి షెడ్యూల్: ఖమ్మం జిల్లా- 507305, తనికెళ్ల గ్రామం, కొనిజెర్ల మండలం, 428.50 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా మరియు 91.5 చ.గ.ల విస్తీర్ణము గల నివాస ఇంటి నెం. 1-19/1 యావదాస్తి. ఆధార్ నంబర్: 310783760347 మరియు సరిహద్దులు:- తూర్పు: జిపి రోడ్, పశ్చిమం: సెయింట్ అలోయ్స్ స్కూల్ ప్లేస్ ఉత్తరం: సి. పార్వతి ఓపెన్ ప్లేస్, దక్షిణం: టి. ప్రభాకర్ ఇల్లు, |
| 6 | AP/WGL/KMAM/A000000273. 1. శ్రీ ప్రభాకర్ తగరం 2. శ్రీమతి మణెమ్మ తగరం. 8-18, తనికెళ్ల, తనికెళ్ల, మెయిన్ రోడ్, రూరల్, కొణిజెర్ల, తెలంగాణ, భారతదేశం - 507305 & 7-19/1, తనికెళ్ల, మెయిన్ రోడ్, రూరల్, కొణిజెర్ల, తెలంగాణ, భారతదేశం - 507305. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ.5,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.4,42,856/- |
| | ఆస్తి షెడ్యూల్: ఖమ్మం జిల్లా- 507305, కొనిజెర్ల మండలం, తనికెళ్ల గ్రామం, 431.0 చ.అ.లతో ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, 186.0 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 7-19/1 కలిగి ఉన్న మొత్తం నివాస ఇల్లు యావదాస్తి. ఆధార్ నంబర్: 266727985767 మరియు సరిహద్దు: - తూర్పు: జిపి రోడ్, పశ్చిమం: సెయింట్ అలోయ్స్ స్కూల్ ప్లేస్ ఉత్తరం: టి. సుధాకర్ ఇల్లు, దక్షిణం: టి. శ్రీను ఇల్లు. |
| 7 | AP/WGL/KRNR/A000000516 & AP/WGL/KRNR/A000000818. 1. శ్రీ దాసరి శ్రీనివాస్ 2. శ్రీ దాసరి మీనాక్షి. ఇం.నెం. 6-6-887/ఎ, అంబేద్కర్ నగర్, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం -505001. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ. 14,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.22,18,329/- |
| | ఆస్తి షెడ్యూల్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కరీంనగర్ అంబేద్కర్ నగర్ లొకాలిటీ వద్ద ఉన్న 121.27 చ.గ.లు లేదా 101.86 చ.మీ.ల విస్తీర్ణము గల డోర్ నెం: 6-6-846 (పాతది) 6-6-887/ఎ (కొత్తది) గల గృహం. సరిహద్దులు: తూర్పు: 10 అడుగుల వెడల్పు రోడ్డు పశ్చిమం: విక్రేత యొక్క ఇంటి నెం: 6-6-887 మరియు మిగిలిన ఓపెన్ ప్లేస్, ఉత్తరం: మూల మాలతి యొక్క ఇంటి నెం: 6-6-886, దక్షిణం: విక్రేత యొక్క ఇంటి నెం: 6-6-887 మరియు మిగిలిన ఓపెన్ ప్లేస్. |
| 8 | AP/WGL/KRNR/A000000717. 1. శ్రీ మల్లేష్ పోశన్న పర్లపల్లి 2. శ్రీమతి సుధారాణి పర్లపల్లి. ఫ్లాట్ నెం 807, 8వ అంతస్తు, వివేకన, వివేకానంద్ సిహెచ్‌ఎస్ లిమిటెడ్, గోరెగావ్, మెట్రో, ముంబై, మహారాష్ట్ర, ఇండియా - 400104 & సర్వే నెం.1134 ప్లాట్ నెం 50 రామ్‌నగర్, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా -505001. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ.12,75,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.13,12,279/- |
| | ఆస్తి షెడ్యూల్: జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా అధికార పరిధిలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరీంనగర్ టౌన్, రాంనగర్ లొకాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 1134లోని ప్లాట్ నెం. 50 (భాగము)లో 121.00 చ.గ.లు లేదా 101.00 చ.మీ.లు, 935.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు 935.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తు కలిగిన నూతనముగా నిర్మిస్తున్న ఆర్‌సిసి రూఫ్ సెమీ-ఫినిష్ ఇల్లు (ఇంటి నెం. ఇంకా కేటాయించబడలేదు). సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.48. పడమర: 50 అడుగుల వెడల్పు రోడ్డు. ఉత్తరం: పార్లపల్లి రమేష్ యొక్క ప్లాట్ నెం.50 (భాగం). దక్షిణం: ప్లాట్ నెం.51లోని ఎ.నిర్మల యొక్క ఇంటి నెం. 10-1-169/1. |
| 9 | AP/WGL/KRNR/A000000748. 1. శ్రీ చెక్కబండి విద్యా సాగర్ రెడ్డి 2. శ్రీమతి చెక్కబండి రాణి. ఇంటి నెం. 2-46/15, కుచనపల్లె, కరీంనగర్, గ్రామీణ, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505467 & ఇంటి నెం. 2-46%రా%1, కుచనపల్లె, హుస్నాబాద్, గ్రామీణ, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం -505467. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ. 16,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ. 15,56,208/- |
| | ఆస్తి షెడ్యూల్: సిద్దిపేట్ జిల్లా, హుస్నాబాద్ మండలం, కూచంపల్లి గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 784 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో సర్వే నెం. 4358/2లోని 280.00 చ.గ.లు లేదా 234.08 చ.మీ.ల విస్తీరము గల భూమిలో ఆర్‌సిసి ఇంటి నెం. 2-46ఎ1. సరిహద్దులు: తూర్పు: పందిల్ల - రేగొండ (పి.ఆర్) రోడ్డు పశ్చిమం: చక్కబండి మల్లారెడ్డి ఇల్లు ఉత్తరం: చెక్కబండి మణెమ్మ ఓపెన్ ప్లేస్, దక్షిణం: చెక్కబండి మణెమ్మ ఓపెన్ ప్లేస్. |
| 10 | AP/WGL/KRNR/A000000803. 1. శ్రీ శ్రీనివాస్ మంద 2. శ్రీ మంద కోమల. ఇం.నెం. 5-83 గట్టుదుద్దెనపల్లి, కరీంనగర్, సెమిఅర్బన్, మానకొండూర్, తెలంగాణ, భారతదేశం - 505469 & సర్వే నెం. 7/ఎఫ్, ఇం.నెం. 5-83/ఎ గట్టుదుద్దెనపల్లి, సెమిఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం-505469. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ.15,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.14,79,378/- |
| | ఆస్తి షెడ్యూల్: కరీంనగర్ జిల్లా, మానకొండూర్ మండలం, గట్టుదుద్దెనపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 7/ఎఫ్‌లోని 1187.06 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన మొత్తం 310.09 చ.గ.లు లేదా 259.23 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 5-83/ఎలోని ఆర్‌సిసి రూఫ్ ఇంటితో ఓపెన్ ప్లేస్‌కు సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 18 అడుగుల వెడల్పు రోడ్డు పశ్చిమం: కనకం అంకూస్ ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్, ఉత్తరం: మంద రాజమల్లు భూమి. దక్షిణం: మంద సాదయ్య ఇల్లు. |
| 11 | AP/WGL/NZBD/A000000176. 1. శ్రీ కత్రాజీ శ్రీకాంత్ 2. శ్రీమతి కత్రాజీ సరిత. ఇం.నెం. 4-15, సుర్బియాల్, ఆర్మూర్, రూరల్, ఆర్మూర్, తెలంగాణ, భారతదేశం - 503217. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ. 15,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.14,58,953/- |
| | ఆస్తి షెడ్యూల్: నిజామాబాద్ జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ ఆర్మూర్ మరియు సుర్బిర్యాల్ గ్రామం యొక్క గ్రామ పంచాయతీ పరిధిలోని నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం, సుర్బిర్యాల్ గ్రామం వద్ద ఉన్న (280.00) చ.గ.ల విస్తీర్ణము గల జి.పి. నెం. (4-15) గల శిథిలావస్థలో ఉన్న ఇంటి ఓపెన్ ప్లేస్. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: అరుంధతియా మాదిగ సంఘం, తూర్పు: దాసరి నారాయణ ఇల్లు, పశ్చిమం: సహదేవ్ గౌడ్ ఇల్లు. |
| 12 | AP/WGL/NZBD/A000000322. 1. శ్రీ సంతోషకుమార్ కంజెర్ 2. శ్రీమతి కంజరి శకుంతల. 12-95, యెద్పల్లి, 12-95 మెయిన్ రోడ్ యెద్పల్లి నిజామాబాద్, మెయిన్ రోడ్, రూరల్, యెద్పల్లి, తెలంగాణ, ఇండియా - 503202 & 12-94 12-95 12-96 మరియు 12-67, యెద్పల్లి, మెయిన్ రోడ్, రూరల్, యెద్పల్లి, తెలంగాణ, ఇండియా - 503202. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ.8,70,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.6,31,435/- |
| | ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా బోధన్ & రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, యెదపల్లి యొక్క జిపి పరిధిలోని నిజామాబాద్ జిల్లా, యెదపల్లి మండలం, యెదపల్లి గ్రామం వద్ద ఉన్న ప్లాట్ ఏరియా 1600.00 చ.అ.లు లేదా 177.77 చ.గ.లు లేదా 148.63 చ.మీ.లు, సి.టి.ఆర్. రూఫ్ ప్లింత్ ఏరియా 840.00 చ.అ.లుతో జి.పి. నెం.12-94, 12-95, 12-96 & 12-97 గల ప్రస్తుతమున్న సి.టి.ఆర్. రూఫ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కంజరి పెద్ద సాయన్న మరియు రాజవ్వ ఇల్లు. దక్షిణం: 100.0" వెడల్పు నిజామాబాద్ రోడ్డు. తూర్పు: కంజరి పెద్ద సాయన్న ఇల్లు. పడమర: కంజరి కాశీనాథ్ ఇల్లు. |
| 13 | AP/WGL/SDPH/A000000073. 1. శ్రీ తౌడబోయిన స్వామి 2. శ్రీమతి తౌడబోయిన భారతి. ఇం.నెం. 4-2/1 దుబ్బాక గంభీర్‌పూర్ 502108, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502108 & ఇం.నెం. 6-96 దుబ్బాక గంభీర్‌పూర్ 502108, దుబ్బాక, హనుమాన్ దేవాలయం, గ్రామీణ, సిద్దిపేట, తెలంగాణా, భారతదేశం - 502108. ఎన్‌పిఎ తేది: 03.05.2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ.7,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.6,83,775/- |
| | ఆస్తి షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి వద్ద జిల్లా రిజిస్ట్రార్ సిద్దిపేట్ మరియు సబ్ రిజిస్ట్రార్ దుబ్బాక అధికార పరిధి క్రింద సిద్దిపేట్ జిల్లా, దుబ్బాక మండలం, గంభీర్‌పూర్ గ్రామం వద్ద ఉన్న 502.77 చ.అ.ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్‌తో 235.16 చ.గ.లు లేదా 196.61 చ.మీ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 6-96 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బత్తిని నర్సింలు ఇల్లు. పశ్చిమం: జంగా యాదగిరి ఓపెన్ ప్లేస్, ఉత్తరం: రోడ్ & జంగా యాదగిరి ఓపెన్ ప్లేస్, దక్షిణం: కైరం సత్తయ్య ఓపెన్ ప్లేస్. |
| 14 | AP/WGL/SDPH/A000000074. 1. అబ్దుల్లా బిన్ సయీద్ 2. అబ్దుల్లా బిన్ ముబారక్ 3. శ్రీమతి అబ్దుల్లా ఫౌజియా. ఇం.నెం. 12-3-122/3, ఖాదర్ పురా,, సిద్దిపేట తెలంగాణ - 502103, సిద్దిపేట తెలంగాణ, రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణా, భారతదేశం - 502103 & ఇం.నెం. 12-3-77/ఎ హాస్టల్ ప్రాంతం, సిద్దిపేట, తెలంగాణా, 502103. సిద్దిపేట్ తెలంగాణ, బిసి హాస్పిటల్, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ.28,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.26,53,678/- |
| | ఆస్తి షెడ్యూల్: సిద్దిపేట్ జిల్లా, బిసి హాస్పిటల్ సమీపాన, హాస్టల్ ఏరియా వద్ద ఉన్న 136 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా మరియు 131.63 చ.గ.ల విస్తీర్ణము గల డోర్ నెం 12-3-77/ఎ గల గృహం. సరిహద్దులు: తూర్పు: రోడ్డు వెడల్పు 18 అడుగులు పశ్చిమం: అఫ్జల్ యొక్క ఓపెన్ ప్లేస్, ఉత్తరం : సౌద్ బిన్ ముబారక్ యొక్క ఓపెన్ ప్లేస్ మరియు ఇల్లు, దక్షిణం: సిద్దిక్ ముబారక్ యొక్క ఓపెన్ ప్లేస్ మరియు ఇల్లు. |
| 15 | AP/WGL/SDPH/A000000254. 1. శ్రీ ఒడ్డె నర్సయ్య 2. శ్రీమతి ఒడ్డె లక్ష్మి. ఇం.నెం. 15-85, ఒడ్డే కాలనీ, సిద్దిపేట రోడ్, ముస్తాబాద్, కరీంనగర్, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 505404 & సర్వే నెం 998/1001 ప్లాట్ నెం. 282, ఇం.నెం: 5-35/సి1, ఇందిరమ్మ కాలనీ, ముస్తాబాద్, తెలంగాణ, తెలంగాణ రూరల్, సిద్దిపేట్, తెలంగాణ 505404. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ. 12,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.11,89,679/- |
| | ఆస్తి షెడ్యూల్: కరీంనగర్, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం & సిరిసిల్ల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ముస్తాబాద్, గ్రామ పంచాయతీ పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ గ్రామం & మండలం, ఇందిరమ్మ కాలనీ వద్ద ఉన్న ప్లాట్ నెం. 282 మరియు సర్వే నెం.లు 998 & 1001లలో 101.17 చ.మీ.లకు సమానమైన 121 చ.గ.ల విస్తీర్ణము గల (ప్లింత్ : 1089 చ.అ.లు) ఖాళీ ప్రదేశముతో గ్రామ పంచాయతీ డోర్ నెం 5-35/సి1 గల ఆర్.సి.సి. భవనము యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: ఒడ్డే లత ఓపెన్ ప్లేస్, పశ్చిమ: 18' వెడల్పు రోడ్డు. ఉత్తరం: 18' వెడల్పు రోడ్డు దక్షిణం: సూర యెల్లయ్య ఓపెన్ ప్లేస్. |
| 16 | AP/WGL/KRNR/A000000822. 1. శ్రీ సల్వాజీ సతీష్ రావు 2. శ్రీమతి సల్వాజీ సరోజిన. 6-76 నగునూర్, నగునూర్ రూరల్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం- 505415 & ఇం.నెం. 6-4-124, శివాజీ నగర్, కరీంనగర్ అర్బన్, తెలంగాణ, భారతదేశం- 505001. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ. 10,10,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ. 10,00,618/- |
| | ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికార పరిధి క్రింద మరియు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టౌన్ యొక్క శివాజీ నగర్ లొకాలిటీ వద్ద ఉన్న మొత్తం ఏరియా 149.77 చ.గ.లు లేదా 125.21 చ.మీ.ల విస్తీర్ణము గల 616.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన డోర్ నెం.6-4-124గల ఆర్‌సిసి రూఫ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎస్. రాజేశ్వర్ రావు ఓపెన్ ప్లేస్, పశ్చిమం: ఇ. శంకరాచారి ఇల్లు. ఉత్తరం: పడాల రాములు ఓపెన్ ప్లేస్, దక్షిణం: 50 అడుగుల వెడల్పు రోడ్డు. |
| 17 | AP/WGL/WRNG/A000000644. 1. రాజేందర్ మేరుగు 2. శ్రీమతి యాదమ్మ మేరుగు 3. కుమారస్వామి మేరుగు. ఇంటి నెం. 1-30/1, స్టేషన్ ఘన్‌పూర్, వరంగల్, సెయింట్ వరంగల్, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506316 & ఇంటి నెం. 6-47, జాఫర్‌గఢ్ గ్రామం మరియు మండలం, జనగాం జిల్లా, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506316. ఎన్‌పిఎ తేదీ: 03-05-2025. పంపిణీ చేయబడిన మొత్తం: రూ. 10,00,000/- |
| | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 10-05-2025 & 09-05-2025 నాటికి రూ.5,27,270/- |
| | ఆస్తి షెడ్యూల్: తెలంగాణ- 506316, జనగాం జిల్లా, జఫ్ఫర్‌గడ్ మండలం, జఫ్ఫర్‌గడ్ గ్రామం, నివాస డోర్ నెం. 6-47 గల భూమిలో 766 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్, 766 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి మొదటి అంతస్తు మొత్తం 1532 చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 105.00 చ.గ.లు లేదా 87.93 చ.మీ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తుతో ఆర్.సి.సి. భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మేరుగు వెంకటేశ్వర్లు ఇల్లు, పశ్చిమం: సిసి రోడ్డు. ఉత్తరం: మేరుగు నర్సింగం తండ్రి రామ్ నర్సయ్య ఇల్లు. దక్షిణం: ఇతరుల ప్లాట్లు |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తెలంగాణ, తేదీ: 01.06.2025
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

## తెలంగాణ అభివృద్ధి ఎజెండా కావాలి!

సంపాదకీయం

తెలంగాణ ఏర్పడి 11 ఏళ్లు పూర్తయ్యాయి. ఇంకా అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఉమ్మడి ఏపితో పోలిస్తే సమస్యలు కూడా బాగా పెరిగాయి. అప్పుల భారం ప్రభుత్వాన్ని కదలనీయడం లేదు. ఉన్నంతలో మెరుగైన పాలన ఇవ్వాల్సిన అవసరం సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది. ఎప్ఉడూ రాని అవకాశం రేవంత్ రెడ్డికి వచ్చింది. దీనిని అవకాశంగా తీసుకుని తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా పనిచేయాలి. అయితే కాంగ్రెస్‌లో పేరుకే మంత్రులు అయినా..అంతా ముఖ్యమంత్రి లాగే వ్యవహరిస్తారు. సిఎంకు ఇవ్వాల్సిన గౌరవం అంతంత మాత్రమే. ఈ క్రమంలో పార్టీపైనా, ప్రభుత్వంపైనా రేవంత్ రెడ్డి ఇంకా పట్టు సాధించలేదు. దుబారా ఖర్చులపై కెసిఆర్‌ను నిందించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడుచేస్తున్నది కూడా అదే. దుబారా ఖర్చులను తగ్గించకుంటే అప్పుల ఊబిలోంచి బయటపడలేం. ఓటు బ్యాంక్ రాజకీయాలు పక్కన పెట్టి నేలపై నడిచేలా చేసుకోవాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు వేయాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే తెలంగాణ ముఖచిత్రం మార్చేలా నిర్ణయాలకు శ్రీకారం చుట్టాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సిఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న చాటాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి.ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. ఇలా దౌర్జన్యం చేస్తున్న వారిని పట్టుకుని కేసులు పెట్టాలి. దొంగ కరెంట్ వాడకం అన్నది నేరంగా గుర్తించి, దీనిని అరికట్టగలగాలి. లేకుంటే బిల్లులు కట్టే వారిపైనే అధిక భారం పడుతూ పోతోంది. ఇదే సందర్భంలో ఖజానాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర పనితీరును పరిశీలిస్తే.. ప్రజాస్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించిడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. అలాగే పైనుంచి కాంగ్రెస్ అధిష్టానం కర్ర పెత్తనం కారణంగా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది. తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా పాలనసాగింది. ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. ఇకపోతే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియచేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సిఎం రేవంత్ రెడ్డి కూడా ముమ్ముందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. పథకాలతో పాటు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని సిఎం రేవంత్ పలుసందర్భాల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే పథకాలు సాగాలి. దుబారా ఖర్చులు తగ్గించాలి. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను కూడా ప్రజా ప్రతినిధులు, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. కాళేశ్వరం లాంటి నిర్మాణాలు గుదిబండగా మారాయి. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కెటిఆర్, హరీష్ రావులు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పి, ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతులు రోడ్డెక్కి ఆందోళనలుచేస్తుంటే అక్కడికి వెళ్లి రైతులను పరామర్శించి సమస్య తెలుసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇకపోతే వర్షాల సీజన్ త్వరగా ప్రారంభం అయినందున విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి.అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలాకాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని పనిచేయని ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది. ఉచిత బస్సులను కూడా తాహతును బట్టి,పేద,బడుగు మహిళలకే పరిమితం చేయాలి. అప్పుడే దానికి అర్థం పరమార్థం ఉంటుంది.

## శనీశ్వర అనుగ్రహం పొందాలి!



శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు. ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం వద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం. అదెలా గంటే నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాంజనం అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండుడికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నానని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని అనుగ్రహిస్తాడు. శనీశ్వరుడిని మనం ఎప్పుడు శని శని శని అని పిలవకూడదు. 'శనీశ్వరుడు' అని మాత్రమే అనాలి.ఈశ్వర శబ్దం ఎక్కడైతే ఎక్కువగా ఉందో అక్కడ ఐశ్వర్యం ఉంటుంది. శివుడిని ఈశ్వరుడు అంటాం. మహేశ్వరుడు అని కూడా అంటాం. అలాగే వేంకటేశ్వర స్వామి వారి పేరులో కూడా వెంకట ఈశ్వరుడు అని వుంది. ఈశ్వర శబ్దం ఉండబట్టే వెంకన్న కలియుగ దైవంగా మారాడు. కోరిన కోరికలు నెరవేరుస్తున్నాడు. అలాగే శనినామధేయంలోనూ ఈశ్వరుడు అనే శబ్దం రావడంతో శనీశ్వరుడు కూడా శివునిలా, వెంకటేశ్వరుడిలా మనల్ని అనుగ్రహిస్తా డని విశ్వాసం. శనీశ్వరుడంటే భయపడాల్సిన అవసరం లేదు.నవగ్రహాలను పూజించేటప్పుడు శనీశ్వరుడిని భక్తిగా నమస్కరిం చుకుంటే సరిపోతుంది. అలాగే ఆయనకు నీలం రంగు, నలుపు రంగు వస్త్రాలను ఎక్కువగా ధరించడం.. శనీశ్వరునికి ప్రీతికరమైన చిమ్మిలి...ని ( నువ్వులు వేయించి ,బెల్లంతో కలిపి దంచిన ఆహార పదార్థము ...అదే నువ్వుల పిండి ...దీనిని నాగుల చవితి రోజున కూడా తయారు చేస్తారు.. వేయించ కుండా తయారు చేస్తే ఎక్కువ కాలము నిల్వ వుండదు). నివేదనం చేయడం ద్వారా, శివారాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చు. తద్వారా శనిగ్రహ ప్రభావంతో ఏర్పడే దోషాలు.. యోగ ఫలితాలను ఇస్తాయి. శనీశ్వరుని ప్రభావంతో కొన్ని కష్టాలు కలిగినా.. ఆయనను పూజించడం, గౌరవించడం ద్వారా ఆయన అనుగ్రహం లభిస్తుంది.కానీ శనిప్రభావం రావాలని మనం కోరుకోవాలి. ఎందుకంటే శనీశ్వరుడు మిమ్మల్ని కొద్దిగా పీడించాడంటే దానికి వందరెట్లు యోగాన్ని, ఐశ్వర్యాన్ని కలిగించి వెళ్తాడు. శనీశ్వరుడి ప్రభావం వద్దనుకుంటే.. యోగం, ఐశ్వర్యం కూడా వద్దనుకోవాల్సిందే. శనీశ్వరుడిని చక్కగా నీలిరంగు పుష్పాలతో అలంకరణ చేయించి.. పూజించండి. శివారాధన చేయాలి. హనుమంతారాధన, అయ్యప్ప స్వామి ఆరాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చునని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.

# జూన్ 10న భారత్ బంద్...



భారత విప్లవోద్యమ చరిత్రలో ఈ ఏడాది మే 21 చీకటిరోజని లేఖలో పేర్కొన్నారు. ఆ రోజున బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులైన దేశ ప్రధాని నరేంద్రవెరీదీ, దేశ హౌంమంత్రి అమిత్ షాల ఆదేశాలను అనుసరించి భారత సైన్యం, పారామిలిటరీ, కమాండో బలగాలు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర పోలీసు బలగాలు నారాయణపూర్ జిల్లా, మాడ్ ప్రాంతంలో సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజ్ సహా పార్టీ, పీఎల్‌జీఏకు చెందిన వివిధ స్థాయి నాయకత్వ కామ్రేడ్స్‌ను, సభ్యులను హత్యచేసినట్లు లేఖలో వెల్లడించారు. ఈ హత్యకాండ సాగించిన భద్రతా బలగాలను చూస్తుంటే తనకెంతో గర్వంగా ఉందని వెరీదీ, ఇది చారిత్రాత్మక విజయమని అమిత్ షాలు ప్రకటించడం ద్వారా వారు తమ రక్తపిపాస, నరహంతక స్వభావాన్ని మరోమారు నిస్సిగ్గుగా ప్రకటించుకున్నారని పేర్కొన్నారు. ఈ హత్యకాండకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూన్ 10 న బంద్ పాటించాలని దేశ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అలాగే జూన్ 11 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా కామ్రేడ్ బసవరాజ్ సహా 27 మంది అమరవీరుల స్మారకసభలు జరపాల్సిందిగా కోరారు. మార్చి చివరి వారంలో జస్టిస్ చంద్రకుమార్ నాయకత్వంలో హైదరాబాద్‌లో శాంతి చర్చల కమిటీ ఏర్పడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ప్రకటన విడుదల చేసిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు సానుకూల పరిస్థితిని కల్పిస్తే మావోయిస్టు పార్టీ అందుకు సిద్ధమేనని మార్చి 28న పత్రికా ప్రకటన ద్వారా తమ వైఖరిని ప్రకటించామని పేర్కొన్నారు. ఆ తర్వాత రెండుసార్లు తమ కేంద్ర కమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ అభయ్, దండకారణ్య స్పెషల్ జోన్‌లోని ఉత్తర్ పశ్చిమ్ సబ్ జోన్ల మీడియా ప్రతినిధి కామ్రేడ్ రూపేష్ వేర్వేరుగా విడుదల చేసిన ప్రకటనలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'కగార్' యుద్ధాన్ని ఆపివేసి శాంతి చర్చలకు సానుకూల పరిస్థితిని కల్పించాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ ప్రకటనలను ఏమాత్రం లెక్క చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరమ ఫాసిస్టు పద్ధతుల్లో 'కగార్' యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయని వెల్లడించారు. ఏప్రిల్ 1 నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా దాదాపు 85 మంది కామ్రేడ్స్‌ను బలగాలు హత్య చేసాయని, ఏప్రిల్ 21 నాడు ఝార్ఖండ్ రాష్ట్రంలోని బొకారో జిల్లాలో తమ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ వివేక (ప్రయాగ్ మాంఝీ)ని హత్య చేసారని, 24 ఏప్రిల్ నుంచి మే 8 మధ్య కర్రెగుట్టల్లో 31 మందిని హత్యచేసారని, గత సంవత్సరం జనవరి నుంచి ఇప్పటివరకు దాదాపు 540 మంది విప్లవకారులను, జల్, జంగల్, జమీన్ కోసం పోరాడుతున్న సాధారణ ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేసాయని పేర్కొన్నారు. మావోయిస్టు రహిత భారత్ ఏర్పాటు కోసం మార్చి 31, 2026 వరకు ఈ హత్యకాండను కొనసాగిస్తామని దేశప్రధాని, హౌంమంత్రులు పదే పదే ప్రకటిస్తున్నారని, తాము శాంతి చర్చలకు సిద్ధమేనని ప్రకటించినప్పటి నుంచి దాదాపు గత 2 నెలలుగా మేము ప్రభుత్వ సాయుధ బలగాలపై దాడులు చేయకుండా సంయమనం పాటించామని వెల్లడించారు. ఈ స్థితిలో శాంతి చర్చలకు సిద్ధంగాలేని బీజేపీ పాలిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఫాసిస్టు వైఖరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బలమైన, విశాలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిందిగా యావత్తు దేశ ప్రజానీకానికి లేఖ ద్వారా పిలుపునిచ్చారు.

**నంబాల ఉద్యమ ప్రస్థానం**

కామ్రేడ్ బసవరాజ్ జీవిత చరిత్ర, ఉద్యమ ప్రస్థానాన్ని మావోయిస్టు పార్టీ విడుదల చేసింది. ఆ ప్రకారం బసవరాజ్ శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం, జియన్నపేట గ్రామంలో 1955లో జన్మించారు. ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు శ్రీకాకుళం జిల్లాలో విద్యాభ్యాసం చేసిన ఆయన 1974 నుండి 1979 వరకు వరంగల్‌లోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలో కెమికల్ ఇంజనీరింగ్ విద్య అభ్యసించారు.1974 చివర్లో విప్లవ విద్యార్థి సంఘ సభ్యుడిగా చేరారు. 1975 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాడికల్ విద్యార్థి సంఘ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. ఉత్తర తెలంగాణ గెరిల్లా జోన్ పర్ స్పెక్టివ్ దండకార ణ్య ఉద్యమ పర్ స్పెక్టివ్ సర్క్యులర్ ప్రకారం ఆనాటి రాష్ట్రకమిటీ దండకారణ్య ప్రాంతానికి 7 దళాలను పంపింది. ఆ సమయంలో తూర్పుగోదావరి-విశాఖపట్నం జిల్లాల్లోకి పంపబడిన దళానికి కామ్రేడ్ గంగన్న పేరుతో కమాండర్‌గా ఉన్నారు. 1983లో రెండు దళాలకు నాయకత్వాన్ని అందించే కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టి జిల్లాకమిటీ సభ్యుడిగా ఎదిగారు. 1985లో డివిజనల్ (జిల్లా) కమిటీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. 1987లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడయ్యారు. 1991లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, కేంద్రకమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు. 2001లో భారత కమ్యూనిస్టు పార్టీ (పీపుల్స్ వార్) కాంగ్రెస్‌లో కేంద్రకమిటీ సభ్యుడిగా ఎన్నికై పొలిట్ బ్యూరో సభ్యుడిగా, సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈశాన్య భారతంలో జాతుల విముక్తి కోసం సాయుధ పోరాటం చేస్తున్న కొన్ని సంస్థలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడిగా పోరాడడానికి ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కృషి చేసారు. 1998లో పీపుల్స్ వార్, పార్టీ యూనిటీల ఐక్యతా కృషిలో పాల్గొన్నారు. 2004లో పీపుల్స్ వార్, ఎంసీసీఐ పార్టీలు కలిసి సీపీఐ (మావోయిస్టు) గా ఏర్పడడానికి కారణమైన ఐక్యతా కృషిలో బసవరాజ్ ముఖ్యపాత్ర పోషించారు. 2013లో సీపీఐ (మావోయిస్టు), నక్సల్బరీ పార్టీల ఐక్యతా కృషిలో కీలక పాత్ర పోషించారు. 2007లో ఐక్యతా కాంగ్రెస్ 9వ కాంగ్రెస్‌లో మరోమారు కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు, మరోమారు సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టారు. 2017 వరకు అదే బాధ్యతల్లో కొనసాగారు. 2017 నుండి ఇప్పటి వరకు గత 8 ఏళ్ళుగా సీపీఐ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ వచ్చారు.

**ఐదు దశాబ్దాల విప్లవ చరిత్ర**

51 సంవత్సరాల తన విప్లవ జీవితంలో కామ్రేడ్ బసవరాజ్ భారత విప్లవోద్యమానికి గొప్ప సేవలు (కంట్రిబూషన్) అందించారు. 1970వ దశకంలో వరంగల్ హన్మకొండ కాజీపేట ప్రాంతంలో విప్లవ విద్యార్థి, యువజన ఉద్యమాన్ని నిర్మించారు. 1980వ దశకంలో దండకారణ్య విప్లవోద్యమ నిర్మాతల్లో ఒకరిగా నిలిచారు. 1990వ దశకంలో ఉత్తర తెలంగాణ, దండకారణ్య ఉద్యమాలను గెరిల్లా జోన్‌స్థాయి ఉద్యమాలుగా అభివృద్ధి చేయడంలో ప్రత్యక్ష నాయకత్వాన్ని అందించారు. 2000 నుండి 2017 వరకు దండకారణ్యం, బిహార్ - ఝార్ఖండ్ గెరిల్లా జోన్లను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రజావిముక్తి గెరిల్లా సైన్యాన్ని (పీఎల్‌జీఏను) ఏర్పాటు చేయడంలో, గెరిల్లాయుద్ధాన్ని ప్రజాయుద్ధాన్ని ఉన్నత స్థాయికి అభివృద్ధి చేయడంలో, ప్రజారాజ్యాధికార అంగాల (జనతన సర్కార్ల) ఏర్పాటులో కీలకమైన పాత్ర పోషించారు. ఈ మొత్తం కృషిలో సైద్ధాంతిక, రాజకీయ, మిలిటరీ, నిర్మాణ రంగాల్లో గొప్పగా కృషి చేసారు. 1985, 1991లో పార్టీలో తలెత్తిన అతివాద, మితవాద పంథాలను ఓడించడంలో, 2001, 2007 కాంగ్రెస్‌ల్లో ముందుకు వచ్చిన అతివాద పంథాలను ఓడించడంలో ముందున్నారు. 2016లో 'చైనా సోషల్ సామ్రాజ్యవాదం డాక్యుమెంట్‌ను రూపొందించడంలో, 2021లో 'భారతదేశంలో ఉత్పత్తి సంబంధాల్లో మన రాజకీయ కార్యక్రమం' డాక్యుమెంట్ రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. 2001 నుండి 2025 వరకు కేంద్రకమిటీ రూపొందించిన అన్ని డాక్యుమెంట్ల, పాలసీ పేపర్లన్నింటిలో కీలకపాత్ర పోషించి భారత విప్లవోద్యమానికి సైద్ధాంతిక, రాజకీయ నాయకత్వాన్ని అందించారు. దారగడ్డ ఆంబుష్ మొదలు కొని ముకరం ఆంబుష్ (2010) వరకు అనేక సైనిక చర్యల పథక రచనలో (ప్లానింగ్), బలగాల వెరిటీవేషన్‌లో అగ్రగామి పాత్ర పోషించారు. కొన్ని చర్యల్లో ప్రత్యక్షంగా కమాండర్‌గా వ్యవహరించారు. పీఎల్‌జీఏను సుశిక్షితమైన ప్రజాసైన్యంగా తీర్చిదిద్దడానికి అవామీ జంగ్ పత్రికకు ప్రధాన సంపాదకుడిగానే కాకుండా, అనేక మిలిటరీ శిక్షణా శిబిరాలను నడిపారు. ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పార్టీ సిద్ధాంత పత్రిక 'పీపుల్స్ వార్'కు ప్రధాన సంపాదకుడిగా ఉంటూ సమర్థవంతంగా నడిపారని మావోయిస్టు పార్టీ లేఖలో పేర్కొంది

**నంబాల మృతి తీరని లోటు**

పార్టీ ప్రధాన కార్యదర్శిని కోల్పోవడం భారత విప్లవోద్యమానికి, పార్టీకి నిస్సందేహంగా భారీ నష్టమే అని మావోయిస్టు పార్టీ వెల్లడించింది. అయితే ఈ నష్టం శాశ్వతం కాదన్నారు. 1972లో ఆనాటి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చారుమజుందార్‌ను పొట్టన బెట్టుకున్న దోపిడీ పాలకవర్గాలు దేశంలో విప్లవోద్యమం సమసిపోయిందని సంతోషపడ్డాయని, కానీ అనతికాలంలోనే 1978లో ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో విప్లవోద్యమం పెల్లుబికిందని, ఇతర రాష్ట్రాల్లో విప్లవ పార్టీ విస్తరించిందని పేర్కొన్నారు. 1999 డిసెంబర్‌లో కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలను హత్య చేసి విప్లవోద్యమ వెన్ను విరిచామని దోపిడీ ప్రభుత్వాలు సంభరపడ్డాయని, కానీ సంవత్సర కాలంలోనే 2000సంవత్సరంలో ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం ఏర్పడి పాలక వర్గాల గుండెల్లో సింహస్వప్నమైందని వెల్లడించారు. ఆనాటి నుండి పార్టీ నాయకత్వంలో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలన కోసం పీఎల్‌జీఏ ప్రజాయుద్ధాన్ని సాగిస్తోందని, కామ్రేడ్ చారుమజుందార్ అమరత్వం తర్వాత గడిచిన 53 ఏళ్లలో దేశవ్యాప్తంగా గణనీయమైన సంఖ్యలో కేంద్ర, రాష్ట్రకమిటీల సభ్యులు అమరులయ్యారని, వారి అమరత్వంతో భారత విప్లవోద్యమం నష్టపోయినప్పటికీ ఆ నష్టాల నుండి విప్లవోద్యమం కోలుకుంటూ వస్తోందని పేర్కొన్నారు. భారత దేశంలో సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడి, పీడనలున్నంత వరకు పీడిత వర్గాలు, పీడిత సాంఘిక సముదాయాలు, పీడిత జాతులు వాటికి వ్యతిరేకంగా వర్గపోరాటాలు చేస్తాయని, ప్రజాయుద్ధం చేస్తాయని, ఈ పోరాటాల, ప్రజాయుద్ధ క్రమంలోనే సామాన్య ప్రజలనుండే అసామాన్య నాయకులు రూపొందుతారని అందుకే 'ఒక వీరుడు మరణిస్తే పుడతారు వేనవేలు' అనేది వర్గపోరాట నియమంగా మారిందని పేర్కొన్నారు. జూన్ 11 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా, కామ్రేడ్ బసవరాజ్ భారత విప్లవోద్యమానికి చేసిన సేవలను ఎత్తిపడుతూ ఆయనతో అమరులైన కామ్రేడ్స్ అమరత్వాన్ని ఎత్తిపట్టి విప్లవ ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని ప్రతిఘటించేలా ప్రజలను సిద్ధం చేస్తూ అమరుల స్మారక సభలను జరపాల్సిందిగా యావత్తు దేశ ప్రజానీకానికి పిలుపునిచ్చింది. అమరుల ఆశయాల సాధన కోసం విప్లవోద్యమంలో భాగస్వాములు కావాల్సిందిగా విద్యార్థి, యువజనులకు, మేధావులకు, కార్మికులకు, కర్షకులకు, మధ్యతరగతికి, జాతీయ పెట్టుబడిదార్లకు, మహిళలకు, దళితులకు, ఆదివాసులకు, మతమైనారిటీలకు, పీడిత జాతులకు లేఖలో పిలుపునిచ్చారు.

# పిల్లల జీవితాల్లో కీలక పాత్ర అమ్మనాన్నలదే!

**(01 జూన్ "గ్లోబల్ పేరెంట్స్ డే" లేదా "ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం")**



మాతృదేవోభవ, పితృదేవోభవ అంటున్నది హిందూ సమాజం. అమ్మ లేనిదే జన్మలేదు. నాన్న లేనిదే లోకజ్ఞానం కలగదు. అమ్మ బుడిబుడి అడుగులు వేయిస్తే, నాన్న బిడ్డ చేయి పట్టి లోకాన్ని పరిచయం చేస్తాడు. అమ్మ నాన్నలే ఆది దేవతలు. శిశువుకు తొలి గురువు అమ్మ అయితే రెండవ గురువుగా నాన్న నిలుస్తాడు. పిల్లల్ని కనడానికి ముందు నుంచే అమ్మనాన్నలు సంతానవృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేస్తారు. గర్భం దాల్చిన అమ్మ నవ మాసాలు కడుపులో బిడ్డను మోసి, పోషించి ప్రసవ వేదనను అనుభవించి, బిడ్డను కని తను పునర్జన్మను పొంది మురిసి పోతుంది అమ్మ. శిశు దశ నుంచి పెరిగే ప్రతి క్షణం వరకు నాన్న పాత్ర, తండ్రి త్యాగం అనన్య సామాన్యం. అమ్మనాన్నలకు పిల్లలే ప్రపంచం, వారి అభివృద్ధే ఆనందం, వారి నవ్వులే తమ లక్ష్యం అని మనకు తెలుసు. తల్లితండ్రులు అయ్యే వరకు అమ్మనాన్నల ప్రజలు మనకు తెలియవు.

**గ్లోబల్ పేరెంట్స్ డే :**

నేటి డిజిటల్ యుగంలో పిల్లలకు, తల్లితండ్రులకు మధ్య ఏదో తెలియని తెరలు అడ్డుపడుతున్నాయి. తల్లితండ్రులు పిల్లలతో గడపడానికి విలువైన సమయమే సన్నపూసైంది. తల్లిదండ్రుల ప్రాధాన్యాన్ని గ్రహించి, వారితో జీవితకాలం చేతిలో చేయి వేసి నడవడం, పిల్లలతో తల్లిదండ్రుల సంబంధాలు బలపడడం, జీవిత చరమాంకంలో తల్లితండ్రులకు ఆసరాగా నిలవడం అనే లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 01 జూన్ రోజున "గ్లోబల్ పేరెంట్స్ డే లేదా ప్రపంచ తల్లితండ్రుల దినోత్సవం" పాటించడం ఆనవాయితీగా మారింది. తల్లితండ్రులు పంచే ప్రేమ, పెంపకంలో చూపే శ్రద్ధ, పిల్లల ఎదుగుదలలో చూపే తపనలకు ప్రత్యామ్నాయమే లేదు. పిల్లలు ఎదిగిన తర్వాత తమ తల్లితండ్రులను అక్కున చేర్చుకొని, ఊత కర్రగా మారి, వారి ఆయురారోగ్యాలకు మనస్ఫూర్తిగా దోహదడాలి, అమ్మానాన్నల రుణం కొంతైనా తీర్చే ప్రయత్నాలు చేయాలి.

**పేగు బంధం పరమ పవిత్రం :**

తల్లి పేగు బంధం పరమ పవిత్రం. తండ్రి తెర వెనుక త్యాగాలు పిల్లల ఎదుగుదలకు మూల స్థంభాలు. ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం రోజున తమ జన్మ ప్రదాతలను తగు రీతిలో దైవ సమానంగా సన్మానించుకోవాలి. కుటుంబ పెద్దలు తల్లితండ్రులు, పిల్లలకు రక్షణ గొడుగులు. కుటుంబానికి ఇల్లు తండ్రి అయితే ఆ ఇంటి దర్వాజకు తోరణం, గడపకు పసుపు పారాణి అమ్మ అవుతుంది. 2025 ప్రపంచ తల్లితండ్రుల దినం ఇతివృత్తంగా "తల్లితండ్రులను పెంచడం" అనే అంశాన్ని తీసుకొని ఎదిగిన పిల్లలకు తల్లితండ్రులను చూసుకునే బాధ్యతలను వివరించడం జరుగుతుంది తల్లితండ్రులు పిల్లలకు భావోద్వేగ మద్దత్తు, పోషణను అందించడం, ఉజ్వల భవితకు బాటలు వేయడం, లోక జ్ఞానాన్ని అందించడం, సంస్కారాలను నూరి పోయడం, క్రమశిక్షణాధికారుగా నిలవడం లాంటి ప్రధాన అంశాలపై దృష్టి పెడతారు. పిల్లల శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక అభివృద్ధికి అమ్మానాన్నలు మద్దతు ఇస్తారు. పిల్లల కనీస అవసరాలను తీర్చడం, విద్యాబుద్ధులు నేర్పించడం, సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం, నైతిక శిక్షణను ఇవ్వడం, ప్రోత్సాహ స్ఫూర్తిని అందించడం, వివిధ సమయాల్లో అవసర సహాయం చేయడం, ప్రేమ - ఆప్యాయతలను పంచడం, మానవ సంబంధాలను ఏర్పరచడం లాంటి గురుతర బాధ్యతలను తల్లిదండ్రులు స్వచ్ఛందంగా, తమ జీవిత ఏకైక లక్ష్యంగా తీసుకుంటారు. అలాంటి అమ్మానాన్నలను ఎదని పిల్లలు చక్కగా చూసుకోవడం, వారి త్యాగాలకు తిరిగి పిల్లలు రుణం తీర్చుకోవడం కనీస బాధ్యత అని తెలుసుకొని మసలు కోవాలి.

**- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

# జాతి నిర్మాణానికి యువశక్తి కీలకం

జాతి నిర్మాణంలో యువతపాత్ర చాలా కీలకం అన్నది నిర్వివాదాంశం. నేటి యువతే రేపటి భవిత అంటారు. యువతకు గల శక్తి అంతులేనిది, అపారమైనది. దేశ ఉన్నతికి, ఔన్నత్యానికి ఈ శక్తిని ఫణంగా పెడితే అన్నీ తిరుగులేని విజయాలే ఉంటాయి. వారి విజయాలు వ్యక్తిగతం మాత్రమే కాదు, సామాజికమైనవి. తద్వారా జాతీయం, అంతర్జాతీయం అయినవి. ఈ శక్తి ఎప్పుడూ అనుకూల పథంలో సాగాల్సి ఉంది. యువ శక్తి దేశానికి ఎంత మేలు చేస్తుందో .. గతి తప్పితే అంతకు రెట్టింపు కీడుచేస్తుంది. యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలి. యువత మద్యపానం, దూమపానం, మాదక ద్రవ్యాలు వంటి దురలవాట్లకు బానిసలు కాకుండా ఉండాలి. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి, గ్రామాభివృద్ధికి కృషి చేయాలి, యువత ఉద్యోగ అవకాశాలను వినియోగించు కోవాలి. 50 శాతం యువత నేడు ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ ద్వారా అన్వేషించడం చూస్తే ఉద్యోగ వేట తీరుతెన్నులూ మారిపోతున్నాయని తేలుతోంది. అంతే కాదు, రోజూ రవాణా రద్దీలో ఇరుక్కునే కన్నా ఇంటి నుంచి ఆన్‌లైన్‌లో పనిచేయడానికి ఇష్ట పడుతున్నారు. ఐటీ విప్లవం వల్ల కంపెనీలూ దీన్ని నెమ్మదిగా ప్రోత్సహిస్తున్నాయి. పని వేళలను మార్చుకునే సౌలభ్యాన్ని ఇస్తున్నాయి. భారత్‌లో ఇప్పటికే 43శాతం ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించు కుంటున్నారని ఒక సర్వే తెలిపింది. అదే సమయంలో తమకు ఇష్టమైన ఉద్యోగాలను, వేతనాలను పొందగలమనే నమ్మకం యువతలో ఉండటం లేదనీ స్వయంగా రిజర్వు బ్యాంకు అధ్యయనం తెలిపింది. అందుకే భారత్‌లో సంభవిస్తున్నది.. ఉపాధి రహిత అభివృద్ధి అని రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ఈ పరిస్థితిలో యువత ఉద్యోగాన్వేషణ కన్నా సొంత వ్యాపారాలు పెట్టుకోవడం మేలని భావిస్తున్నారు. నేటి తరానికి బాధ్యతలు గుర్తు చేసేందుకు, ప్రభుత్వాలు, యువతకు గల శక్తిని చాటి చెప్పేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతునే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి ఆకాంక్షలకు దన్నుగా వివిధ పథకాలతో ముందుకు వస్తున్నది. వారు ఉద్యోగ వ్యాపారాల్లో రాణించడానికి కావలసిన నైపుణ్యాలను అందించడానికి స్కిల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రకటించింది. కానీ, ఈ పథకాలు ఆచరణలో ఆశించిన ఫలితాలను ఇవ్వలేక పోతున్నాయి. నైపుణ్యాలను తాజా పరచుకోవడానికి, కొత్త నైపుణ్యాలను అలవరచు కోవడానికి, ఈ సహస్రాబ్ది యువత కృషి చేయక తప్పదు. అందుకు అవసరమైన వసతులను అమర్చడం తమబాధ్యత అని ప్రభుత్వం, కార్పొరేట్ రంగం, విద్యా వ్యవస్థలు గుర్తించి కార్యోన్ముఖం కావాలి. రేపటి ప్రపంచంలో రాణించడానికి తగు నైపుణ్యాలను అలవరచుకోవాలి. కాలంతోపాటు తామూ మారుతూ సమయస్ఫూర్తితో అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఉదాహరణకు ఆటోమేషన్, ఏఐ వల్ల ఐటీ రంగంలో ఉద్యోగాలు తగ్గడంతో ఇంజినీరింగ్, సైన్స్ పట్టభద్రులు డిజిటల్ మార్కెటింగ్ వంటి కొత్తదారులు వెతుక్కుంటున్నారు. సిబ్బంది అంతా ఒకే కార్యాలయంలో లేక కారానాలో కలిసి పనిచేసే రోజులు పోతున్నాయి. మేనేజర్ ఒకచోట ఉండి, వేర్వేరు ప్రాంతాల్లోని సిబ్బందితో పని చేయించే రోజులు వచ్చాయి. సామాజిక మాధ్యమాల్లో, స్మార్ట్ ఫోన్లలో మాటామంతీ జరపడంలో ఆరితేరిన నేటి తరం, ఈ తరహా రిమోట్ నిర్వహణలో సులువుగా ఇమిడి పోగలుగుతుంది. ఆశలు, ఆశయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను గుర్తించి, వాటిని అధిగమించడానికి ఆచరణీయ ప్రణాళికలను చేపట్టడం ప్రభుత్వ విధి. కార్పొరేట్ రంగం కూడా యువ సిబ్బంది ఉద్యోగంలో, జీవితంలో విజేతలుగా ఎదగడానికి తోడ్పడే నిర్వహణ విధానాలను అనుసరించాలి. 21వ శతాబ్దంలో విజయ సాధన అంత తేలికకాదని యువతరం అనుభవంలో తెలిసివస్తున్నది. నేడు జీవితంలో రాణించాలంటే ఐఐటీ, ఐఐఎంల వంటి ఉత్కృష్ట విద్యా సంస్థల్లో పట్టభద్రు లవక తప్పదనే భావన నెలకొంది. రేపటి కృత్రిమమేధ యుగంలో భారత్ తరహా బట్టీ చదువులకు స్థానం ఉండదు. అలాంటి చదువుతో చేసే ఆనవాయితీ పనులను మనుషులకన్నా యంత్రాలే అత్యంత సమర్థంగా చేయ గలుగుతాయి. నాలుగో పారిశ్రామిక విప్లవానికి సృజనశీల విద్య చోదకశక్తి కానుంది. ఆ విప్లవంలో అగ్రగాములుగా ఎదగాలంటే అభ్యాస, ఆచరణలను అత్యుత్తమంగా మేళవించాలి. అటువంటి ఉత్తమ గుణ సమ్మేళనం జర్మనీ, ఫిన్లాండ్ వంటి దేశాల విద్యావిధానాల్లో కనిపిస్తున్నది. వాటి నుంచి ఇతర దేశాలు నేర్చుకో వలసింది ఎంతోఉంది. మొక్కుబడి చదువులు, బట్టీయం చదువులకు ముమ్మందు స్థానం ఉండదు.

**- రామకిష్టయ్య సంగన భట్ల, 9440595494**

## గుదిబండ పథకాలకు పాతరేయాలి

### ఆర్థిక భారం తగ్గించుకుంటే మంచిది

ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిన క్రమంలో ఇప్పటికే జీతాలకు, పెన్షన్లకు కష్టంగా మారింది. పథకాల అమలు కూడా భారంగా మారబోతున్నది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెటీలు కూడా ఆర్థికంగా ఇరుకున పెట్టేవే. వాటిని అమలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విపక్షలు ఆరు గ్యారెంటీలపై నిలదీస్తున్నాయి. అయినా అవి సానుకూలమైతేనే ముందుకు సాగాలి. ముఖ్యం ఆర్టీసికి గుదిబండా మారిన ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి మహాలక్ష్మి పథకాన్ని కేవలం పేదలకు మాత్రమే పరిమితం చేయాలి. మిగతా వారికి అర్థను బట్టి డబ్బులతో కూడా పాస్‌లు అందచేయాలి. దుబారా పథకాలను పక్కన పెట్టే నిర్ణయాలను రేవంత్ సర్కార్ తీసుకోవాలి. ఈ విషయంలో ఎంతటి కష్టమైనా నిర్దయగా వ్యవహరించాలి. రూపాయి బియ్యం పథ కాన్ని సమీక్షించాలి. రేషన్ కార్డుదారుల్లో సగం మంది అన ర్హులున్నారు. వారిని గుర్తించి ఏరిపారేయాలి. అలాగే రూపా యికే కిలో బియ్యాన్ని సమీక్షించాలి. కనీసం పది రూపాయ లకు కిలో బియ్యం అందించడం ద్వారా ఆర్థిక భారాన్ని తప్పించుకోవచ్చు. దుబారాను అరికట్టవచ్చు. ఈ క్రమంలో పథకాలను సమీక్షించుకుని కఠిన నిర్ణయాలతో ముందుకు సాగాలి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు ఆర్థికంగా భారంగా మారింది. అలాగే అడ్డదిడ్డంగా మారిం ది. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేం ద్రీకరణలో భాగంగా 33 జిల్లాను చేశారు. వీటి సంఖ్యను కుదించాలి. మరీ జిల్లాల సంఖ్యపెరగడంతో కలెక్టర్ల ప్రాధా న్యత తగ్గింది. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించడం వేరు. వాటిని సాకారం చే యడం వేరు. ఇలా అనేక విషయాలను సమీక్షించుకుంటే తప్ప ముందుకు సాగడంకష్టం. ఒక్కోమెట్టు ఎక్కుతూ ఒక్కో హామీని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తూనే, ఆర్థికంగా నిలదొక్కుకోగలగాలి. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్దిలో కీలకం కానుంది.

# 15 రోజుల పాటు రెండు పూటలా రేషన్ పంపిణీ

- పకడ్బందీగా రేషన్ దుకాణాల నిర్వహణ
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడి



**అమరావతి, మే31 (నినాదం న్యూస్) :** దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీని ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ విరీడియా మాధ్యమం ఎక్స వేదికగా డిప్యూటీ- సీఎంవో కార్యాలయం ట్వీట్ చేసింది. జగన్ ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదని మండిపడ్డారు. రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇచ్చారని పేర్కొన్నారు. ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని వెల్లడించారు. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపిందని వివరించారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని తమ ప్రభుత్వం కాకినాడ, విశాఖపట్నం పోర్టుల్లో పట్టుకుందని గుర్తుచేశారు పవన్ కల్యాణ్. రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు.. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జనరంజకంగా అమలవుతుందని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# టెన్త్ పరీక్షల నిర్వహణలో చంద్రబాబు, లోకేష్ ఫెయిల్

- పేపర్లను కూడా సక్రమంగా దిద్దించలేని అసమర్థులు
- వీరి వల్ల ఎందరో విద్యార్థులు, తల్లిదండ్రులకు క్షోభ
- ఎక్స వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించిన జగన్



**అమరావతి, మే31 (నినాదం న్యూస్) :** టెన్త్ పరీక్షల నిర్వహణలో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ పూర్తిగా ఫెయిల్ అయ్యారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. వీరి పాలనలో విద్యారంగం భ్రష్టు పట్టిపోయిందని పేర్కొన్నారు. వీరి అవివేక, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలే ఎదురవుతున్నాయని అన్నారు. 10వ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేని దుస్థితిలో ఉన్నారని తీవ్రంగా విమర్శించారు.. విరీరు మిగతా వ్యవస్థలను ఇంకా ఎంత ఘోరంగా నడుపుతున్నారో అర్థం అవుతోందని స్పష్టం చేశారు. 6.14 లక్షల మంది రాత్రీపగలూ కష్టపడి చదివి పరీక్షలు రాస్తే, జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించలేక పోయా రని దుయ్యబట్టారు.. విరీరు ఘోరంగా విఫలమై విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేశారని మండిపడ్డారు. ప్రతి స్టూడెంట్ కూడా తన మార్కుల జాబితాపై అనుమానాలు వ్యక్తం చేసే పరిస్థితిని తీసుకు వచ్చారని.. విరీరు చేసిన తప్పులు కారణంగా ట్రిపుల్ ఐటీ, గురుకుల జూనియర్ కాలేజీలు సహా ఇతరత్రా అడ్మిషన్లలో విద్యార్థులు అన్యాయమైపోయిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పోస్ట్ చేశారు..

'చంద్రబాబు గారూ దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు అసలు పరీక్షల నిర్వహణ సమయంలోనే వీరి బేలతనం బయటపడింది. ప్రశ్నపత్రాలు లీకేజీ అయ్యాయి. అయినాసరే తప్పులను సరిదిద్దుకోకపోవడం వీరి అసమర్థతకు నిదర్శనం కాదా రాష్ట్రంలో చదివే ప్రతి విద్యార్థి ప్రపంచస్థాయిలో పోటీ-ని ఎదుర్కొనేలా తీసుకొచ్చిన అనేక సంస్కరణలను వచ్చీరాగానే దెబ్బతీశారు. స్కూళ్లలో నాడు-నేడు, గోరుముద్ద, ఇంగ్లీషు విరీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకూ ప్రయాణం, 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు, 3వ తరగతి నుంచే సబ్జెక్టుల వారీగా బోధన ఇలా ప్రతి మంచి కార్యక్రమాన్ని కక్షగట్టి నీరుగార్చారు. తల్లులను ప్రోత్సహిస్తూ ఇచ్చే అమ్మ ఒడిని రద్దుచేశారు. పరీక్షలు నిర్వహణ, ఫలితాల వెల్లడిలోనూ విఫలమవుతున్నారు. విరీరు చేసిన తప్పుల వల్ల విద్యార్థులు బలైపోవడానికి వీల్లేదు. ఎలాంటి ఫీజు లేకుండా కోరిన ప్రతి విద్యార్థి జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయండి. తుది ఫలితాలు వచ్చేంతవరకూ -టె-న్త్ మార్క్స్ ప్రాతిపదికగా చేస్తున్న అడ్మిషన్లను కొన్నిరోజులపాటు- నిలిపివేయండి. తప్పులకు బాధ్యులైన విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో మొదలు అందరిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని జగన్ ఎక్స పోస్టులో పేర్కొన్నారు.

# నటుడు శ్రీకాంత్ ప్రైవేటుగా పూజలు

**- శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడి సస్పెన్షన్**



**తిరుపతి, మే31 (నినాదం న్యూస్) :** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు పడింది. సినీ నటుడు శ్రీకాంత్ కుటుంబానికి ప్రైవేటుగా నవగ్రహ శాంతి పూజలు నిర్వహించిన వ్యవహారంపై శ్రీకాళహస్తి ఆలయ అర్చకుడిపై ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వీధిలోని రాఘవేంద్ర స్వామి మఠంలో ఈనెల 29న గురువారం హీరో శ్రీకాంత్ కుటుంబం నవగ్రహ శాంతి పూజలు చేయించుకున్నారు. ముక్కంటి ఆలయంలో పనిచేసే కొందరు అర్చకులు, వేద పండితులు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే శ్రీకాళహస్తి ఆలయంలో పనిచేసే ఓ అర్చకుడు పూజలు నిర్వహిం చడంతో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. శ్రీకాళహస్తి ఆలయ అర్చకులు బయట ఎక్కడా కూడా ఇలాంటి పూజలు చేయకూడదు అనే నిబంధనలు ఉన్నాయి. ఏ ఆలయంలో అయినా కూడా ఆ ఆలయానికే పనిచేయాలని.. అలా కాకుండా ప్రైవేటుగా ఇలాంటి పూజలు చేసినప్పుడు సదరు అర్చకులపై దేవాదాయ శాఖ చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ ఫ్యామిలీకి శ్రీకాళహస్తి అర్చకుడు ప్రత్యేకంగా పూజలు చేసిన అంశంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తడం దేవస్థానం ఈవో బాపిరెడ్డి వెంటనే స్పందించారు.ప్రత్యేక పూజలు చేసిన అర్చకుడికి మెమో ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్ట దెబ్బతినే విధంగా ప్రవర్తించినందుకు ఆలయంలో విధులు నిర్వహించిన వేద పండితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమించినందుకు అర్చకుడిని ఈవో బాపిరెడ్డి విధుల నుంచి తొలగించారు. అలాగే గతంలో కూడా చాలా మంది ఇలా ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అలాంటి వ్యవహారంలో మిగిలిన వారు భయంతో ఉండే అవకాశం ఉంటుందని ఈవో బాపిరెడ్డి ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

# యువత స్మోకింగ్‌కు దూరం కావాలి




**విజయవాడ, మే31 (నినాదం న్యూస్) :** ఫ్యాషన్ ముసుగులో భావిభారతం పొగచూరుతోంది. ప్రపంచ వ్యాప్తంగా జనాన్ని నిర్వీర్యం చేసే అంశాల్లో పొగాకు వాడకం ఒకటి. ఈ మహమ్మారి ఏటా కొన్ని లక్షల మంది జీవితాలను కబళిస్తుంది. క్యాన్సర్ రూపేణా మరణాలను కొనితెస్తోంది. ఆధునిక సమాజంలో పొగ తాగడం ఫ్యాషన్‌గా మారింది. 1989 నుండి మే 31న ప్రతి సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు. అయినా మన దేశంలో పొగాకును పూర్తిగా నిషేధించే పరిస్థితులు లేవు. పొగాకు వాడకం మీద ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం తప్ప మరే మార్గం లేదంటారు విశ్లేషకులు. అభివృద్ధి చెందిన దేశాలలో పొగత్రాగేవారి సంఖ్య స్థిరంగా ఉండగా అభివృద్ధి చెందుతున్న మనదేశంలో వీరి శాతం రోజురోజుకీ గణనీయంగా పెరుగుతోంది. అమెరికాలోని వ్యాధి నిరోధక ,నియంత్రణ కేంద్రం పొగాకు వినియోగాన్ని నిరోధించగలిగే వ్యాధి కారకాలలో ప్రధానమైనదిగా, ప్రపంచవ్యాప్తంగా సంభవించే అకాల మరణాలకు ముఖ్యమైన కారణంగా పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 మే 15న ఒక తీర్మానాన్ని ఆమోదించింది, ఏప్రిల్ 7, 1988న మొదటి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా ఉండాలని పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 40వ వార్షికోత్సవం కావడంతో ఈ తేదీని ఎంచుకున్నారు. ఆ తర్వాత 1989 మే 17న ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 31ను వార్షికంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పిలవాలని పిలుపు నిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పొగాకు కొన్ని వందల రకాల హానికర రసాయనాలతో కూడుకున్నదే కాక నికోటిన్, బూడిద, అధికంగా అనర్థాలకు గురి చేసే కార్బన్ మోనాక్సైడ్ దీనిలో ఎక్కువగా ఉంటాయి. పొగాకు ఊపిరితిత్తులను విపరీతంగా ప్రభావితంచే స్తాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మాత్రమేకాకుండా, శరీరంలోని అన్ని అవయవాలను క్రమంగా నాశనం చేస్తుంది. పొగాకు వినియోగం వలన కలిగే నష్టాలలో ముఖ్యమైనవి ఊపిరితిత్తుల కాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు. అంతేకాకుండా ధూమపానం వల్ల నంపుసకత్వం వస్తుందని తాజా పరిశోధనలు వెల్లడించాయి. సహజంగా పురుషులలో ధూమపానం ఎక్కువగా ఉన్నా యుక్త వయస్కులలో ఈ లింగభేదం ఎక్కువగా లేకపోవడం గమనార్హం.ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచ మంతటా 'నో స్మోకింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పొగాకు రాహిత సమాజంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 18 సంవత్సరాల వయస్సులోపువారికి పొగాకు ఉత్పత్తులు అమ్మడం ప్రభుత్వం నిషేధించింది. సిగరెట్ అండ్ అదర్ టబాకో ప్రోడక్ట్స్ యాక్ట్ లోని సెక్షన్ 4 బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయకూడదని స్పష్టం చేస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం తద్వారా పొగతాగే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించాల్సి ఉంది.

# ఏలూరు కలెక్టరేట్‌లో నలుగిరికి కరోనా

**- హోం ఐసోలేషన్‌కు ఉద్యోగులు**

**ఏలూరు, మే31 (నినాదం న్యూస్) :** దేశవ్యాప్తంగా మరోసారి కరోనా పంజా విప్పుతోంది.. తెలుగు రాష్ట్రాల్లోన్రూ వరుసగా కేసుల సంఖ్య పెరుగుతూ వచ్చింది.. ఏపీలో పలు జిల్లాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి.. తాజాగా, ఏలూరు కలెక్టరేట్‌లో కరోనా మహమ్మారి కలకలం సృష్టించింది.. కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక సిబ్బందిలో నలుగురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరికీ వైద్య బృందం కరోనా టెస్టులు నిర్వహి స్తున్నారు.. పాజిటివ్ వచ్చిన ఉద్యోగులు ప్రస్తుతం హోమ్ ఐసోలేషన్ లో ఉన్నారు. నాలుగురోజుల క్రితం శాంతినగర్ లో ఉండే ఇద్దరు వృద్ధులకు పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. వారిద్దరు గుంటూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.. ఇప్పుడు మరో నాలుగు కేసులు వెలుగు చూసినట్టు- అయ్యింది.. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కోవిడ్ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి.. అయితే, కరోనా మహమ్మారి బారిన పడకుండా.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు..

# మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్లు విడుదల

**అమరావతి, మే31 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ఏపీ మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్లను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అభ్యర్థులుకు అధికారిక పోర్టల్ లేదా వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీతో లాగిన్ అయి వారి హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఏపీ డీఎస్సీ హాల్ టికెట్ విడుదల సందర్భంగా మంత్రి లోకేష్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 'మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది. డీఎస్సీలో అభ్యర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి' అని ఆకాంక్షించారు. ఏపీ మెగా డీఎస్సీ హాల్ టికెట్లు- రిలీజ్ అయ్యాయి. అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, ఈసారి అధికారులు వాట్సప్ ద్వారా కూడా అభ్యర్థులు హాల్ టికెట్లు- డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 95523 00009కు మెసేజ్ చేస్తే చాలు. హాల్ టికెట్లు పొందవచ్చని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోని 16,347 టీచర్ పోస్టుల ప్రభుత్వం ఈ నియామకం ద్వారా భర్తీ చేయనుంది. స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ టీచర్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ,ప్రిన్సిపాల్స్ పోస్టులు భర్తీ చేసేందుకు జూన్ 6 నుంచి 30 వరకు సీబీటీ- విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తం 3,35,401 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేశారు.

# టీడీపీ కార్యాలయంపై దాడి

- సీఐడీ విచారణకు హాజరైన ఆర్కే



**గుంటూరు,మే31 (నినాదం న్యూస్) :** వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సీఐడీ విచారణ ముగిసింది.. రెండు గంటలపాటు సీఐడీ అధికారులు ఆర్కేను విచారించారు.వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి గుంటూరు సీఐడీ కార్యాలయానికి వెళ్లారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి అంశంలో సీఐడీ విచారణకి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో తనకు నోటీ-సు ఇచ్చారని తెలిపారు. నోటీసు ఇవ్వడంతో తాను విచారణకు హాజరయ్యానని చెప్పారు. తాను ఆ రోజు లేనని... దాడి జరిగిన అంశం నాకు తెలియదని అని విచారణలో చెప్పానన్నారు. నాకు నోటీ-స్ ఇవ్వడమే దారుణం. 2021లో జరిగిన అంశంపై పోలీసులు విచారణ చేశారు. అదే దర్యాప్తులో కొత్తగా నోటీ-సులు ఇవ్వడం దారుణం. నారా లోకేష్ పై నేను గెలిచాను కాబట్టే తప్పుడు కేసులు పెడుతున్నట్లు- అనిపిస్తుంది. రాజకీయ కక్షయతోనే నన్ను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. అనేక కేసుల్లో నన్ను ఇరికించాలని చూశారు ఎక్కడ ఏది కనిపించలేదు. నేను కేసులో ఉన్నట్లు- ఎలాంటి ఆధారాలు లేవు. ఎవరు నా పేరుని చెప్పి కూడా ఉండరు. సీసీటీ-వీ ఫుటేజ్ లో ఎక్కడ నేను లేను. ఛార్జ్ షీట్ వేసే ముందు కావాలని నా పేరుని ఈ కేసులో చేర్చారని ఆళ్ల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.

# పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

- సకాలంలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలోనే పెన్షన్లు
- జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లో సరుకులు
- గత ప్రభుత్వంలో అనేక అవతకతవకలు
- కోనసీమ పర్యటనలో సిఎం చంద్రబాబు



**కోనసీమ, మే31 (నినాదం న్యూస్) :** కూటమి ప్రభుత్వం పేదల పక్షమని, తమ లక్ష్యం వారిని ఆదుకోవడమేనని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలను ఆదుకునేందుకు వీలుగు పెన్షన్ మొత్తాన్నిపెంచడమే గాకుండా సకాలంలో అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు. కోనసీమ జిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. కాట్రేనికోన మండంలం చెయ్యేరులో లబ్దిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అన్నారు. 64 లక్షల మందికి ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు వెల్లడించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. రేషన్ వాహనాల పేరుతో అరాచకం చేశారని మండిపడ్డ సీఎం.. జూన్ 1నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేయనున్నట్లు- తెలిపారు. పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని.. ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్టుకి ఎగుమతి చేశారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి నేర చరితులు వచ్చారని.. దానికి రాజకీయ ముసుగు తొడిగారని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం చేసిందన్నారు. రూ.34 వేల కోట్లు- పింఛన్ల కోసం ఇచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు- పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని.. తాము వచ్చాక 71,380 మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. ధనిక రాష్ట్రం మహారాష్ట్రలో పెన్షన్ రూ. 1000, తెలంగాణలో రూ.2500 మాత్రమే పింఛన్లు ఇస్తున్నారన్నారు. అధిక పెన్షన్ ఇచ్చే ఏ-కై-క రాష్ట్రం ఏపీ అని తెలిపారు. 3 నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఇచ్చామన్నారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. ఉచిత సిలెండర్ల కోసం నాలుగు నెలలకోసారి అకౌంట్‌లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. రూ.1200 కోట్లతో రాష్ట్రంలో రోడ్లు రిపేర్ చేశామన్నారు. 203 అన్నా క్యాంటీ-న్లో భోజనం అందిస్తున్నామన్నారు. రూ.1674 కోట్లు- పాత ధాన్యం బకాయిలు చెల్లించామని తెలిపారు.

నియోజకవర్గంలో 10 వేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు- చేయకపోతే ఎమ్మెల్యే పవర్ కట్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విచ్చల విడిగా లభ్యమయ్యాయని మండిపడ్డారు. శాటిలైట్ డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలన చేస్తున్నామన్నారు. స్కూళ్లు తెరిచేలోగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందని.. రాష్ట్రంలో జనాభా పెరగాలన్నారు. జూన్ నుంచి అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్లు- తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకురానున్నట్లు- చెప్పారు. కడప మహానాడులో తన జీవితంలో చూడని స్పందన చూశానని అన్నారు. ఎప్పటికీ ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టు-కునే బాధ్యత ప్రజలదే అని చెప్పారు. మరో రెండు నెలల్లో అన్ని ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి వస్తాయన్నారు. కోనసీమలో 1996 తుఫాన్ బీభత్స రోజులను గుర్తు చేసుకున్న సీఎం.. నాడు తాను స్వయంగా చేపట్టిన సహాయక చర్యల గురించి వివరించారు. అందరికీ సామాజిక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేస్తామని.. భవిష్యత్తులో జిల్లాల స్థాయిలోనూ రిజర్వేషన్లు ఉంటాయన్నారు. రాజకీయాలు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. బాబాయి హత్యలోనూ రాజకీయం చేశారని... ఇప్పుడు కూడా అలాగే చేయాలని అనుకుంటు-న్నారని మండిపడ్డారు. టీటీడీలో అరాచకాలు చేస్తూ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పాలని చూశారని.. టెక్నాలజీ వాడి తప్పులు బయటకు తీస్తామని వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారని.. ఇప్పుడు ముఠాలు లేవన్నారు. కోనసీమలో అంబేద్కర్ విగ్రహాలను దెబ్బ తీస్తూ.. విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కోనసీమ అనంతపురం కంటే వెనుకబడిపోయిందని అన్నారు.

# వైఎస్ విగ్రహాలకు టీడీపీ జెండా

- మహానాడులో జగన్ నామ స్మరణ తప్ప మరోటి ఉందా
- అధికార అహంతో విర్రవీగితే అనుభవించక తప్పదు
- వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సతీష్ కుమార్ రెడ్డి

**కడప, మే31 (నినాదం న్యూస్) :** దివంగత నేత వైయస్సార్ కడప జిల్లాకు సేవచేసి అభివృద్ధి పథంలో నడిపించారని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. అటువంటి మహనీయుడు విగ్రహాలకు టీడీపీ జెండాలు కట్టడం సమంజసమా? అని ప్రశ్నించారు. సున్నితంగా ఇది తప్పు అని పోలీసులకు అవినాష్ రెడ్డి ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని ఆరోపించారు. దీంతో అక్కడి ప్రజలు ఆ జెండాలను పక్కన పెట్టారని తెలిపారు. ఆ తర్వాత పోలీసులు వ్యవహరించిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. అసలు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులపై కేసులు పెట్టి ఇష్టారీతిన కొట్టారని ఆరోపించారు. ఆ పోలీసులకు టీ-డీపీ నాయకులు జీతాలు ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. తాము అతన్ని పోలీసుగా కాకుండా రౌడీగా పరిగణిస్తామన్నారు. మీ పరిధి దాటి మీరు రౌడీగా ప్రవర్తిస్తే మేము సహించాలా..? అని ప్రశ్నించారు. తాజాగా కడపలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పు చేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. మొన్న యువకులను నడిరోడ్డుపై ఇష్టారీతిన కొట్టారు. కొందరు అధికారులు ఇలాంటి కార్యక్రమాలు చేస్తే సహించేది లేదు. రేపు వైఎస్సార్సీపీ గెలిచాక ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది..? మహానాడులో వైఎస్సార్సీపీ వాళ్లకు తడిసిపోతుంది అంటు-న్నారు. మాకు కాదు తడిసిపోయేది..మీ కార్యకర్తలకు తడిసిపోతుంది. రేపు ప్రభుత్వం మారి పోతే నువ్వు సింగపూర్ పారిపోతారు. మీరు మగాళ్ళైతే రేపు మీరు అధికారం కోల్పోయిన తర్వాత రాష్ట్రంలో ఉండండి. రేపు మీ టీడీపీ వారి ప్రాణాలకు మీరు రక్షణగా ఉంటారా..? ఇది తప్పు అని చెప్పాల్సిన చంద్రబాబు కూడా వైఎస్సార్సీపీ వారికి ఏ పథకం ఇవ్వొద్దు అంటున్నారు. మీరు తెస్తున్న ఈ సంస్కృతి రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. నువ్వు అధికారంలో ఉన్నావు కాబట్టి వస్తారు.. అది బలుపు కాదు వాపు. నువ్వు కడపలో పెట్టి- మాట్లాడాలంటే నువ్వు రద్దు చేసిన మెడికల్ సీట్ల గురించి చెప్పాలి. మెడికల్ కాలేజ్ లను ప్రైవేట్ పరం చేసి ప్రజల నెత్తిన భారం వేస్తున్నావని ఆయన వ్యాఖ్యానించారు. ఏంటి తడిసిపోయేది లోకేష్... ఏమి చేయగలవ్.. అరెస్ట్ చేయించి కొట్టిస్తావు అంతేగా.. ఆ తర్వాత నీ పరిస్థితి ఎంతో ఆలోచించుకో..నీ కార్యకర్తల పరిస్థితి ఏంటో గుర్తు చేసుకో.. మీరు, ఎమ్మెల్యేలు చేస్తున్న దోపిడీ నుంచి మీరు తప్పించుకునే అవకాశమే లేదు. మీరు భయపడితే ఇక్కడ ఎవరు భయపడరు.. ఈ ఏడాది కాలంలో నువ్వు చేసింది పింఛన్ పెంపు మాత్రమే. అదీ ఇప్పటి వరకు ఒక్క కొత్త పింఛను ఇవ్వలేదు. గ్యాస్ లబ్ధి ఏ ఊరికి వెళ్ళైనా అడుగుదాం.. సగానికి పైగా అందలేదు.

## ఐపీఎస్ అధికారి పీఎస్సార్‌కు అస్వస్థత

**- ఆస్పత్రిలో చికిత్స**

**విజయవాడ, మే31 (నినాదం న్యూస్) :** ఏపీపీఎస్సీలో అవకతవకల కేసులో అరెస్టు అయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. జిల్లా జైలులో రిమాండ్ ఖైదీ గా ఉన్న సీఎస్సార్‌కు ఉదయం బీపీ హెచ్చు తగ్గులు రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎకో తీయించడంతో గుండె సంబంధిత ఇబ్బంది ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. గుండె జబ్బులకు సంబంధించి స్పెషల్ వార్డులో పీఎస్సార్ ఆంజనేయులును ఉంచారు. ప్రస్తుతం వైద్య సేవలు కొనసాగిస్తున్నారు.కాగా.. గ్రూప్-1 మెయిన్స్ జవాబపత్రాల మూల్యాంకన కుంభకోణం కేసు విచారణలో ఆశ్చర్యకరమైన వాస్తవాలు బయటపడిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో విజయవాడలోని సూర్యారావుపేట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్‌ఆర్‌ఐలో సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయులును ఏ1గా, క్యామ్‌సైన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ ఎ2గా చేర్చారు. ఇటీవలకస్టడీకి తీసుకుని విచారించారు. నిబంధనలకు పూర్తి విరుద్ధంగా కొటేషన్ విధానంలో మూల్యాంకన బాధ్యతలను పొందిన క్యామ్‌సైన్ సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు- పోలీసుల విచారణలో ప్రాథమికంగా రుజువైంది. గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనం విషయంలో పీఎస్సార్ ఆంజనేయులు చెప్పినట్లే నడుచుకున్నానని, నిబంధనలకు విరుద్ధంగా చేయకూడదని చెప్పినా ఆయన వినలేదని ఏపీపీఎస్సీ కాన్ఫిడెన్షియల్ విభాగం సహాయ కార్యదర్శి వెంకట సుబ్బయ్య ఇప్పటికే విచారణలో వెల్లడించారు.

## తిరుమలలో మళ్లీ వైకాపా కుట్రలు : లోకేశ్

**అమరావతి, మే31 (నినాదం న్యూస్) :** కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మళ్లీ వైకాపా కుట్రలు మొదలయ్యాయని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. నిన్న తిరుమల దర్శన కంపార్ట్‌మెంట్‌లో నిరసన వ్యక్తం చేసింది కాకినాడ రూరల్ తిమ్మాపురానికి చెందిన వైకాపా నేత బద్దిలి అచ్చారావు అని తెలిపారు. పథకం ప్రకారం అతడితో వైకాపా పేటీ-ఎం బ్యాచ్ డ్రామా ఆడించి.. వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలోని పాలకమండలి తిరుమలలో భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ నిరంతరం సేవలు అందిస్తోందని వెల్లడించారు. పవిత్ర తిరుమలపై తప్పుడు ప్రచారం చేసేవారు ఎంతటి వారైనా కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఫేక్.. రియల్ అంటూ ఘటనపై లోకేశ్ వీడియో విడుదల చేశారు.

## లైంగిక వేధింపులతో బాలిక ఆత్మహత్యాయత్నం

**- పరామర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శైలజ**

**మచిలీపట్నం, మే31 (నినాదం న్యూస్) :** 70 ఏళ్ల వృద్ధ ఉపాధ్యాయుడు ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. శారీరకంగా తనకు సహకరించాలంటూ ఆ ఉపాధ్యాయుడు బాలికపై ఒత్తిడి తెచ్చాడు. ఆయన వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్యాయత్నం చేసింది. తల్లిదండ్రులు సరైన సమయంలో గుర్తించటంతో.. ప్రాణాలతో బయటపడింది. ఇక, ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శైలజ రాయపాటి స్పందించారు. లైంగిక వేధింపులకు గురైన బాలిక కుటుంబానికి ఫోన్ చేసి పరామర్శించారు. బాధిత బాలికతో వీడియో కాల్లో మాట్లాడి ధైర్యం నింపారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, మే31(నినాదం న్యూస్):** భూ భారతి చట్టం క్రింద ప్రజల నుంచి వచ్చే భూసమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై తహాశీల్దార్లు, నాయబ్ తహాశీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి, బోనకల్ మండలాలను పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలోని మిగిలిన మండలాల వారిగా కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి మండలానికి తహసిల్దార్ అధ్యక్షతన ఒక బృందం, నాయబ్ తహసిల్దార్ అధ్యక్షతన మరో బృందం ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అన్నారు. ప్రతి మండలానికి రెండు బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సుల నిర్వహణ సంబంధించి రిపోర్ట్ సమర్పించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి భూ సమస్య దరఖాస్తుకు సంబంధించి రసీదు అందించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అవసరమైన మేర హెల్ప్ డెస్క్, దరఖాస్తులు స్వీకరించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్.ఎస్.ఆర్, పి.ఓ.టి, భూ సేకరణ కేసులు, సరిహద్దు వివాదాలు, పార్ట్ బీ కేసులు, అసైన్మెంట్ భూములకు సంబంధించిన వివాదాలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. జూన్ 1 నాటికి ప్రతి మండలంలో అవసరమైన మేర దరఖాస్తులను ప్రింట్ తీసి పెట్టుకోవాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తును తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలు స్పష్టంగా తెలియజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం, నిబంధనల మేరకు పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ఖమ్మం,మే 31(నినాదం న్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన గొడుగు రమేష్- చంద్రకళల కుమారుడు సాయికుమార్, సుచిత ( భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తర్వాత గ్రామానికి చెందిన నెల్లిపాక రాజు- పార్వతి, బేబీ ల కుమార్తె )ల వివాహం స్థానిక కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ - అన్నపూర్ణ దంపతులు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా సుఖమయ దాంపత్యంతో కలిసిమెలిసి ఉండాలని మనస్పూర్తిగా ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ అభిమానులు రాజీవ్ యువ వికాసం పథకం గురించి మాట్లాడగా దేశంలో ఎక్కడా లేనివిధంగా నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస పథకం ను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి ఉపాధి కల్పించడం చాలా గొప్ప చారిత్రాత్మక నిర్ణయమని మల్లి బాబు యాదవ్ హర్షం ప్రకటించారు. మొదటి విడత లో 50 వేల రూపాయలు లక్ష రూపాయలు లోపు వరకు అవుతాయని, అంతకుమించి దరఖాస్తు చేసిన వారికి విడతల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, ఈ పథకం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో లేనప్పటికీరేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బానోత్ నరసింహ నాయక్,మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు , రాయల నాగ శంకర్, పందుల రామ్మూర్తి, గంట శ్రీను, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుకి దక్కిన అరుదైన గౌరవం

- బండి కుమార్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం




**ఖమ్మం,మే 31(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ కి అరుదైన గౌరవం దక్కింది. శనివారం దక్షిణ భారతదేశంలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీ లోని జెమ్ పార్క్ హోటల్ లో ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో జర్నలిస్టు ఖమ్మం జిల్లాకు చెందిన బండి కుమార్ కి గౌరవ డాక్టరేట్ అందజేశారు. డాక్టర్ పి.మోహన్ నాయర్, డాక్టర్ కిమ్, డాక్టర్ ఎ.గోపి కన్నన్, డాక్టర్ ఎస్.బాల మురగన్, డాక్టర్ ఎం. కదిర్వేల్, డాక్టర్ ఆర్. సురేష్ బాబు చే ఈ డాక్టరేటును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేటును ప్రదానం చేసినందుకు ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేత కమతం రామకృష్ణ, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## మేధాన్ష్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్, టీ స్టాల్ ప్రారంభించిన బాలగంగాధర్ తిలక్



**ఖమ్మం,మే 31(నినాదం న్యూస్):** ఖమ్మం నగరం కిన్నెరసాని థియేటర్ సమీపంలో టి ఎన్ జి ఓ ఎస్ హోమ్ నందు మేధాన్ష్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్, టీ స్టాల్, స్నాక్స్ ను ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ప్రారంభించారు. యువత స్వయం ఉపాధి పొందేందుకు ఎక్కువ ఆసక్తి చూపటం హర్షినియమన్నారు. కూచిపూడి ఉదయ్ కిరణ్ కష్టించి పనిచేసే వ్యాపార ధోరణి యువతలో కనిపించడం శుభ పరిణామం అని ఆయన తెలిపారు. మేధాన్ష్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు .మంచి వృద్ధిలోకి రావాలని తిలక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు ప్రభాకర చారీ,ఖమ్మం నగర ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవత్ శంకర్ నాయక్ 290 బూత్ ఇంచార్జీ కూచిపూడి ముద్దుకృష్ణ, కేతేపల్లి సంజయ్ , కూచిపూడి శ్రీనివాసరావు, తుపాకుల ప్రసాద్, కూచిపూడి నాగరాజు, పాతకోటి వాసు, కొల్లి శరత్, మల్లెల్లి దుర్గాప్రసాద్, వినయ్, పృథ్వీ రాజ్, దేశబోయిన ప్రసాద్, దుంపల నాగరాజు, టి.శివ, తదితరులు పాల్గొన్నారు.

## తమ భూమిని కబ్జా చేశారని ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు బనాయిస్తున్నారు

- భూకబ్జాదారునిపై చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో బాధితుల ఆవేదన




**నిజామాబాద్ ప్రతినిధి, మే 31 (నినాదం న్యూస్) :** తమ భూమిని కబ్జా చేశారని ప్రశ్నిస్తే తమపై అట్రాసిటీ కేసులు బనాయిస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారని బాధితులు ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూమి యాజమాని సింహాద్రి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ తమకు నిజామాబాద్ జిల్లాలోని నవీపేట మండలం మద్దేపల్లి గ్రామ శివారులో 7 ఎకరాల 35 గుంటల భూమి మాకు ఉండేదని, మా భూమిని కాట్రోత్ రవికుమార్ అనే వ్యక్తి కబ్జాకు పాల్పడుతున్నారని బాధితుడు ఆరోపించాడు. మాభూమిలోకి వెళ్లి మేము పొలం వేసుకున్న మాకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వేసిన పొలాన్ని కోసుకొని మరీ అమ్ముకున్నారని, ఎవరైనా ఆయనను ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. మా భూమి సర్వే నెంబర్ 193,194,195,189,199 లో 5 ఎకరాల 17 గుంటలు భూమిని కట్రోత్ రవి, వాళ్ళ తండ్రి ని మేము 2005 వ సంవత్సరంలో అమ్మినామన్నారు. మిగిలిన 2 ఎకరాల 8 గంటల భూమిని ఆయన కబ్జా చేసుకున్నారని బాధితులు తెలిపారు. ధరణిలో ఎమ్మార్వోలు చేసిన తప్పుల వలన, మాకు ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు.మాపై అన్ని మీడియాలలో తప్పుడు కథనాలు పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి వార్తలను నమ్మద్దని, వాస్తవాలు చెప్పడానికే విలేకరుల ముందుకు వచ్చిన ట్లు తెలిపారు. నాకు జీవనాధారం ఈ భూమి తప్ప వేరే ఏమీ లేదని, అడ్డొస్తే మా పైన అట్రాసిటీ కేసులు పెట్టి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మా పరిస్థితులను చూసి మాకు న్యాయం చేసేలా చూడాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

## ఫుట్‌పాత్‌పై కబ్జాలు తొలగించి ట్రాఫిక్‌ను నియంత్రించాలి

- మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి
- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, మే 31 (నినాదం న్యూస్) :** ఫుట్‌పాత్‌పై కబ్జాలు తొలగించి ట్రాఫిక్ ను నియాంత్రించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. శనివారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, నగర మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత పెద్ద నగరాలలో ఒకటైన ఇందూర్ నగర అభివృద్ధి, సుందరికరణకు అందరం సమిష్టి కృషితో ముందుకు పోవాలన్నారు. నగరంలో జనాభా పెరుగుతున్న క్రమంలో ప్రజలు నిత్యం ట్రాఫిక్ సమస్యను ఎదురుకుంటున్నారని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఫుట్ పాత్ కబ్జాలు, సిగ్నల్ పాయింట్స్, వన్ వే రోడ్, పార్కింగ్ విషయాలలో కఠిన నిర్ణయాలు తీసుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా చూసుకోవాలన్నారు. ఇందూర్ జిల్లాలో డ్రగ్స్ , గంజాయి మహమ్మారి విచ్చలవిడిగా సరఫరా జరుగుతుందని వందల మంది యువత తమ బంగారు భవిష్యత్తు మత్తులో చిత్తూ చేసుకుంటున్నరని అన్నారు. గంజాయి , డ్రగ్స్ మారకద్రవ్యలు సరఫరా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని ఉక్కుపాదం మోపాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల, కళాశాల క్యాంపస్ లో మాదకద్రవ్యలపై విద్యార్థులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని విజ్ఞప్తి చేసారు.నగరంలో గ్యాంగ్ వార్ లతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న అల్లరి మూకలను ఉపేక్షించేది లేదు అన్నారు లా అండ్ ఆర్డర్ అదుపు చేయడంలో పోలీస్ శాఖ కఠినంగా వ్యవహారించాలన్నారు. అర్ధరాత్రి వరకు విచ్చలవిడిగా దుకాణాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటు గత కొద్ది రోజుల నుండి నిర్ణీత సమయానికి మూసివేయడంలో విజయం సాధించిన పోలీస్ శాఖను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకటి రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే

- ఖమ్మం ఏఎంసీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు



**ఖమ్మం, మే 31(నినాదం న్యూస్):** సమాజంలో ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే ఉంటుంది అని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరంలో గల కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో గల ఏసీ హాల్ లో ఖమ్మం నటరాజ నృత్యానికేతన్ వార్షికోత్సవ వేడుకలో భాగంగా వేసవి కాలం శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం కన్యక పరమేశ్వరి దేవాలయం చైర్మన్ మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు. నాట్యం అనేది శరీర కదలికలను వ్యక్త పరిచే ఒక కళారూపం అని తెలిపారు. ఇది సంగీతం లయ, కదలికల ద్వారా ఒక కథను చెబుతుంది అని తెలిపారు. ఒక భావాన్ని సృష్టిస్తుంది. నాట్యం వివిధ రకాలైన నృత్యాలు, నృత్తాలు, నాట్యాలను కలిగి ఉంటుంది అని తెలిపారు. ఇవి సాంప్రదాయం, సంస్కృతి, వ్యక్తి గత శైలి ద్వారా వర్గీకరించ బడతాయి అని, నాట్యం రకాలు నృత్యం శరీర కదలికలు ద్వారా భావాలను వ్యక్తీకరించడం, ఇది లయ బద్ధమైన సంగీతం కదలికల ద్వారా భావాలను వ్యక్తం చేస్తుంది అని తెలిపారు. నృత్యం అంటే లయ బద్ధమైన కదలికను కలిగి ఉండటం ఇది నృత్యం కంటే ఎక్కువ సాంకేతికతను కలిగి ఉంటుంది అని చెప్పారు. నాట్యం, నాటకం కథను చెప్పడానికి శరీర కదలికలను ఉపయోగించడం ఇది ఒక నిర్దిష్టమైన కథను చెప్పడానికి భావాన్ని సృష్టించడానికి కదలికలను ఉపయోగిస్తుంది అని హనుమంతరావు వివరించారు. డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదాబాబు మాట్లాడుతూ భారతీయ నాట్యం ఇది దక్షిణ భారతదేశానికి చెందిన శాస్త్రీయ నృత్యం అని తెలిపారు. ఇది సంస్కృతి మతం మోటాలజీ ను ప్రతి బింబిస్తుంది అని చెప్పారు. కూచిపూడి ఇది తెలుగు జాతికి చెందిన శాస్త్రీయ నృత్యం అని తెలిపారు. ఇది లయబద్ధమైన కదలికలు భంగిమల ద్వారా భాషాలను వ్యక్తి కరిచడానికి ఉపయోగించ బడుతుంది అని తెలిపారు. అనంతరం అతిథులచే నాట్యం కళా శిక్షణ పొందిన చిన్నారులకు మెమోంటో, షీల్డ్, సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపకులు గురువు ఎస్ మాధవరావు, సీనియర్ జర్నలిస్ట్ మాధవరావు యెగినాటి, ప్రముఖ వైద్యులు శోభా దేవి, అస్టిసెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనకవల్లి, కాంగ్రెస్ జిల్లా నాయకులు రెంటాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన భరత నాట్యం, కటక్, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## ఎస్ఎస్ఆర్ కాలేజీకి యుజిసి స్వయం ప్రతిపత్తి హోదా

- వివరాలు వెల్లడించిన కళాశాల చైర్మన్ మారయ్యగౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, మే 31(నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ప్రైవేటు డిగ్రీ కళాశాలకు యుజిసి స్వయం ప్రతిపత్తి హోదాను కల్పించిందని ఆ కళాశాల చైర్మన్ మారయ్యగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను తెలిపారు. గత 33 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో మొట్టమొదటి సారిగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో ఏకైక ప్రైవేట్ కళాశాల అయిన ఎస్ఎస్ఆర్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా దక్కడం సంతోషకరమని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో కేవలం ఒకే ఒక్క ప్రభుత్వ కళాశాల ఉన్న సమయంలో విద్యార్థులకు డిగ్రీ కళాశాల లేని లోటు తమ కళాశాల తీర్చిందన్నారు. ఈ కళాశాలను ఏర్పాటుచేసిన నుంచి ఇప్పటివరకు వేల మంది యువతీయువకులకు వివిధ రంగాల్లో ఉద్యోగావకాశాలు కల్పించి విద్యను అందించగలిగామన్నారు. తాను చేసిన క్రుషి వల్ల 5నెలల క్రితం తమ కళాశాలకు న్యాక్ వచ్చిందన్నరు. అయిదేళ్ల ప్రణాళికను పరిగణనలోకి తీసుకుని యుజిసి ఆధ్వర్యంలో తమ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదాను కల్పించారని తెలిపారు. స్వయంప్రతిపత్తిలో కళాశాలకు స్వంత పాఠ్యప్రణాళిక రూపొందించుకోవడం, కొత్త కోర్సులను ప్రవేశపెట్టుకోవడం, ఆధునిక విద్యావసరాలు, పరిశ్రమ అవసరలను ప్రతిబింబించేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దడం, స్వయంగా కళాశాల నిర్వహణ, మూల్యాంకణ విధానాలను స్వేచ్ఛగా అమలుచేసే అవకాశం కలుగుతుందన్నారు. స్వయం ప్రతిపత్తి హోదా తమ గత 33 సంవత్సరాల నిరంతర క్రుషికి గౌరవ సూచకంగా భావిస్తున్నామని అన్నారు. ఈ అవకాశం రావడంతో విద్యార్థుల్లో మెరుగైన నైపుణ్యత కల్పించడం జరుగుతుందన్నారు. ఈ హోదా తమ కళాశాల విద్యార్థుల విద్యా ప్రదర్శన, అధిక న్యాక్ రేటింగ్, పరిపాలన,అధ్యాపక అభివృద్ధిలో నిరూపితమైన ట్రాక్ రికార్డు ఆధారంగా లభించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కళాశాల డైరెక్టర్ ఆశ్రిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మడుపు జనార్దన్‌కు ఈ సెట్‌లో 132 ర్యాంకు



**నిజామాబాద్ ప్రతినిధి, మే 31 (నినాదం న్యూస్) :** నవీపేట్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి టీజీ ఈసెట్ మడుపు జనార్దన్ అనే విద్యార్థి 132 రాష్ట్ర ర్యాంక్ సాధించారని పాలిటెక్ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సెట్ లో ము దుపు జనార్ధన్ మంచిర్యాంకు సాధించడానికి తల్లిదండ్రులు మడుపు సదానంద్ చారి , స్వప్న ఆనందం వ్యక్తం చేశారు.

## జర్నలిస్తుల సమస్యలపై పోరాడేదే టీడబ్ల్యూజేఎఫ్

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్రా ప్రధాన కార్యదర్శి బస్వపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ




**వనపర్తి ప్రతినిధి, మే 31(నినాదం న్యూస్):** జర్నలిస్టుల సమస్యలపై పోరాడేది టీడ బ్ల్యూజేఎఫ్ సంఘం ఒకటేనని టీడబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బస్వ పున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణలు అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వారు ముఖ్య అథితులుగా విచ్చేసి సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రధాన సమస్యలైన వైద్యం, అక్రిడేషన్ కార్డులు, ఇండ్లు తదితర సమస్యలపై సంఘం తీవ్ర స్థాయిలో కృషి చేస్తుందని వారు అన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులందరు కూడా అక్రిడిటేషన్ కార్డుల కంటే సంస్థ ఇచ్చిన ఐడి కార్డులు ప్రధానమని,ఈ విషయాన్ని ప్రతి జర్నలిస్టు గమనించాలని వారు అన్నారు. జూన్ 10న జిల్లా మహాసభలు నిర్వహించనున్న సందర్భంగా ప్రతి జర్నలిస్టు కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేసి మహాసభలకు సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వి.అశోక్ కుమార్, పరిపూర్ణం, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి పెద్దగారి స్వామి, శ్రీనివాస్ గౌడ్, రాము, వెంకట్, జిల్లాలోని టీడబ్ల్యూజేఎఫ్ సంఘ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభల నిర్వహణకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు శ్రీనివాస్ గౌడ్ రాముతో ఐదు మంది కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## జర్నలిస్టుల చరిత్రలో టీజేఎఫ్‌ది సువర్ణ అధ్యాయం

- జర్నలిస్టుల సంక్షేమనికి నాంది పలికింది టీజేఎఫ్
- టీజేఎఫ్ జిల్లా కోశాధికారి తోట కిరణ్




**సత్తుపల్లి, మే31 (నినాదం న్యూస్):** జర్నలిస్టుల చరిత్రలో టీజెఫ్‌ది లిఖించిన అధ్యాయమని, జర్నలిస్టుల సక్షేమనికి నాంది పలికింది టి జె ఎఫ్ మాత్రమే అని టి యు డబ్ల్యూ జె - టీజెఫ్ జిల్లా కోశాధికారి తోట కిరణ్ అన్నారు. శనివారం హైదరాబాద్ జలవిహార్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 25 వసంతాల వేడుక (రజతోత్సవ)కు హాజరయ్యేందుకు సత్తుపల్లి నుండి జర్నలిస్టుల బృందం బయలుదేరింది. ఈ సందర్భంగా తోట కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల చరిత్రలో టీజెఫ్ ది లిఖించిన అధ్యాయం అని అన్నారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉన్నతమైనది...కానీ ఏ ప్రభుత్వం వారి సంక్షేమాన్ని పట్టించుకోలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మీడియా అకాడమీ చైర్మన్ గా అల్లం నారాయణ బాధ్యతలు చేపట్టిన తరువాతే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా రూ. 100 కోట్లతో జర్నలిస్ట్ ల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘానికి మాత్రమే దక్కుతుందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తూ, వారి హక్కులను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తూ సరికొత్త కార్యాచరణతో జర్నలిస్ట్ ల సంక్షేమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని అక్రిడిటేషన్ కార్డ్ లు మంజూరు చేయడంతో పాటు విలువలతో కూడిన జర్నలిజం కోసం శిక్షణ తరగతులు నిర్వహించిన ఘనత కూడా మన ట్రేడ్ యూనియన్ కే దక్కిందని తెలిపారు.

**పోరాటం...సమస్యల సాధన..**

అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం నేడు రాష్ట్ర నాయకత్వం దిశ నిర్దేశం చేయనుంది..పోరాటాల తోనే పురుడు పోసుకుని తెలంగాణ కోసమే... తెలంగాణ జర్నలిస్టు అనే నినాదంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో విద్యార్థి, ఉద్యోగ సంఘాలను కలుపుకొని గలమెత్తిన చరిత్ర మనది. గ్రామీణ జర్నలిస్టులకు ఎదురవుతున్న సమస్యలు, శ్రమించేవారికి న్యాయమైన గుర్తింపు, ప్రభుత్వ పథకాల అమలు, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై ప్రభుత్వానికి నివేదిక అందజేయనుంది. ఈ మహత్తర కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ 5 మండలాల నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఈ మహాసభలో పాల్గొనడం గర్వకారణంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి , మే 31 (నినాదం న్యూస్):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇందల్వాయి మండలం గన్నారం గ్రామానికి చెందిన అంకం రాజమణి స్పైనల్ స్టెనోసిస్ తీవ్ర సమస్య వల్ల హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. వైద్యానికి అయ్యే ఖర్చు వారి వద్ద లేకపోవడంతో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డిని కలవడంతో నిరుపేదలు కావడంతో వైద్యం చేయించుకొనుటకు డబ్బులు లేకపోవడంతో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఐదు లక్షల ఎల్ఓసిని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## రేషన్‌బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

- ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లును తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, మే31(నినాదం న్యూస్):** రేషన్‌బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం అదనపు కలెక్టర్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎం.ఎల్.ఎస్. పాయింట్ల నుంచి రేషన్ షాపులకు, విద్యా సంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు, గురుకులాలకు సకాలంలో బియ్యం సరఫరా పూర్తి చేయాలని, రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

• ఎంపీడీవోకు వినతిపత్రం అందించిన మాజీ సర్పంచ్‌లు



**కోదాడ(అనంతగిరి), మే 31 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలవ్యాప్తంగా గతంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని మాజీ సర్పంచులు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో రామచంద్రరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవిలో ఉన్నప్పుడు చేపట్టిన పనులకు సంబంధించిన మండలం మొత్తం మూడు కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ ఉండడంతో చేసిన అప్పులకు వడ్డీ చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం పూర్తిస్థాయిలో చెల్లించకపోవడంతో అవస్థలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పదవికాలం ముగిసి ఏడాదిన్నరైనా పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దారుణమని వాపోయారు. మండల వ్యాప్తంగా 19 గ్రామపంచాయతీలు ఉండగా సుమారు రూ. మూడు కోట్ల వరకు బిల్లులు పెండింగులో ఉన్నాయన్నారు వీటిని తక్షణమే చెల్లించి ఆదుకోవాలని మాజీ సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు.

## పాముకాటుకు గిరిజన మహిళ మృతి



**మహాముత్తారం మే 31 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కోనంపేటలో శుక్రవారం రాత్రి పాముకాటుకు గురై మడవి సారక్క (45) అనే గిరిజన మహిళ మృతి చెందింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం పశువులను కడుతుండగా ప్రమాదవశత్తు పాము కాటేసింది. పాము కాటును సారక్క గమనించలేదు. సాయంత్రం భోజన సమయంలో నోట్ నుంచి నురుగులు రావడంతో చికిత్స కోసం భూపాలపల్లి ఆస్పత్రి తరలించారు. అప్పటికే సారక్క మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. మృతురాలికి భర్త సమ్మయ్య ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టు

• ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు విరమించుకోవాలి

• డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ డిమాండ్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాల్పల్లి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చిలువేరు అశోక్ , అయిత తిరుపతి లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే, మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. వేసవి కాలమంతా ఉపాధ్యాయులకు, అధికారులకు శిక్షణ, బడిబాట పేరుమీద అనేక కార్యక్రమాలు చేపడుతూనే మరొక వైపు పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ప్రాథమిక పాఠశాలపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు డిమాండ్ చేస్తున్నప్పటికీ, అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదని అన్నారు. సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, పదిమంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు అదేవిధంగా 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనడం పూర్తిగా అశాస్త్రీయం అసంబద్ధం అన్నారు. ఒకటి నుంచి 5వ తరగతులకు 18 సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన సరైన రీతిలో చేయగలుగుతారని ప్రశ్నించారు. ఈ చర్యలన్నీ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుకు అప్పగించే విధానాలే తప్ప మరొకటి కాదాన్నారు. అదే ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండటం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు వైపు మొగ్గు చూపించడం జరుగుతున్నదన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి తరగతికి ఒక గది ఉండేలాగా చూస్తూ వీటికి విరుద్ధంగా విడుదల చేసినటువంటి ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని లేకపోతే ఉద్యమ కార్యక్రమం చేపడతామని తెలియజేయడం జరిగింది. ప్రాథమిక పాఠశాలకు ఈ నియమం వర్తింపజేస్తే ప్రాథమిక విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందన్నారు. ఉన్నత పాఠశాలలో కూడా సెక్షన్ ల వారిగా ఉపాధ్యాయుల సంఖ్య నిర్ణయించాలని, భాషా ఉపాధ్యాయులను కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా సెక్షన్ ల ప్రకారం చూడాలన్నారు. ఈ చర్యలతో పాటుగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి, విద్యారంగానికి బడ్జెట్ పెంచి అవసరమైన మేరకు ఉపాధ్యాయుల నియామకం, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఏకరూప దుస్తులు మొదటిజత అందజేత



**కోదాడ (అనంతగిరి), మే 31 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని సర్కార్ నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ఏకరూప దుస్తులు మొదటి జతను మండల సమైక్య ఆఫీస్ నందు శనివారం .. ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావుకు ఏపి ఎం లక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రామచంద్రరావు, ఎస్ ఎస్ జి మహిళా టైలర్స్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సత్కారం



**భూపాలపల్లి, మే 31 (నినాదం న్యూస్):** పోలీస్ శాఖలో 36 ఏళ్లుగా సేవలందించి శనివారం పదవీ విరమణ పొందిన ఇద్దరు ఏఎస్సైలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఘనంగా సత్కరించి, గృహపకరణాలు అందజేశారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పల్నాటి సాంబయ్య, ఘనపురం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న పోరిక రతన్ సింగ్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సుమారు 36 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగులుతమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి ఏ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం, శ్రీకాంత్, కిరణ్, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, విశ్రాంత ఏఎస్సైల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

• కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్లగొండ ప్రతినిధి మే 31( నినాదం న్యూస్):** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కోరారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని, ఇందుకుగాను అవసరమైతే రైన్ ప్రూఫ్ టెంటు వేయించాలని చెప్పారు .వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలను ప్రదర్శించాలని, అదే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలను అందించే వైద్య ఆరోగ్య, ఫైర్ ,ఆర్అండ్ బి తదితర శాఖలు వారి శాఖల ద్వారా ముఖ్యమైన సేవలు ప్రజలకు తెలిసే విధంగా ప్రదర్శించాలని అన్నారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని డీఈఓ ను ఆదేశించగా, వేడుకలకు వచ్చే వారందరికి కుర్చీలు, తాగునీరు ,టెంట్లు,ఇతర ఏర్పాట్లు చేయాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, వేడుకల నిర్వహణలో భాగంగా పోలీస్ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకల వివరాలను, షెడ్యూల్ ను తెలియజేస్తూ ,జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని,ఉదయం 9 గంటల 45 నిమిషాలకు క్లాక్టవర్ సెంటర్ లోఉన్న అమరవీరుల స్థూపం వద్ద మంత్రితో పాటు ,జిల్లా కలెక్టర్ ,ఎస్పీలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తారని, ఉదయం 10 గంటలకు పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ పతాక ఆవిష్కరణ ,శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ సుదర్శన ఉంటుందని తెలిపారు. క్లాక్ టవర్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో డయాస్ తో పాటు, ఇరువైపుల ప్రముఖులు ప్రజలు, మీడియా, అధికారులకు సీటింగ్ ఏర్పాటు చేయాలని, వర్షం వచ్చిన తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ,పరేడ్ గ్రౌండ్లో మున్సిపల్ కమిషనర్, తసిల్దార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లు చేయాలన్నారు.

జిల్లా విద్యాశాఖ ద్వారా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్యమైన శాఖలు శకటాలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఆయా కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం ఉద్యోగులందరూ పోలీస్ పరేడ్ మైదానంలో హాజరు కావాలని చెప్పారు . విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో ఎస్ ఈ ని కోరారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# వారానికోసారి ఏడిఏ రాక..!

• రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేది ఎవరు..?

• వ్యవసాయ సీజన్ ప్రారంభమైన స్పందించని అధికారులు



**వనపర్తి ప్రతినిధి, మే 31(నినాదం న్యూస్):** వనపర్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడిఏ) కార్యాలయానికి వారానికోసారి వస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఏడిఏ కు పదోన్నతి రావడంతో పెబ్బేరు మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న మున్నాకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. నెల రోజులు దాటిన రెగ్యులర్ ఏడిఏ రాలేదు. పెబ్బేరు మండల ఏవోనే మండల బాధ్యతలు నిర్వహిస్తూనే వారానికోసారి మాత్రం వనపర్తి కార్యాలయానికి వస్తున్నారు. దీంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు రైతులకు వ్యవసాయం, పంటల సాగు, ఎరువులు, పురుగుల మందులు, నీటిపారుదల, వ్యవసాయ సంబంధిత విషయాలపై సలహాలు, సూచనలు ఇస్తూ మద్దతు ఇచ్చే బాధ్యత నిర్వహిస్తారు. కొత్తగా వస్తున్న వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు పరిచయం చేయటం, వాటిని వారు ఉపయోగించడం కోసం బాధ్యతలు నిర్వహించాల్సి ఉంది. దీంతోపాటు వ్యవసాయ తాజా సమాచారం, మార్కెట్ ధరలు, ఇతర ముఖ్యమైన విషయాలు రైతులకు ఎప్పటికప్పుడు అందించాల్సిన బాధ్యత వ్యవసాయ సహాయ సంచాలకులకు ఉంది. వ్యవసాయ శాఖ రైతుల మధ్య ఒక కమ్యూనికేషన్ ఛానల్ గా ఏడిఏ వ్యవహరిస్తారు. కానీ ఇదంతా చూడాల్సిన పూర్తిస్థాయి ఏడిఏ లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ముందస్తు వర్షాలతో వ్యవసాయ సీజన్ ప్రారంభమైన వారికి సలహాలు, సూచనలు ఇచ్చే అధికారులు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. ఇప్పటికైనా రైతులకు అందుబాటులోకి వచ్చి వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు, సూచనలు ఇచ్చి రైతులకు వెన్నుదన్నుగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**మహాముత్తారం మే 31 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం లో శ్రీ హేమసాత్ మహారాజ్ ఆలయ ఆవరణలో శ్రీశ్రీశ్రీ బూనీల సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణనికి శనివారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. శ్రీ హేమసాత్ మహారాజ్ ఆలయ వంశపారంపర్య పూజారులు శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవ సాంప్రదాయ శాశ్వతంతో బ్రహ్మశ్రీ సముద్రంలో రామాచార్యులు సముద్రాల రమేష్ ఆచార్యులు సముద్రాల కరుణాకరాచార్యులు కాటూరి వంశీకృష్ణ చార్యుల కరకమలాలచే తండావాసులు గ్రామస్తుల సమక్షంలో ఘనంగా భూమి పూజ నిర్వహించారు. బోర్లగూడెం పరిసర గ్రామాల ప్రజలు సుదీర్ఘకాలంగా వేచి చూస్తున్న ఆలయ నిర్మాణం పనులు జరగడం ఈ ప్రాంత వాసుల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం కాగా హేమాసాత్ మహారాజ్ ఆలయం గోపురం పైకి నాగుపాము భక్తులకు దర్శనమిచ్చింది. నాగేంద్రుడు వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేస్తున్న స్థలంలో ఆలయం పై నుండి పడగవిప్పి చూస్తూ ఉండిపోయింది. హోమం పూర్తయి శిలాన్యాస పూజ జరిగిన తరువాత నాగుపాము మహారాజ్ గర్భగుడిలోకి వెళ్లి అదృశ్యమైంది . ఈ సంఘటన భక్తులలో మరింత విశ్వాసాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అజ్మీర పూల్ సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు లావుడ్య రామ్ సింగ్ నాయక్, మాలోత్ నవరామ్ నాయక్, కోశాధికారి భూక్య రాంలాల్ నాయక్, బాలాజీ భజన మండలి అధ్యక్షుడు భూక్య బాలు నాయక్ , ప్రచార కార్యదర్శి లావుడ్య రమేష్ నాయక్, అజ్మీర రాజు నాయక్ వాడియా సంతోష్ లావుడియా రవి, వెంకట్రామ్, భూక్య దేవ్ సింగ్ హట్కర్ భావుసింగ్, భూక్య సారయ్య నాయక్ హట్కర్ రఘునాయక్. భూక్య పెద్ద రామ్ సింగ్ నాయక్ అజ్మీరా ధరమ్ సింగ్ నాయక్. గ్రామస్తులు సూరెడ్డి నరసింహారెడ్డి టాకుర్ రవీందర్, అందె భాస్కర చారి తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి భూమిపూజ



**డోర్నకల్/మరిపెడ, మే 31(నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపూడి గ్రామంలో ముత్యాలమ్మ దేవాలయం వాళ్ల తాత గడ్డం అభిరెడ్డి,తండ్రి గడ్డం రంగా రెడ్డి నిర్మించిన ముత్యాలమ్మ గుడి ఇప్పుడు శిథిలావస్థకు చేరుకోగా వారి వారసులు ముత్యాలమ్మ గుడిని పునర్నిర్మానం కోసం నూతనంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గడ్డం వెంకటరెడ్డి,విద్యాసాగర్ రెడ్డి, దామోదర్ రెడ్డిలు మాట్లాడుతూ మా తాత కట్టిన గుడి శిథిలావస్థలో ఉన్న ముత్యాలమ్మ ఆలయం చూసి జీర్ణించుకోలేకపోయామని,గత సంవత్సరం లో మూడాలు ఉన్నందువలన ముత్యాలమ్మ దేవాలయానికి శంకుస్థాపన కుదరలేదు కావున,దీంతో శనివారం మూల సామ్రాట్ విగ్రహాన్ని ప్రతిష్టాపింప చేశారు.త్వరలోనే ముత్యాలమ్మ దేవాలయం పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దీంతో గ్రామ ప్రజలందరు కలసి ముత్యాలమ్మ పండగను ఘనంగా నిర్వహించుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బోడపట్ల సుధాకర్,గాయం జగదీశ్వర్,సూరబోయిన ఉప్పలయ్య, కోట వెంకటరెడ్డి,గంట్ల పాపిరెడ్డి,రేఖ శ్రీనివాస్,గడ్డం వెంకన్న పసునుంటి మల్లారెడ్డి,సోమలింగం, పెద్దపులి శ్రీను,ఉప్పి రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా నరేష్‌కుమార్



**భూపాలపల్లి, మే 31 (నినాదం న్యూస్):** పోలిసు శాఖలో 1991 సంవత్సరంలో ఎస్సైగా ఎంపికయిన అదనపు ఎస్పీ నరేష్ కుమార్, మొదట ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్,రాయకల్ , కోరుట్ల, వేములవాడ, కరీంనగర్ రూరల్ లో ఎస్సైగా విధులు నిర్వహించి, 2006 లో సీఐగా పదోన్నతి పొంది, సీఐడి వరంగల్, టేకులపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, జగిత్యాల, ఖానాపూర్ సీఐ గా విధులు నిర్వర్తిస్తూ, 2017 లో డిఎస్పీ గా పదోన్నతి పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసిపి గా విధులు నిర్వర్తిస్తూ, 2023 లో అదనపు ఎస్పిగా ప్రమోషన్ పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అదనపు డీసీపీ అడ్మిన్ గా విధులు నిర్వర్తిస్తూ, భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా బదిలీపై రావడం జరిగింది. అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్ జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ ప్రజల రక్షణ కోసం సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

## ఘనంగా గుండాలమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవాలు



**హుజూర్‌నగర్, మే 31 (నినాదం న్యూస్):** మండల కేంద్రమైన గరిడేపల్లిలో గుండాలమ్మ మిట్టలో గల గుండాలమ్మ తల్లి దేవాలయం ప్రాంతం దివ్యభక్తి వాతావరణంలో శ్రీ గుండాలమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధతో నిర్వహించారు. హైదరాబాద్‌లో జరిగే బోనాల పండుగకు దీటుగా, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని గ్రామం అంతటా ఊరేగింపుగా వెళ్లి తల్లికి నైవేద్యం సమర్పించారు.ఉదయం నుండి ఆలయంలో జరిగిన సహస్రనామార్చన, ప్రత్యేక పూజలు, హోమాలు ఆలయ శోభను మరింత పెంచాయి. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. భక్తులు దారితీరన భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపును ఆస్వాదించారు. మంగళ వాయిద్యాలు, డప్పుల మోత, ప్రభల బండ్లు, మహిళా కోలాటాలతో పెద్ద ఎత్తున ఊరేగింపు మరింత వైభవంగా కన్నుల పండుగగా గ్రామం మంగళమయం అయింది.పండుగ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిమంది భక్తులు పాల్గొని భక్తిపూర్వకంగా తల్లి ఆశీస్సులు పొందారు. కోరికలు తీర్చే ఆరాధ్య దైవంగా భక్తుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న గుండాలమ్మ తల్లి ఉత్సవాలు బోనాల జాతర గరిడేపల్లి గ్రామానికి ప్రత్యేకతను చాటుతూ, గ్రామీణ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతికగా నిలిచాయి. గ్రామంలోని శివాలయం, రామాలయం, బ్రహ్మంగారి ఆలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి దాతలు సహకరించండి



**డోర్నకల్/మరిపెడ, మే 31 (నినాదం న్యూస్):** ముదిరాజుల ఆత్మగౌరవం వారి కళ్ళలో ఆనందం నిండిన రోజు నేడు మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో గ్రామస్తులందరూ మరియు ముఖ్యంగా పెద్దమ్మ తల్లినీ కుల దైవంగా భావించే ముదిరాజ్ బిడ్డలందరూ కలసి పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు గా గుండెపుడి గ్రామంలో గుడి కట్టాలని ఎంతో ఆశతో కోరికతో సంకల్పంతో ఉన్నారు. ఒక మంచి పని చేద్దాం అంటే అన్ని ఊర్ల లాగానే గుండెపుడి గ్రామంలో కూడా కొంతమంది కట్టుదాం అంటే మరి కొంతమంది వద్దు అనేవారు ఎట్టకేలకు ఇప్పుడు అందరూ ఏకతాటిపైకి వచ్చి ముదిరాజుల కులదైవం అయినటువంటి పెద్దమ్మ తల్లి గుడి కట్టడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం ఎట్టి పరిస్థితిలోనూ కట్టాలి అని అండగా ఉంటామని ముందుకు రావడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజులు అదేవిధంగా గుండెపుడి గ్రామంలో కూడా అధిక సంఖ్యలో ఉన్నారు.ఇంత జనం కలిగి కూడా గ్రామంలో మనకంటూ ప్రత్యేక గుర్తింపు లేదు అని ఇన్ని రోజులు బాధపడ్డారు.నేడు ఆ బాధను తుడిచేసే రోజు వచ్చింది గుడికి సంబంధించి కట్టడానికి దాదాపుగా 15 లక్షల దాకా ఖర్చవుతుంది కాబట్టి దాతలు కూడా ఎవరైనా ముందుకు వచ్చి ఈ గుడికి సహాయ సహకారాలు అందించాలని ముదిరాజ్ పెద్దలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గుండెపుడి గ్రామ అన్ని పార్టీల నాయకులు మరియు ముదిరాజ్ కుల పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి పరామర్శ



**డోర్నకల్/మరిపెడ మే 31(నినాదం న్యూస్):** మోకాలి నొప్పితో కొద్ది రోజులుగా బాధపడుతు ఆపరేషన్ చేపించుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ను హైదరాబాద్ సోమాజిగూడలో వారి స్వగృహంలో డోర్నకల్ నియోజకవర్గ,మరిపెడ మండల విలేకరులు కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాలని కోరారు..ఈ పరామర్శ కార్యక్రమంలో విలేకరులు గండి విష్ణు, అనంత రాములు,మూడవత్ రవి, కారంపూరి వెంకటేశ్వర్లు,సతీష్, కపిల్,శ్రీశైలం,ఉప్పలయ,రవి నాయక్ పాల్గొన్నారు.


## క్రీడలు మానసికల్లాసానికి దోహదం

• చిట్యాలలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, మే 31 (నినాదం న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందించుటకు ఎంతగానో కృషి చేస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కు అసోసియేషన్ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం బాల్ బ్యాడ్మింటన్ కోర్టు వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాకుండా మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు. గెలిచినవారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహపూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. అంతేకాకుండా క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించేందుకు తన వంతుగా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు ఎమ్మెల్యే కొద్దిసేపు బాల్ బ్యాడ్మింటన్ క్రీడను ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మే 31 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద బి.విజయ లక్ష్మి కి రూ. 60,000/-, ఎర్రబెల్లి సుష్మ కు రూ.60,000/-ల సిఎంఆర్ఆఫ్ చెక్కు లు అందజేశారు..అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పం దించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ ఆఫ్ పేదలకు కొండంత అండగా మారిందాన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘా లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే అభ్యాస కాలేజ్ లక్ష్యం



**అల్వాల్, మే31 (నినాదం న్యూస్) :** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో అభ్యాస జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగిందని అభ్యాస కాలేజీ యాజమాన్యం పేర్కొన్నారు. అల్వాల్ రాజీవ్ సర్కిల్ లోని సిండికేట్ రైతు సేవ పరపతి సంఘం భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన అభ్యాస కాలేజీని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి మన్ననలను పొందాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలకు మరియు సింగిల్ పేరెంట్ విద్యార్థులకు కాలేజీ ఫీజులో 40 శాతం రాయితీ ఉంటుందని, అదేవిధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో శ్రీ అబ్యాస జూనియర్ కాలేజ్ ని నెలకొల్పడం జరిగిందని యాజమాన్యం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యజమాన్యం విశాల్, మహేందర్ గౌడ్, స్వామి గౌడ్, పూర్ణ గౌడ్, వినీత్, సిండికేట్ రైతు సంఘం చైర్మన్ తోట గోపాల్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, ఉదయ్ కుమార్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రయ అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ



**కుత్బుల్లాపూర్, మే31 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం వారు నిజాంపేటలోని హైటెన్షన్ రోడ్‌లోని ఆశ్రయ అనాథాశ్రమం, వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఏ డబ్ల్యు డబ్ల్యు ఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ అనాథాశ్రమంలో పిల్లలు వృద్దులకు ఎంత సహాయ సహకారాలు అందించిన తక్కువే అన్నారు. వారితో సమయం గడపడం చాలా సంతోషంగా ఉన్నదని, సమయం దొరికినప్పుడల్లా తన బృందంతో ఇక్కడికి వస్తానని అన్నారు. చలసాని భారతి , గూడూరు శ్రీలత (జనరల్ సెక్రటరీ), పద్మకాంతి (జాయింట్ సెక్రటరీ), ఈ సి సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

- బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, మే 31 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు. అందుకు శంబిపూర్ కృష్ణ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## అమానుషత్వానికి ఇదే పరాకాష్టా

**- మానవతా విలువలు ఎక్కడికి పోతున్నాయి?**



**పటాన్ చెరు మే 31 (నినాదం న్యూస్) :** పటాన్‌చెరు పట్టణం, ఇంద్రేశం వద్ద గుప్తా హిల్స్ సమీపంలో చోటుచేసు కున్న విషా దకర ఘటన మనిషి క్రూరతను మళ్ళీ ఒకసారి ప్రపంచానికి చాటింది. ఒక అభాగ్య చిన్నారిఇంకా జన్మించకముందే, పూర్తిగా అవయవాలు అభివృద్ధి చెందక ముందేరోడ్డుపై విసిరేయబడింది. కనీస మానవత్వం లేకుండా ఒక అమా యక జీవాన్ని నిర్దాక్షిణ్యంగా త్యజించిన ఈ హృదయ విదారక సంఘటన స్థానికు లను కుదిపేసింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత శిశువును పోస్టుమార్టం నిమిత్తం ఆసుప త్రికి తరలించారు. ఫోరెన్సిక్ నిపుణుల సహకారంతో విచా రణ కొనసాగు తుం డగా, ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారి అంత్యక్రియలు నిర్వహిం చబడ్డాయి, ఇది కనీస మానవతా గౌరవానికి నిలు వెత్తు నిదర్శ నం. ఇలాంటి సంఘటనలు సమాజాన్ని మేల్కొనేలా చేయాలి. ఇది వ్యక్తిగ తంగా కాక, మన మొత్తం వ్యవస్థపై మచ్చగా మిగులుతుంది. మహిళల ఆరోగ్యం, గర్భధారణ సమస్యలు, అభద్రతలు, సామాజిక ఒత్తిళ్లు ఇవన్నీ మూలకారణాలపై సమగ్ర అవగాహన అవసరం.

# పొగాకు వాడకంపై ప్రజల్లో, యువకుల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** పొగాకు వాడకం తగ్గించడం కోసం ప్రజలలో, యువకులలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, సమ సమాజ స్థాపన కోసం భవిష్యత్తు తరాల వారి బాగు కోసం పొగాకు ఉత్పత్తులు వినియోగించడం తగ్గించాలని, పొగాకు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శనివారం ప్రజాపిత బ్రహ్మ కుమారిస్ ఐశ్వర్య విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసం వద్ద ప్రపంచ పొగాకు వ్యతిరేఖ దినోత్సవంపై జరిగిన అవగహన ర్యాలీలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కూకట్పల్లి డీసీ గంగాధర్ తో కలిసి పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని, పొగాకు ఉత్పత్తులు సేవించడం వల్ల కలిగే అనారోగ్య కారణాలను ప్రజలకు తెలియచేసే లక్ష్యంతో ప్రతి ఏటా మే 31 వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేఖ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలియచేసారు. సిగరెట్లు, చుట్టలు, బీడీలు, గుట్కా, ఖైనీ, జర్దా మొదలైనవి పొగాకు ఉత్పత్తుల కిందికి వస్తాయని, ఇందులో ఉండే నికోటిన్ వదల్లేని అలవాటుగా మారి మానవులను వ్యసనపరులను చేస్తుందని, ధూమపానం ప్రభావం ఊపిరితిత్తులపై నేరుగా పడుతుందని తెలియచేసారు. అంతే గాక గుండె సంబంధిత జబ్బులు, సంతాన లేమి సమస్యలు, వివిధ క్యాన్సర్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, పొగాకు ఉత్పత్తుల వాడటం వలన కలిగే దుష్ప్రభావల గురించి ప్రజలలో చైతన్యపర్చడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి ప్రగఢ సత్యనారాయణ రావు, బ్రహ్మ కుమారిస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగంలో ఎన్నో సవాళ్లు

- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు
- పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన సీపీ



**మేడ్చల్ మల్కాజిగిరి, మే31 (నినాదం న్యూస్):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన పి వెంకట్ రాంరెడ్డి,(ఆర్ఎస్ఐ) అంబర్ పేట్, కె సుందర్ రావు (ఎస్ఐ), అహమద్ షరీఫ్, (ఏఆర్ఎస్ఐ), బి కృపారావు, అర్చ, మురళీకృష్ణ, లకు సీపీ సుధీర్ బాబు, రాచకొండ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమ శిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, సీఏఓ అకౌంట్స్ సుగుణ, సీఏఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి హెచ్. భద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో విజయవంతమైన టీజేఎఫ్ రజితోత్సవ మహాసభ



**జవహర్‌నగర్, మే31 (నినాదం న్యూస్) :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ జర్నలిస్టులు సికింద్రాబాద్ లోని జలవిహార్ సభ ప్రాంగణానికి శనివారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.సికింద్రాబాద్ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలు జలవిహార్ లో ఘనంగా జరిగాయి. తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పడి 25 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు అల్లం నారాయణ, అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ గంట చక్రపాణి, ఎమ్మెల్సీ కోదండరాం, వేద కుమార్, దేవి ప్రసాద్, రాకేష్ రెడ్డి, మారుతి సాగర్, శ్రీనివాస్, విమలక్క తో పాటు రాష్ట్ర నాయకత్వం, తెలంగాణ వ్యాప్తంగా టీజేఎఫ్ జర్నలిస్టులు పాల్గొన్నారు. తెలంగాణ అస్తిత్వం కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం 14 సంవత్సరాల పాటు ఉద్యమ కాలంలో పోరాటాలు చేసి అనేక సభలు కార్యక్రమాలు ఉద్యమాలు చేసినట్లు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదాన్ని తెలంగాణ వ్యాప్తంగా తీసుకువెళ్లి రాజకీయంగా సామాజికంగా తెలంగాణను చైతన్యవంతం చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం పదేళ్లపాటు తెలంగాణలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో పాటు కరోనా సమయంలో ఇతర ఆపత్కర సమయాలలో ఆదుకుంటూ వారిలో భరోసా కల్పించినట్లు తెలిపారు. రాబోయే రోజులలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నుంచి ఏవిన్యూస్ అమర్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున జవహర్ నగర్ నుండి సికింద్రాబాద్ జలవిహార్ సభా ప్రాంగణానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అమర్ మాట్లాడుతూ టీజేఎఫ్ మహాసభను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క జర్నలిస్టుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని సభ విజయోత్సవ స్ఫూర్తితో మనమందరం కలిసి ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.

## కుటుంబసభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి

- ఏసీపీ సుక్ దేవ్ సింగ్



**మహేశ్వరం, మే31 (నినాదం న్యూస్) :** పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆనందంగా గడపాలని హైదరాబాద్ జిల్లా సౌత్ ఈస్ట్ జోన్ సంతోష్ నగర్ ఏసిపి సుక్ దేవ్ సింగ్ అన్నారు. సీఐ నాగరాజు, డిఐ సైదయ్య, ఎస్సైలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సంతోష్ నగర్ ఏసిపి, సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న విజయ్ కుమార్ ను ఐ ఎస్ సదన్ పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బదిలీపై వెళ్తున్న శ్యాంసుందర్ కు, పదవి విరమణ డి. విజయ్ కుమార్ కు సంతోష్ నగర్ ఏసిపి ఆయనకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ నగర్ ఏసిపి మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో 1983వ సంవత్సరంలో దాసరి విజయ్ కుమార్ పోలీసు కానిస్టేబుల్ గా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి 42 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి, ఈరోజు ఆర్ఎస్సైగా పదవి విరమణ పొందడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఎస్సై డి. విజయ్ కుమార్ చివరగా హైదరాబాద్ జిల్లా సెంట్రల్ పీస్ కమిటీ అండ్ మైత్రి కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ కాజా ఘుజావుద్దీన్, మహమ్మద్ రిజ్వాన్, ఎన్ నరసింహ చారి, స్నేహితులు మిత్రులు దర్శనం అరుణ్, పీస్ కమిటీ సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, సలీం కాజా, పి .ఎల్. కృష్ణ, కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్ష సీఎం సహాయనిధి : బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**కుత్బుల్లాపూర్, మెయిన్ 31 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 128 - చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ ప్రాంతానికి చెందిన వీర వీరరాజు (59), ఆర్. బిక్షపతి (58) ల, 126 - జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ కు చెందిన వై.ఆదిలక్ష్మి (54) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని అనుచరుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు వీర వీరరాజు, ఆర్. బిక్షపతి, వై.ఆదిలక్ష్మిలకు ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి 4.35 లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసీ మంజూరు చేయిం చారు. శనివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నామని ఇంటి తలుపు తట్టిన ప్రతీ ఒక్కరిని నేనున్నానంటూ అభయాన్నిస్తూ ఆదుకునే నాయకుడు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురు చూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెపి.వెంకటేష్ గౌడ్, ప్రభాకర్ గుప్తా, బస్వరాజు, రాచకొండ మురళి, రత్నం, శ్రీశైలం యాదవ్ విశ్వనాథ్ గుప్తా, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

- కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**అల్వాల్, మే31 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ జోనల్ కమిషనర్ రవికిరణ్ ను గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ దంపతులు శనివారం జోనల్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. గౌతమ్ నగర్ డివిజన్లో పలు కాలనీలలో మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ను కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు.




## యువత స్వయం ఉపాధి రంగాల వైపు దృష్టి సారించాలి

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్ ) :** యువకులు స్వయం ఉపాధిపై దృష్టి సారించి, ఎవరికి నచ్చిన రంగాన్ని వారు ఎంచుకొని ఆర్థికంగా రాణిస్తూ, మరి కొంతమందికి ఉపాధి కల్పించేలా ఎదగాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బాడీ క్రాఫ్ట్ క్లీనిక్ సెలూన్ ను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, ప్రముఖ సినీ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యూటీ అండ్ వెల్ నెస్ సేవలు అందించేందుకు హైదరాబాద్ లో రెండవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. బ్యూటీ అండ్ వెల్ నెస్ రంగంలో ఉన్న విస్తృత ఉపాధి అవకాశాలను ఉమెన్ ఎంటర్ ప్రైనర్స్ అందిపుచ్చుకోవాలని యువతకు సూచించారు. తమ మొదటి బ్రాంచ్ బెంగలూరులో ఏర్పాటు చేశామని రెండవది హైదరాబాద్ లో ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, ఓ వెంకటేష్, తిరుపతి, నరేందర్ బల్లా, వరలక్ష్మి, భవానీ, హరి కృష్ణ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీని అరికట్టాలి

- పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలి
- ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు



**చేవెళ్ల మే 31 (నినాదం న్యూస్):** ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ చేవెళ్ల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ పాఠశాలలు ఆక్రమంగా ఫీజుల దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ పాఠశాలను నిషేధిస్తామని గొప్పలు చెప్పారని గుర్తు చేశారు. కానీ చేవెళ్లలో పుట్టగొడుగుల్లా అనుమతి లేకుండా సీబీఎస్సీ కరిక్యులమ్,ఈ టెక్నో, ఒలంపియాడ్ పేరుతో పాఠశాలలు ఏర్పాటు చేస్తున్న జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారన్నా రు. అంతేకాకుండా ప్రయివేట్ పాఠశాలలో పుస్తకాలు, షూ లు, బెల్ట్స్ మా పాఠశాలలోనే కొనాలని తల్లిదండ్రులను ఇబ్బ ందులు చేస్తున్నారన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాలు విద్యార్థులకు 25 శాతం విద్యార్థులకు ఉచిత విద్య అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల దోపిడీ అరికట్టకుంటే, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయ కుంటే.. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు. చేస్తామని హెచ్చరించారు.

## వందరోజుల ప్రత్యక్ష ప్రణాళికను విజయవంతం చేయండి

- జేఎంసి కమిషనర్ ఎన్. వసంత



**జవహర్‌నగర్, మే31 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టవలసిన వందరోజుల ప్రత్యక్ష ప్రణాళికను విజయవంతం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత పిలుపునిచ్చారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాల యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే 100 రోజుల ప్రత్యక్ష ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మున్సిపల్ సిబ్బంది తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో 100 రోజులలో రోజువారీగా చేయవలసిన పనుల గురించి, అభివృద్ధి ప్రణాళికల గురించి చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించారు. కార్పొరేషన్ పరిధిలో రానున్న వర్షాకాలం దృష్ట్యా తీసుకోవలసిన పారిశుద్ధ పనులు తీసుకోవలసిన చర్యల గురించి సానిటేషన్ పారిశుద్ధ్యం గురించి మున్సిపల్ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరము వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, కలరా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు నిర్మూలన గురించి తీసుకోవలసిన చర్యలు మున్సిపల్ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం రాజీవ్ యువ వికాసం పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మాధవాచారి, మున్సిపల్ మేనేజర్ నాగేష్ బాబు, ఆర్ వో వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంపై అవగాహన ర్యాలీ




**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):**
పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ పర్యవేక్షణలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సిబ్బంది ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను సిగరెట్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను పొగాకు ఒక జీవితమే కాకుండా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది భారత ప్రభుత్వం పొగాకును కొన్ని బహిరంగ ప్రదేశాల్లో వినియోగించడం నిషేధికరించింది. అందుకే ప్రతి సంవత్సరం పొగాకు, ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించేందుకు మే 31 తేదీన పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారు. పొగాకు వినియోగాన్ని తగ్గించుకుంటూ పోవడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమని పొగాకును వినియోగించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో అంతేకాకుండా పొగాకును వాడడం వల్ల భవిష్యత్తు తరాలకు ఎలాంటి నష్టాలు జరుగుతాయో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ అవగాహన ర్యాలీలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ సంధ్యారాణి,డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్,డాక్టర్ పరహానుద్దీన్,డాక్టర్ హిమబిందు,డాక్టర్ సంధ్య, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ,కుసుమ కుమారి, సదానందం ఆరోగ్య శాఖ సిబ్బంది నరేందర్ ,సరళ, వనజ, సావిత్రి ,సాజిదా పర్వీన్, రాధా ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ 2011-12 బ్యాచ్ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2011-12 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు . 13 సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు ఒకరిని ఒక్కరు పలకరించుకొని పులకించిపోయారు . పూర్వ జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందం వ్యక్తం చేసారు దాదాపు 40 మంది పూర్వ విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు . ఈ కార్యక్రంలో గురువులను కార్యక్రానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు గతంలో గురుశిష్యుల మధ్యలో జరిగిన ఆహ్లాదకరమైన సన్నివేశాలను గుర్తుచేసుకున్నారు చిందులు వేశారు అలాగే గురుశిష్యుల కలసి భోజనాలు చేసారు ఈ కార్యక్రమంలో గురువులు కొండల్ రెడ్డి ,రమణ రెడ్డి , సత్యం ,వెంకటేశ్వర్లు ,సునీత , సాంబయ్య , లింగయ్య , శ్రీనివాస్ , లు పాల్గొన్నారు.

## వడ్డెర బస్తీవాసులకు డ్రిల్లింగ్ మిషన్ల పంపిణీ

### -అగ్నిప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకున్న బండి సంజయ్



**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):**
కరీంనగర్ లోని వడ్డెర బస్తీ వాసులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు డ్రిల్లింగ్ మిషన్లను అందజేశారు. గతంలో అగ్ని ప్రమాదం జరిగి వడ్డెరబస్తీలోని దాదాపు 25 ఇండ్లు పూర్తిగా దగ్ధమైన సంగతి తెలిసిందే. ఇంటి సామాను, సర్టిఫికెట్లు, డబ్బులు సైతం ఆ ప్రమాదంలో బూడిదయ్యాయి. నాడు బాధితులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధిత కుటుంబాలకు తినడానికి ఇబ్బంది లేకుండా 3 నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఆ తరువాత బాధిత కుటుంబాలు మళ్లీ ఇండ్లు నిర్మించుకునేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించారు. ఈరోజు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ లాడ్స్ నిధుల నుండి 13 డ్రిల్లింగ్ మిషన్లను కొనుగోలు చేసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు, స్థానిక బీజేపీ నేతలతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ గతంలో కరీంనగర్ ప్రశాంత్ నగర్ లోని వడ్డెర బస్తీలో దగ్ధమైన గుడిసె వాసులను అన్ని విధాలా ఆదుకునేందుకు క్రుషి చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలు తాత్కాలిక షెల్టర్ల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించడంతో పాటు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజు వారి బతుకు దెరువుకు అవసరమైన 13 డ్రిల్లింగ్ మిషన్లను ఎంపీ లాడ్స్ నుండి కొనుగోలు చేసి బాధితులకు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.

## దేశ భక్తి అంటే సైనికునిగా పోరాడాలి

### -అపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న జవాన్ మహమ్మద్ ఆరిఫ్‌ను సన్మానించిన జిల్లా మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్



**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):**
అపరేషన్ సింధూర్ లొ పెద్దపల్లి కి చెందిన మహమ్మద్ ఆరిఫ్ శనివారం రోజున కరీంనగర్ కు వచ్చిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ పక్షాన చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ అభినందించి శాలువా పూల హారం వేసి సన్మానం చేసి స్వీట్ తినిపించడం జరిగింది పఠాన్ కోట్ పంజాబ్ నుండి మన శేత్రు దేశం పాకిస్థాన్ పై యూద్దం చేయడం మన దేశానకి కె కాక ఉమ్మడి జిల్లా కరీంనగర్ కు ఎంతో గర్వకారణం తాజోద్దీన్ మాట్లాడుతూ, మనం కుడా ఇంటీకి ఒక్కరం చొప్పున మన పిల్లలను దేశం కోసం పోరాడేలాగా సైన్యంలో చేర్పించాలని అన్నారు. కొందరు దేశం భక్తి నాటకం ఆడుతూ సమయం వచ్చినప్పుడు బయటికి రాక ఇంట్లోనే ఉండి మేము కుడా దేశం కోసం పోరాడుతాం అని నీతులు చెప్పడం తప్ప చేతలో గుండు సున్నా నిజమైన దేశ భక్తి అంటే సైనికునిగా పోరాడాలి అన్నారు ఈ సన్మాన కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, మొహమ్మద్ కలిమోద్దీన్, ఆరిఫ్ ఖాన్, జాహెద్, అబ్దుల్ ఖదీర్, ఎండీ అసిఫ్, షేబ్బీర్, మాజీద్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

# ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం

- అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత వ్యవస్థాపకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ డా. వి.నరేందర్ రెడ్డి




**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):**
అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల మూడవ దశ వృత్యంతర శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి మూలమని, వారు పోషించే పాత్ర చాలా విశిష్టమైనదని కరీంనగర్ జిల్లా విద్యాధికారి, శ్రీ శ్రీరాం మొండయ్య , అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత వ్యవస్థాపకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ డా. వి.నరేందర్ రెడ్డి , కోర్స్ సమన్వయకర్త అశోక్ రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహింపబడుతున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో వెలవడుతున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం అన్ని విషయాలను నేర్చుకోవడమే కాకుండా వాటిని విశ్లేషణాత్మకంగా సమగ్రంగా అమలుపరిచి విద్యార్థుల సర్వతోముఖివృద్ధికై కృషి చేయాలని వారు చెప్పారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల అభివృద్ధికై అనేక నిధులను కేటాయిస్తూ పాఠశాలలో ఈ అవకాశాన్ని మనమందరం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యంత్రాంగం. ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎటువంటి లోటు లేకుండా గత మూడు దఫాలలో ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు అన్ని రకాలుగా తోడ్పాటు అందించడంతో పాటు కరీంనగర్ జిల్లా పరిపాలన అధికారి పామెల సత్పతి ప్రోత్సాహంతో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చాలా జయప్రదంగా నిర్వహించుకోవడం హర్షించ దగ్గ విషయమని చెప్పారు.ప్రతి ఉపాధ్యాయుడు సమాజంలో వెలవడుతున్న మార్పులకు అనుగుణంగా విషయాలు నేర్చుకొని వాటిని చక్కగా అమలు పరచడమే కాకుండా వాటిలోని విషయాలను విద్యార్థులకు తుచ తప్పకుండా సముచితంగా తెలపాలని సూచించారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ పామెల సత్పతి సారథ్యంలో నెలరోజులుగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు అన్ని రకాలుగా వసతులు కల్పిస్తూ మూడు దశల్లో విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు.ఉపాధ్యాయులు సమాజంలో అనేక మార్పులు తీసుకు రావడానికి కృషి చేస్తున్నారని నేటి పోటీ ప్రపంచంలో వారి యొక్క పాత్ర ఎనలేనిదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ ప్రతి ఒక్కరూ మార్పులు గ్రహించి చక్కటి ప్రణాళికలతో విజయ పథాన పయనించాలని కోరారు.ఉపాధ్యాయలను మాత్రమే విద్యార్థులు ఆదర్శంగా తీసుకుంటా రని ఉపాధ్యాయులందరూ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ నవసమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంజ రెడ్డి, భగవంత రావు , ఆంజనేయులు , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలి పెట్టు

- ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు విరమించుకోవాలి
- డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):**
ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, చకినాల రాంమోహన్‌లు ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే, మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. వేసవి కాలమంతా ఉపాధ్యాయులకు,అధికారులకు శిక్షణ బడిబాట పేరు మీద అనేక కార్యక్రమాలు చేపడుతూనే మరొకవైపు పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు డిమాండ్ చేస్తున్నప్పటికీ, అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదని అన్నారు. సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, పదిమంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు అదేవిధంగా 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనడం పూర్తిగా అశాస్త్రీయం అసంబద్ధం అన్నారు. ఒకటి నుంచి 5వ తరగతులకు 18 సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన సరైన రీతిలో చేయగలుగుతారని ప్రశ్నించారు.ఈ చర్యలన్నీ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుకు అప్పగించే విధానాలే తప్ప మరొకటి కాదాన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి తరగతికి ఒక గది ఉండేలాగా చూస్తూ వీటికి విరుద్ధంగా విడుదల చేసినటువంటి ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని లేకపోతే ఉద్యమం చేపడతామని తెలియజేయడం జరిగింది.అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి,విద్యారంగానికి బడ్జెట్ పెంచి అవసరమైన మేరకు ఉపాధ్యాయుల నియామకం,మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్) :**
దశాబ్ద కాలంగా ఎంతో మంది పేద ప్రజలు నిలువ నీడ లేక ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని ఎదురుచూసి అలసిపోయిన తరుణంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సొంతింటి కలను నిజం చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం సంతోషంగా ఉందని చెల్పూరు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరేళ్ల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలంలోని చెల్పూరు గ్రామంలో 54 మంది లబ్ధిదారులకు ఇండ్ల అనుమతి పత్రాలను అధికారులతో కలిసి ఆయన అందించారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందించడం జరిగింది తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూసిన ఒక్క ఇల్లు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా సొంత ఇంటి కల నెరవేరుతుందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. మా కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు వారు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జయేందర్ మాజీ సర్పంచ్ డైరీలో మహేందర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ సమ్మెట సంపత్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్ను అశోక్ పార్టీ మహిళా అధ్యక్షులు పుల్ల రాధ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల అరవింద్ శనిగరం తరుణ్ అజ్జు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన స్వర్ణామృత ప్రాశన మొదటి విడత ఔషధం పంపిణీ





**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్) :**
త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో సమాజసేవలో భాగంగా వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో తేది 31-05-2025 శనివారం రోజున స్వర్ణామృత ప్రాశన కార్యక్రమం నిర్వహించి, మొదటి విడత ఔషధం 6 నెలల వయసు నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న 260 పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఉదయం 7-00 గంటలకు నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం జమ్మికుంట లో స్వర్ణామృత ప్రాశన ఔషధం ను ఉచితంగా పంపిణీ చేస్తాం. ఈ ఔషధం ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తిని, జీర్ణక్రియను, మేధస్సును, జ్ఞాపక శక్తిని, మాటలు సరిగా రావడానికి తోడ్పడు తుంది, కోపాన్ని తగ్గిస్తుంది, కావున జమ్మికుంట చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్న చిన్న పిల్లల తల్లితండ్రులకు ఈ సదవకాశాన్ని వినియోగించగలరని జమ్మికుంట వికాస తరంగిణి శాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు గౌతంరావు గారు, ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, డింగరి హరికృష్ణమాచార్యులు, పుల్లూరి ప్రభాకరరావు, బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, రిటైర్డ్ రెడ్డి శంకర్ రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, అంతం రాజిరెడ్డి, పుల్లూరు శ్రీనివాస్, వెంకన్న, రవీందర్, ముస్కే వీరరాజు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**వెల్గటూర్,మే31:(నినాదం న్యూస్):**
ఎన్నో ఏళ్ల నుండి పరిష్కారం కానీ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జూన్ 3 నుంచి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆర్ శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని గ్రామాల వారిగా ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఆయా గ్రామ ప్రజలు ఏవైన భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదుస్సులలో రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించాలని, ఇట్టి విషయాన్ని మండల ప్రజలు గమనించి, సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సు వివరాలు తేదీల వారీగా.. మొక్కట్రావు పేట, శాఖాపూర్ లో జూన్ 3,4న తేదీన, కిషన్రావుపేట, సంకెన పల్లి లోజూన్5,6న,ముత్తునూర్,పైడిపల్లి లో జూన్ 9,10,నచెగ్యం, రాంనూర్, జూన్ 11,12న స్తంభం పల్లి, బీరు సాని అలాగే కప్పారావుపేట్ లో జూన్ 13,16,జగదేవ్ పేట లో జూన్ 17,18న,వెల్గటూర్ లో జూన్ 19,20న ప్రత్యేక అధికారి ఆర్డీవో సమక్షంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శేఖర్ తెలిపారు.

## "కెప్టెన్" ను కలిసిన "బోయినపల్లి"



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):**
మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు ను మాజీ ఎంపీ, ప్రణాళిక సంఘం మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ శనివారం హుజూరాబాద్ మండలం సింగాపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 27న ఎల్కతుర్తి లో జరిగిన బి ఆర్ ఎస్ రజితోత్సవ సభ విజయవంతమైన విషయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వి సతీష్ కుమార్, కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, యువ నేత ఇంద్రనీల్ ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్) :**
వీణవంక మండల కేంద్రంలో బొమ్మ సరోజన అశోక్ గౌడ్ ల కుమార్తె శిరీష వివాహం మహేష్ తో శనివారం జరగగా ఆ వివాహానికి ముఖ్య అతిథిగా హాజరైన యాఫ్ టీవీ సీఈవో పాడి ఉదయనందన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. సందర్భంగా ఉదయ్ నందన్ రెడ్డి మాట్లాడుతూ, కోటి ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న ఆ దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడి ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జెడ్పిటిసి దాసారపు ప్రభాకర్ సమ్మిరెడ్డి అమృత ప్రభాకర్ సమీన్ల చిట్టి మర్రి రవి అప్పని కొమరయ్య దాసరపు లోకేష్ చందు వంశీకృష్ణ తోట్ల రాకేష్ నాగరాజు తాళ్లపల్లి కుమారస్వామి కోరే రాకేష్ తదితరులు పాల్గొన్నారు

### ప్రతి ఒక్కరూ చట్టాలపై

## అవగాహన కలిగి ఉండాలి

### -హుజురాబాద్ సివిల్ సీనియర్ జడ్జి పి.బి కిరణ్



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):**
ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ అన్నారు. శనివారం ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి ఎస్సీ కాలనీ కూడలి లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గ్రామాలలో చిన్న చిన్న గొడవలు, తగాదాలు జరిగినప్పుడు పెద్ద మనుషులు సరియైన విధంగా తీర్పు చెప్పకపోవడం వలన పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ సామాన్య ప్రజానీకం తిరగవలసి వస్తుందని ఆయన అన్నారు. పంచాయతీ పెద్ద మనుషులకు నీ, నా అనే భేదము లేకుండా న్యాయము చెప్పాలన్నారు. గ్రామాలలో కుల వివక్ష ఉండకూడదన్నారు. అంటరానితనం నేరమన్నారు. ఎస్సీ కాలనీలను అభివృద్ధి చేయాలన్నారు. ఈ సందర్భంగా రాచపల్లి గ్రామంలో ఇటీవల ఎల్లమ్మ బోనాలు చేసుకున్నప్పుడు ఆలయంలోకి ఎస్సీలను రానివ్వలేదని జడ్జి దృష్టికి ఆ గ్రామ ఎస్సి ప్రజలు తీసుకువెళ్లారు. కుల వివక్షత ఎక్కువగా ఉందని మొరపెట్టుకున్నారు .స్పందించిన జడ్జి సమాజంలో కుల వ్యవక్షత ఉండకూడదని ,ఆ విధంగా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అరుణ్ ,సీనియర్ అడ్వకేట్ భాను కిరణ్ , బత్తుల తిరుపతి ,రవితేజ, ఇల్లంతకుంట ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన మైనార్టీ నాయకులు



**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్):**
గత మూడు రోజుల క్రితం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పెండెం సర్వేశం తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల ధర్మారం గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు శనివారం సర్వేశం ను శాలువాతో ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సన్మాన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం పాషా, మహమ్మద్ అక్బర్ పాషా, మహమ్మద్ ఫజలుల్ రెహమాన్, అంకుస్ లు పాల్గొన్నారు.

# బొబ్బర్లను రోజూ ఉడకబెట్టి తింటే ఇన్ని లాభాలా..



ఏదైనా పండుగలు లేదా శుభ కార్యాల సమయంలో చాలా మంది గారెలు తయారు చేసి తింటుంటారు. మొక్కజొన్న, బొబ్బర్లు, పెసలు, మినుములు వంటి వాటితో గారెలను తయారు చేస్తారు. కొన్ని ప్రాంతాలకు చెందిన వారు వీటినే వడలు అని కూడా పిలుస్తారు. ఏదైనా పండుగలు లేదా శుభ కార్యాల సమయంలో చాలా మంది గారెలు తయారు చేసి తింటుంటారు. మొక్కజొన్న, బొబ్బర్లు, పెసలు, మినుములు వంటి వాటితో గారెలను తయారు చేస్తారు. కొన్ని ప్రాంతాలకు చెందిన వారు వీటినే వడలు అని కూడా పిలుస్తారు. అయితే గారెల తయారీకి ఎంచుకునే పప్పును బట్టి గారెల రుచి మారుతుంది. ఈ క్రమంలోనే చాలా మంది బొబ్బర్లను గారెలకు ఉపయోగిస్తుంటారు. ఇవి చాలా రుచిగా ఉంటాయి. అయితే బొబ్బర్లను వాస్తవానికి ఉడకబెట్టి రోజూ తినవచ్చు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బొబ్బర్లను ఉడకబెట్టి రోజూ ఒక కప్పు మోతాదులో స్నాక్స్ రూపంలో తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇవి పలు వ్యాధులను నయం చేస్తాయని వారు అంటున్నారు.

**ప్రోటీన్లు సమృద్ధిగా..**
బొబ్బర్లలో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక నాన్ వెజ్ తినలేని వారు బొబ్బర్లను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి కండరాలకు శక్తిని అందిస్తాయి. దీంతో శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. కండరాల నిర్మాణం జరుగుతుంది. రోజూ శారీరక శ్రమ లేదా వ్యాయామం అధికంగా చేసేవారు బొబ్బర్లను తింటుంటే కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. దీంతో మళ్లీ చురుగ్గా పనిచేస్తారు. బొబ్బర్లను ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటే చాలు ఏకంగా 13 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. కనుక ప్రోటీన్లకు వీటిని చక్కని వనరుగా చెప్పవచ్చు.

**జీర్ణ సమస్యలకు..**
బొబ్బర్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి వంటి సమస్యలు తగ్గేలా చేస్తుంది. బొబ్బర్లను ఆహారంలో భాగం చేసుకుంటే వాటిలో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు నియంత్రణలో ఉండేలా చేస్తుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బొబ్బర్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. బొబ్బర్లలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయేలా చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**షుగర్ ఉన్నవారికి..**
బొబ్బర్ల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. కనుక వీటిని తిన్న వెంటనే షుగర్ లెవల్స్ పెరగవు. అందువల్ల మధుమేహం ఉన్నవారు సైతం బొబ్బర్లను నిరభ్యంతరంగా తినవచ్చు. పైగా వీటిలో ఉండే ఫైబర్ షుగర్‌ను తగ్గిస్తుంది. డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతుంది. బొబ్బర్లలో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది గర్భిణీలకు ఎంతో మేలు చేసే పోషక పదార్థం. దీంతో శిశువు ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పుట్టుక లోపాలు రాకుండా నివారించవచ్చు. శిశువుల్లో రక్తహీనత వంటి సమస్యలు రాకుండా చూస్తుంది.

# నువ్వుల లడ్డూను తింటే ప్రయోజనాలెన్నో..

**సాయంత్రం అయిందంటే చాలు, చాలా మంది అనేక రకాల తినుబండారాలు లేదా నూనె పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్ వంటివి తినేందుకు ఎక్కువ ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే అలాంటివి తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. సాయంత్రం అయిందంటే చాలు, చాలా మంది అనేక రకాల తినుబండారాలు లేదా నూనె పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్ వంటివి తినేందుకు ఎక్కువ ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే అలాంటివి తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అందువల్ల మనం తినే స్నాక్స్ కూడా ఆరోగ్యవంతమైనవి అయి ఉండాలి. పూర్వ కాలంలో మన వాళ్లు అనేక రకాల తినుబండారాలను చేసి తినేవారు. వాటిల్లో నువ్వుల లడ్డూలు కూడా ఒకటి.**

వీటినే నువ్వుల ఉండలు అని కూడా అంటారు. ఆధునీకరణ పుణ్యమా అని ఇలాంటి తినుబండారాలను చాలా మంది తినడం మానేశారు. కానీ ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందించడమే కాదు, శక్తిని, పోషణను కూడా ఇస్తాయి. ఈ క్రమంలోనే రోజుకు ఒక నువ్వుల లడ్డూను తప్పనిసరిగా తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.



**పోషకాలకు నిలయం..**
నువ్వుల లడ్డూలను పోషకాలకు గనిగా చెబుతారు. ఈ లడ్డూలలో క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవే కాకుండా ప్రోటీన్లు, ఫైబర్, విటమిన్లు బి1, బి3, బి6, ఫోలేట్ సైతం ఈ లడ్డూల్లో అధికంగా ఉంటాయి. నువ్వుల లడ్డూల్లో వాడే ప్రధాన పదార్థాల్లో ఒకటి బెల్లం. ఇది సహజసిద్ధమైన తీపి పదార్థంగా పనిచేస్తుంది. ఇందులో ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, కొన్ని రకాల బి విటమిన్లు ఉంటాయి. బెల్లాన్ని చాలా మంది చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తారు. అందువల్ల బెల్లంతో తయారు చేసిన నువ్వుల లడ్డూలను తింటే అనేక పోషకాలను పొందవచ్చు. ఇవి మనకు రోగాలు రాకుండా చూస్తాయి. శక్తిని అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. కఫం కరిగిపోతుంది.

**శక్తికి, ఎముకల దృఢత్వానికి..**
నువ్వుల్లో ఉండే బెల్లం కారణంగా ఇందులో ఉండే సహజసిద్ధమైన చక్కెరలు మన శరీరానికి తక్షణమే శక్తిని అందిస్తాయి. నువ్వుల లడ్డూను ఒకటి తింటే చాలు అలసిన శరీరం తక్షణమే శక్తిని పొందుతుంది. శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు ఒక్క లడ్డూను తింటే త్వరగా శక్తి లభిస్తుంది. కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. మళ్లీ పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. అలాగే నీరసం, అలసట తగ్గిపోతాయి. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నువ్వులలో క్యాల్షియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు ఉన్నవారు రోజుకు ఒక నువ్వుల లడ్డూను తింటే త్వరగా కోలుకుంటారు. ఎముకలు త్వరగా అతుక్కుంటాయి.

# పనీర్‌ను తింటున్నారు సరే..

**దాంతో కలిగే లాభాలు ఏమిటో తెలిస్తే ఆశ్చర్యపోతారు. బయటికి వెళ్లినప్పుడు చాలా మంది తినే ఆహారాల్లో పనీర్ కూడా ఒకటి. పనీర్‌తో అనేక రకాల వంటకాలను తయారు చేస్తారు. ఎక్కువగా మసాలా, రైస్ వంటకాలను పనీర్‌తో తయారు చేస్తారు. అయితే పనీర్‌ను మనం ఇంట్లోనూ పలు రకాలుగా వండుకోవచ్చు. ఇక పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం పనీర్ మనకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది.**

దీన్ని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలను పనీర్ అందిస్తుంది. పనీర్‌ను తీసుకుంటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. మాంసాహారం తినలేని వారు పనీర్‌ను తింటే ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు. 100 గ్రాముల పనీర్ ద్వారా ఏకంగా 20 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు.

**బరువు తగ్గేందుకు..**
ప్రోటీన్లు మన శరీరానికి శక్తిని అందిస్తాయి. కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు పనీర్ ను ఆహారంలో భాగం చేసుకుంటే కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతారు. కండరాలు నిర్మాణం అవుతాయి కనుక చక్కని దేహాకృతిని పొందుతారు. పనీర్‌ను తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పనీర్‌లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. 100 గ్రాముల పనీర్‌ను తింటే సుమారుగా 700 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం పొందవచ్చు. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కునేలా చేస్తుంది. అలాగే దంతాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

**డయాబెటిస్ నియంత్రణకు..**
పనీర్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకల్లో సాంద్రతను పెంచుతుంది. దీంతో ఎముకలు పటిష్టంగా మారుతాయి. పనీర్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. అధిక బరువు ఉన్నవారు పనీర్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పనీర్‌ను తింటుంటే షుగర్ లెవల్స్ సైతం అదుపులో ఉంటాయి.



డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. పనీర్ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే షుగర్ లెవల్స్ అంత త్వరగా పెరగవు. పైగా ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు షుగర్ లెవల్స్‌ను తగ్గేలా చేస్తాయి. దీంతో డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.

**విటమిన్ బి12 పుష్కలంగా..**
పనీర్‌లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా జింక్, విటమిన్లు ఎ, డి, బి12 అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి బయట పడవచ్చు. పనీర్‌లో ఉండే విటమిన్ బి12 మెదడును యాక్టివ్‌గా మారుస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. వెజిటేరియన్లు చాలా మందిలో విటమిన్ బి12 లోపం ఉంటుంది. ఎందుకంటే నాన్ వెజ్ తినరు కనుక. కానీ పనీర్‌లో విటమిన్ బి12 ఉంటుంది కనుక వారిలో ఏర్పడే ఈ విటమిన్ లోపాన్ని పనీర్‌తో అధిగమించవచ్చు. పనీర్ విటమిన్ బి12 లోపాన్ని సరిచేసి రక్తం తయారయ్యేలా చేస్తుంది. మెడ, భుజాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇలా పనీర్ వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

నినాదం మార్కెట్ NINADAM MARKET

# గోల్డ్ లోన్స్‌పై కేంద్రం కీలక నిర్ణయం..

- **కొత్త మార్గదర్శకాలు ప్రతిపాదనలో ఆర్‌బీఐ!**

ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడాన్ని గోల్డ్ లోన్ అంటారు. దీనికి సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకరీతి నియమాలను రూపొందించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం అనేక సూచనలు ఇచ్చింది. ఇది సామాన్యులకు ప్రయోజనం చేకూరుస్తుంది. భారతదేశంలో బంగారాన్ని పెట్టుబడిగా భావిస్తారు. ఇది కష్ట సమయాల్లో ఉత్తమ మూలధనంగా ఉపయోగపడుతుంది. బహుశా ఈ నమ్మకం వల్లనే, పురాతన కాలం నుండి దేశంలో 'గోల్డ్ లోన్' లాంటి సౌకర్యం ఉంది. 'మదర్ ఇండియా' సినిమాలోని 'బిర్జు' ని మీరు గుర్తుంచుకునే ఉంటారు. అతను తన తల్లి తనఖా పెట్టిన గాజులను సుఖి లాలా నుండి విడిపించుకుంటాడు. ఎందుకంటే అతని తల్లి ఆ గాజులకు బదులుగా లాలా నుండి అప్పు తీసుకుంది. గతంలో, గ్రామాలు, పొరుగు ప్రాంతాలలో, ధనవంతులు లేదా వడ్డీ వ్యాపారులు తమ బంగారాన్ని తాకట్టుగా ఉంచి అవసరమైన వారికి నగదు ఇచ్చేవారు.



అప్పుడు ఈ బంగారం తరచుగా జప్తు చేయడం జరిగేది. తరువాత, దీని నుండి ప్రజలను రక్షించడానికి, బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు బంగారు రుణాల అందించడం ప్రారంభించాయి. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు, ఈ బంగారు రుణ సౌకర్యాన్ని ఏకరీతి నిబంధనల పరిధిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది. సామాన్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆర్‌బిఐకి అనేక సూచనలు చేసింది. భారత రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన బంగారు రుణాల కోసం ఏకరీతి నియమాల ముసాయిదాను ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం సమీక్షించింది. దీని తరువాత, కొత్త నిబంధనలను అమలు చేసే ముందు అనేక విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరింది. సామాన్యులకు బంగారు రుణం అవసరమని దృష్టిలో ఉంచుకుని, కొత్త నిబంధనలను అమలు చేస్తున్నప్పుడు, చిన్న మొత్తాలకు రుణాలు తీసుకునే వారిపై ప్రతికూల ప్రభావం చూపకూడదని ప్రభుత్వం పేర్కొంది. అంతే కాదు, వీలైతే, రూ. 2 లక్షల వరకు బంగారు రుణం తీసుకునే వ్యక్తులను ఆర్‌బిఐ ఈ కఠినమైన నిబంధనల పరిధికి దూరంగా ఉంచాలి. తద్వారా చిన్న రుణగ్రహీతలు త్వరగా, సకాలంలో బంగారు రుణాన్ని పొందవచ్చు. ఈ బంగారు రుణ నియమాలను సరిగ్గా అమలు చేయడానికి సమయం పడుతుంది. కాబట్టి, దాని సన్నాహాలు పూర్తి చేసిన తర్వాత, జనవరి 1, 2026 కి ముందు దీనిని అమలు చేయకూడదని కేంద్ర మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ సూచనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీక్షిస్తోంది. త్వరలో దానిపై నిర్ణయం తీసుకోవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం తన సూచనలపై, ఈ విషయానికి సంబంధించిన అన్ని వాటాదారులను ఆర్‌బిఐ సంప్రదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇది సామాన్య ప్రజల నుండి సూచనలను కూడా పొందుతుంది.

**కొత్త బంగారు రుణ నియమాలు ఏమిటి?**
ప్రస్తుతం దేశంలోని బ్యాంకులు, వాటి స్వంత నిబంధనల ప్రకారం బంగారు రుణాలను మంజూరు చేస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో బంగారు రుణాలకు సంబంధించి ఏకరూపత, పారదర్శకతను తీసుకురావాలని ఆర్‌బిఐ కోరుకుంటుంది. దీని కోసం కొత్త నియమాలను రూపొందించింది, అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి తాకట్టు పెట్టిన బంగారం మొత్తం విలువలో 75 శాతం వరకు ప్రజలకు రుణాలు ఇవ్వాలని ఆర్‌బిఐ కోరుతోంది. అంటే మీ బంగారం విలువ రూ. 100 అయితే, మీకు రూ. 75 మాత్రమే రుణం లభిస్తుంది.

# పేదల ఆరోగ్యాన్నికి కేంద్రం భరోసా




సాధారణంగా వృద్ధులకు ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అయితే లేవలేని వయస్సులో ఉన్న వారికి లక్షలు పెట్టి వైద్యం చేయించడం ఎందుకు? అని ఆలోచించే వారు ఉంటారు. అలాగే లక్షల్లో వైద్యానికి ఖర్చు చేయలేని నిరుపేదలు ఉంటారు. ఈ నేపథ్యంలో వృద్ధుల ఆరోగ్య భరోసాకు కేంద్రం ప్రభుత్వ ప్రధాన మంత్రి వయో వందన స్కీమ్‌ను లాంచ్ చేసింది. ఈ పథకంలో ఎలాంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయో? ఓసారి తెలుసుకుందాం. వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ సదుపాయాన్ని బలోపేతం చేయడానికి ప్రధాన ప్రయత్నంలో భాగంగా భారత ప్రభుత్వంఆయుష్మాన్ వయో వందనను ప్రారంభించింది. ఈ పథకాన్ని అక్టోబర్ 2024లో ప్రధానమంత్రి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం 70 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి భారతీయ పౌరుడికి, సామాజిక-ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా వార్షిక నగదు రహిత ఆరోగ్య బీమాను రూ.5 లక్షలకు అందిస్తుంది. వృద్ధాప్య ఆరోగ్య సంరక్షణలో అంతరాన్ని తగ్గించడానికి, వృద్ధ పౌరులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.


**అర్హత వివరాలివే**
70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అన్ని భారతీయ పౌరులు ఆయుష్మాన్ వయో వందనకు ఆటోమెటిక్‌గా అర్హత వస్తుంది. ముఖ్యంగా, ఆయుష్మాన్ భారత్ పీఎం-జేఏవై పథకం కింద ఇప్పటికే నమోదు చేసుకున్న లబ్ధిదారులు అదనంగా రూ. 5 లక్షలను టాప్-అప్ పొందుతారు. ప్రైవేట్ లేదా ఇతర ప్రభుత్వ ఆరోగ్య పథకాలను కలిగి ఉన్నవారు వారి ప్రస్తుత కవరేజ్ లేదా కొత్త పథకం మధ్య ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ పథకం కింద ముందుగా ఉన్న పరిస్థితులకు మినహాయింపులు లేవు. కవరేజ్ మొదటి రోజు నుండి ప్రారంభమవుతుంది. ఏవీవీసీలో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆంకాలజీ, నెఫ్రాలజీ, ఆర్థోపెడిక్స్ వంటి 27 స్పెషాలిటీలలో 1,961 కంటే ఎక్కువ వైద్య సదుపాయాలు పొందవచ్చు. హిమోడయాలసిస్, పెరిటోనియల్ డయాలసిస్, మొత్తం తుంటి, మోకాలి మార్పిడి వంటి మేజర్ చికిత్సలు పొందవచ్చు. అలాగే పీటీసీ ఎడయాగ్నస్టిక్ యాంజియోగ్రామ్, సింగిల్, డ్యూయల్-ఛాంబర్ పేస్మేకర్ ఇంప్లాంటేషన్ల వంటి చికిత్సలు తీసుకోవచ్చు.

**వయో వందన కార్డు కోసం నమోదు ఇలా**
- వయో వందన కార్డు కోసం రిజిస్ట్రేషన్ డిజిటల్, యూజర్ ఫ్రెండ్లీ, ఆయుష్మాన్ భారత్ యాప్ ఉపయోగించి నిమిషాల్లో పూర్తి చేయవచ్చు.
- గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఆయుష్మాన్ భారత్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- మీ మొబైల్ నంబర్, క్యాప్చా ఎంటర్ చేసి, ప్రామాణీకరణ మోడ్‌ను ఎంచుకోవాలి.
- తర్వాత ఓటీపీ ఎంటర్ చేసి కాప్చా పూర్తి చేసి లాగిన్ పై క్లిక్ చేయాలి.

## మార్కెట్లో నకిలీ 200, 500 నోట్ల రూపాయలు

- **ఆర్బీఐ కీలక ప్రకటన..!**

దేశంలో రూ.200, రూ.500 నకిలీ నోట్ల సంఖ్య వేగంగా పెరిగింది. నకిలీ రూ.500 నోట్లలో 37.3 శాతం పెరుగుదల, నకిలీ రూ.200 నోట్లలో 13.9 శాతం పెరుగుదల ఉంది. అదే సమయంలో రూ. 10, 20, 50, 100, 2000 నకిలీ నోట్లలో తగ్గుదల కనిపించింది. 2024-25లో మొత్తం 2,17,396 నకిలీ నోట్లు పట్టుబడ్డాయి. వాటిలో 4.7 శాతం మాత్రమే ఆర్బీఐ పట్టుకుంది, మిగిలిన 95.3 శాతం ఇతర బ్యాంకుల ద్వారా పట్టుబడ్డాయి. ఈ పెరుగుతున్న నకిలీ కరెన్సీ సామాన్య ప్రజలకు ముప్పుగా మారవచ్చు. అందుకే నకిలీ నోట్లను గుర్తించడం చాలా ముఖ్యం. మీరు అప్రమత్తంగా ఉండటానికి సహాయపడే నిజమైన 500, 200 రూపాయల నోట్ల 17 ముఖ్యమైన గుర్తింపులను తెలుసుకోండి.




**నిజమైన 500 రూపాయల నోటు ముఖ్య సంకేతాలు:**
అసలు రూ. 500 నోటు మహాత్మా గాంధీ సిరీస్‌కు చెందినది. అలాగే రాతి బూడిద రంగులో ఉంటుంది. దీని పరిమాణం 66 మిమీ %ఇ% 150 మిమీ. నోటు ముందు భాగంలో దేవనాగరి లిపిలో '500' అనే సంఖ్య, మహాత్మా గాంధీ చిత్రం, 'భారత్', 'ఇండియా' అనే పదాలు సూక్ష్మ అక్షరాలలో రాసి ఉంటాయి. భద్రత కోసం దీనికి రంగు మారే భద్రతా దారం ఉంది. అది వంగి ఉన్నప్పుడు ఆకుపచ్చ నుండి నీలం రంగులోకి మారుతుంది. 500 విలువైన ఎంబోస్డ్ ప్రింటింగ్, అశోక పిల్లర్ ఎంబ్లెమ్, వాటర్‌మార్క్, కలర్ చేంజింగ్ ఇంక్ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. దృష్టి లోపం ఉన్నవారి కోసం ఐదు బ్లీడ్ లైన్లు, రైజ్డ్ మార్కింగ్‌లు కూడా ఉంటాయి. వెనుక వైపు ఎర్రకోట చిత్రం, స్వచ్ఛ భారత్ లోగో, సంవత్సరం, భాషా ప్యానెల్ ఉన్నాయి.

**నిజమైన 200 రూపాయల నోటును ఎలా గుర్తించాలి?**
అసలు రూ.200 నోటు ప్రకాశవంతమైన పసుపు రంగులో ఉంటుంది. 66 మిమీ 146 మిమీ పరిమాణంలో ఉంటుంది. ఇది కూడా మహాత్మా గాంధీ సిరీస్‌లోని ఒక నోట్, ఇందులో మొత్తం 17 భద్రతా లక్షణాలు ఉన్నాయి. ముందు భాగంలో దేవనాగరిలో '200', మహాత్మా గాంధీ చిత్రపటం, రంగు మారుతున్న రూ. 200 చిహ్నం, మైక్రో టెక్స్ట్ ఉన్నాయి. ఇది వంచినప్పుడు ఆకుపచ్చ నుండి నీలం రంగులోకి మారే కలర్ షిఫ్ట్ సెక్యూరిటీ థ్రెడ్‌ను కూడా కలిగి ఉంది. ఇది పెరిగిన ముద్రణ, రెండు వృత్తాకార చుక్కల మధ్య ఐదు బ్లీడ్ లైన్లు, దృష్టి లోపం ఉన్నవారి కోసం ప్రత్యేక గుర్తింపు గుర్తులను కలిగి ఉంది. వెనుక వైపున సాంచి స్థూపం చిత్రం, స్వచ్ఛ భారత్ లోగో, భాషా ప్యానెల్ ఉన్నాయి.

**నకిలీ నోట్లపై ఆర్‌బిఐ నివేదిక ఏమి చెబుతుంది?**
నివేదిక ప్రకారం.. 2024-25లో 1,17,722 నకిలీ రూ.500 నోట్లు, 32,660 నకిలీ రూ.200 నోట్లు పట్టుబడ్డాయి. ఈ గణాంకాలు 2023-24 కంటే ఎక్కువ. అయితే, గుర్తించబడిన మొత్తం నకిలీ నోట్ల సంఖ్య 2022-23లో 2,25,769 నుండి 2024-25 నాటికి 2,17,396కి తగ్గింది. చాలా నకిలీ నోట్లు ప్రైవేట్ బ్యాంకుల ద్వారా పట్టుబడ్డాయని నివేదిక నుండి స్పష్టంగా తెలుస్తుంది. అందుకే సామాన్యులు అప్రమత్తంగా ఉండాలి.

**నకిలీ నోట్లను నివారించడానికి ఏమి చేయాలి?**
నకిలీ నోట్లను నివారించడానికి ఎల్లప్పుడూ నోట్లను జాగ్రత్తగా తనిఖీ చేయండి. ఆర్బీఐ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన 17 భద్రతా లక్షణాలను అర్థం చేసుకోండి. అలాగే దానిని కాంతి కిందకి వంచి నోటును తనిఖీ చేయండి. ముఖ్యంగా రూ.500, రూ.200 వంటి అధిక విలువ కలిగిన నోట్లను తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. ఎవరికైనా నకిలీ నోటు కనిపిస్తే, వారు వెంటనే సమీపంలోని బ్యాంకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. నకిలీ నోట్ల ఉచ్చు నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి అప్రమత్తత అతిపెద్ద మార్గం.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**మంచిర్యాల ప్రతినిధి, మే 31(నినాదం న్యూస్):**
ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఫలాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందేలా అధికార యంత్రాంగం సమిష్టిగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, శాసనమండలి సభ్యులు మల్క కొమురయ్య, దండే విఠల్, మంచిర్యాల, బెల్లంపల్లి, ముథోల్ నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి లతో కలిసి ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు, రెవెన్యూ, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖల అధికారులతో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, యాసంగి వరి ధాన్యం సేకరణ, ఖరీఫ్ సాగు సన్నద్ధం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. యాసంగి వరి ధాన్యం సేకరణ కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం సేకరించడం జరుగుతుందని, ధాన్యం సేకరణ ప్రక్రియ చివరి దశకు చేరుతుందని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టం -2025లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4 జిల్లాల్లో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేసి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత సమస్యలను జూన్ 2వ తేదీలోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రైతులు తమ భూములను స్వేచ్ఛగా సాగు చేసుకునేలా ఎలాంటి వివాదాలు లేకుండా భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అత్యంత పేదవారికి జాబితాలో చోటు కల్పించడం జరుగుతుందని, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పి.వి.టి.జి.లు, ఇతర ఆదివాసీలకు 5 వేల ఇందిరమ్మ ఇండ్లు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ - 2025 సాగుకు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, నైరుతి రుతుపవనాలు వస్తున్నందున విత్తనాలు, ఎరువులు అవసరమైన మేరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అధిక ధరలకు విక్రయిస్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై, నకిలీ / నిషేధిత విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రకృతి వైపరీత్య నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని, నీటిపారుదల, వైద్య-ఆరోగ్య, వ్యవసాయ శాఖలు, సంబంధిత శాఖలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని చేపట్టిన కార్యక్రమాలపై కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న దృష్ట్యా పాఠశాలలు, వసతిగృహాలు సిద్ధం చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి కౌమార దశ పిల్లల కొరకు పౌష్టికాహారం కొరకు చిక్కీలను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడీ టీచర్లకు 2 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెన్ఫిట్స్, వేసవి సెలవులు ఇవ్వడం జరుగుతుందని, జీతాల పెంపుదల అంశంపై ప్రభుత్వం ఆలోచిస్తుందని, 35 వేల 700 అంగన్వాడీ కేంద్రాలను ప్రి-ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, 50 రకాల ఆట వస్తువులు అందించడం జరిగిందని, టీచర్లు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించి దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉండేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

## దివ్యాంగులకు అన్నదానం చేయడం నా అదృష్టం

**-ఎంపీడీవో దివ్య దర్శన్ రావు**



**సుల్తానాబాద్, మే 31(నినాదం న్యూస్):**
దివ్యాంగులకు అన్నదానం చేయడం నా అదృష్టం అని సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు సంతోషం వ్యక్త చేశారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని మానసిక వికలాంగుల పు నరావాస కేంద్రంలో ఎంపిడిఓ దివ్యదర్శన్ రావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయ న మాట్లాడుతూ దివ్యాంగులకు అన్న దానం చే యడం సంతోషం కలిగిందని, ప్రతి ఒక్కరూ పుట్టి నరోజు పెళ్లిరోజు వేడుకలు హంగులు ఆర్భాటాలు లేకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్య క్రమంలో సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

**-మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి**




**గోదావరిఖని మే 31 (నినాదం న్యూస్):**
ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు బస్సుల విషయంలో నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి హెచ్చరించారు. ఆయన స్కూల్ బస్సుల యాజమాన్యాలతో మాట్లాడారు. బస్సులు ఫిట్నెస్ గా ఉండాలని ఇందుకు సంబంధించి నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఇప్పటికే ప్రతి స్కూల్ యాజమాన్యానికి తెలియ జేశామని బస్సుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ రఘుపతి, హోమ్ గార్డ్ నసీరుద్దీన్, వెంకటేష్ పాల్గొన్నారు.

## పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం

**-జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్**



**సుల్తానాబాద్, మే 31(నినాదం న్యూస్):**
కుటుంబ సభ్యులు, స్నేహితులు తెలిసిన వారితో పొగాకు వాడటం మాన్పించాలని జూనియర్ సి విల్ జడ్జి దుర్గం గణేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ను పురస్కరించు కొ ని శనివారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రా మంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ దుర్గం గణేష్ హాజరై మాట్లాడుతూ, పొగాకు ఉత్పత్తులు వినియోగం వల్ల గొంతు, ఊ పిరితిత్తుల ఇన్ఫెక్షన్, కాన్సర్ బారిన పడుతారని, మెదడు, గుండెకు ప్రమాదం అన్నారు. అది వాడే వారికి దూరంగా ఉండాలని ప్రజలకు వివరించా రు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్య క్షుడు మేకల తిరుపతి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, తో పాటు నేరెళ్ల శంకరయ్య, మాడూ రి ఆంజనేయులు, ఆవుల శివకృష్ణ, గుడ్ల వెంకటే శం, రుద్రారపు నర్సయ్య, పడాల అంజయ్య తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రజా ప్రతి నిధులు, యువత, విద్యార్థులు, మహిళా సంఘా లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## మల్కా కొమురయ్య.. ఏంటి నిద్ర



**మంచిర్యాల ప్రతినిధి, మే 31(నినాదం న్యూస్):**
నస్పూర్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం మంత్రి సీతక్క ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇక్కడ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. సమావేశంలో అధికారులు మాట్లాడుతుండగానే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య కునుకు తీశాడు. ఇక్కడ కూర్చున్న అధికారులు అంతా మీ దృశ్యాన్ని చూసి ముక్కున వేలు వేసుకున్నారు. బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి ప్రజా సమస్యలపై సమీక్ష సమావేశం జరుగుతుండగా గాడ నిద్రలోకి జారుకోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మల్కా కొమురయ్య కునుకు తీస్తున్నట్టు వీడియోలు వైరల్ కావడంతో బీజేపీ నేతలు సైతం తలలు పట్టుకుంటున్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేష్**




**కరీంనగర్, మే 31 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీతారాంపురం లోని జిల్లా సెంట్రింగ్ ఓనర్స్ సొసైటీ భవనంలో చట్టాలపై అవగాహన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పొగాకు వాడకం వల్ల ఏర్పడే అనారోగ్య సమస్యల గురించి, పొగాకు వాడటం వలన ప్రతి సంవత్సరం క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిపోతుందని క్యాన్సర్ కు పొగాకు వాడటం ఒక ముఖ్య కారణమని తెలిపారు, బహిరంగంగా పొగ త్రాగడం నేరం అని చట్టూ ప్రాకారం జరిమానా విధించే అవకాశం ఉందని , మైనర్ లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరం అని తెలియజేశారు, ఇట్టి కార్యక్రమంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హాజరైన కార్మికులతో పొగాకు వాడటం నిర్మూలించుట కోసం ప్రతిజ్ఞ చేపించారు, ఈ సందర్భంగా ఏ విధమైన చట్టపరమైన సమస్య తలెత్తిన న్యాయసేవాదికార సంస్థని సంప్రదించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జేఏసీ అధ్యక్షుడు కన్నం లక్ష్మన్, వివిధ సంఘాల అధ్యక్షులు నారాయణ, మీస రాజయ్య, వివిధ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ఎర్రజెండాలు లేకుండా చేయడం ఎవరి తరం కాదు

- మావోయిజాన్ని ఎవరు అంతం చేయలేరు
- సిపిఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి
- నరేంద్ర మోడీ పరిపాలనపై చాడ వెంకటరెడ్డి



**సుల్తానాబాద్, మే 31(నినాదం న్యూస్):**
ఎర్రజెండాలు లేకుండా చేయ డం ఎవరితరం కాద ని, మావోయిజాన్ని ఎవరు అంతం చేయలేరని సి పిఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం లోని గోపికృష్ణ ఫంక్షన్ ప్యాలెస్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల నా లుగవ మహా సభలు ఘనంగా జరిగాయి. ఈ మ హాసభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి సునీల్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులు గా జాతీ య నాయకుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి హా జరై, వారు మాట్లాడుతూ, ఈ దేశంలో దోపిడీ పీడ న వ్యవస్థ ఉన్నంతకాలం నక్సలిజాన్ని వామ ప క్షాన్ని అంతం చేయడం నిర్మూలించడం ఎవరికి తరం కాదని అన్నారు. నరేంద్ర మోడీ అనుసరిస్తు న్న నరహంతక ఫాసిస్ట్ రాక్షస విధానాన్ని తీవ్రంగా ఖండించారు. నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడానికి ముందు వారు ఏ ఆశయ సాధన కో సం ఏ సమసమాజ సాధన కోసం దశాబ్దాల కా లం నుంచి పోరాటం చేస్తున్నారో ముందు ఆ సమ స్యలు నిర్మూలించండి అని నరేంద్ర మోడీ ప్రభు త్వానికి హితవు చెప్పారు. కార్మికులు, ప్రజానీకా నికి కమ్యూనిస్టు పార్టీ అండగా పోరాటాలు చే స్తుందని 100 సంవత్సరాలు దాటి అమరులు అందించిన ఆశయ సాధన కొరకై పోరాటాలు చే స్తూనే ఉంటుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చి న ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే ఇ బ్బందులు ప్రభుత్వానికి ఎదురు కాక తప్పదని ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో అనవసర పు అడ్డగోలు కొరీలు పెట్టి దాటవేయడం మంచిది కాదని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో వెక్కిరిస్తున్న "నిర్లక్ష్యం"

- స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేక ప్రజల ఇబ్బందులు
- నిర్లక్ష్యం ధోరణిలో మున్సిపల్ అధికారులు



**సుల్తానాబాద్, మే 30(నినాదం న్యూస్):**
ఎవరైనా చనిపోతే అంతిమ సంస్కారాలు నిర్వ హించిన తర్వాత స్నానాలు చేస్తారు. ఈ స్మశాన వాటికలో కనీస వసతులు లేక అంతిమ సంస్కా రాలు నిర్వహించిన తర్వాత స్నానాలు చేయ డా నికి నీళ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతు న్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూ సల గ్రామంలోని స్మశాన వాటికలో కనీస వసతుల లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రభుత్వం లక్షల రూపా యలు వ్యయం తో స్మశాన వాటికలు నిర్మిస్తే ,కనీ సం స్నానాలకు నీరు, రాత్రి వేళలో దీపాలు లేక ఇబ్బందులు పడుతున్న ,కనీస వసతులపై పట్టిం చు కోలేకపోవడం బాధాకరమని ప్రజలు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. పూసల గ్రామాన్ని సుల్తానా బాద్ మున్సిపాలిటీ లో విలీనం చేయగా, కనీస సౌకర్యాలు కల్పించడం లో మున్సిపల్ అధికారు లు విఫలం అయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి స్మశాన వాటికలో సరైన వసతులు కల్పిం చాలని డిమాండ్ చేస్తున్నారు.



## నిరుద్యోగులకు అండగా ఉంటాం

- బిజెపి సీనియర్ నాయకుడు రఘునాథ్



**మంచిర్యాల ప్రతినిధి, మే 31(నినాదం న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగాలు అంతంత మాత్రంగానే ఉన్న ఈ రోజుల్లో ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి కల్పిస్తూ నిరుద్యోగ యువతకు అండగా ఉంటామని బీజేపీ సీనియర్ నాయకుడు రఘునాథ్ పేర్కొన్నాడు. శనివారం రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాబ్ మేళాలో మంచిర్యాల జిల్లా నుండి 200 మందికి పైగా డిగ్రీ మరియు ఇంటర్మీడియట్ చదువుకున్న యువతీ యువకులు పాల్గొనడం జరిగింది. ఈ జాబ్ మేళాలో హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి యువతను ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి యువతకు మరిన్ని ఉద్యోగాలు కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, అమిరిశెట్టి రాజ్ కుమార్, బోయిని హరి కృష్ణ, బింగి సత్యనారాయణ, మెరెడికొండ శ్రీనివాస్, చిరంజీవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అధ్యాపకులు




**మంచిర్యాల ప్రతినిధి, మే 31(నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన అధ్యాపకులకు రావలసిన రెండో వార్షిక ఇంక్రిమెంట్ విషయంలో కుట్రలు చేస్తున్న కొంతమంది వ్యక్తులకు వ్యతిరేకంగా శని, ఆది వారంలో తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్ మూల్యాంకన కేంద్రాల వద్ద,నల్ల బ్యాడ్జిలతో ,నల్ల చొక్కాలతో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ,తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ -475 , మంచిర్యాల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి ప్రసాద్, సందీప్ కుమార్ తెలిపారు. 20 సంవత్సరాల పైగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చర్స్ గా పని చేస్తూ, జీవో నెంబర్ 16 ప్రకారం మే 3 , 2023 వ సంవత్సరంలో రెగ్యులర్ లెక్చరర్ గా ప్రభుత్వ జూనియర్ కళాశాల విధులు చేపట్టడం జరిగిందని ,గత సంవత్సరం మొదటి సంవత్సరం వార్షిక ఇంక్రిమెంట్ తీసుకోవడం జరిగిందని, మే ,04 2025 తేదీతో ఎటువంటి రిమార్కులు లేకుండా రెండు సంవత్సరాల ప్రొబిషనరీ పిరియడ్ పూర్తి చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పై అధికారుల నుంచి ఎటువంటి లిఖితపూర్వకమైన ఆదేశాలు లేనప్పటికీ ,కొంతమంది వ్యక్తులు దురుద్దేశంతో కుట్రపూరితంగా వాట్సాప్ మెసేజ్ లతో నూతన అధ్యాపకులకు సహజంగా రావలసిన రెండవ వార్షిక ఇంక్రిమెంట్ చేయకుండా కుట్రలు పన్నారని పేర్కొన్నారు. ఈ కుట్రలు వ్యతిరేకంగా శనివారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమే


**-టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి**



**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):**
దేవాదాయ ధర్మాదాయ శాఖలో 35 సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించి ఇటీవలే కార్యనిర్వాహణాధికారిగా పదోన్నతి పొంది బాధ్యతలు నిర్వర్తిస్తున్న కాచం శ్రీనివాస్ పదవి విరమణ మహోత్సవం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా పదవి విరమణ సన్మాన మహోత్సవాన్ని నిర్వహించారు దేవాదాయ సహాయ కమిషనర్ శ్రీమతి సుప్రియ అధ్యక్షుతన జరిగిన పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమే అయినప్పటికీ ఉద్యోగిగా వారు చేసిన సేవలు మాత్రమే చిరస్థాయిగా నిలిచిపోతాయని అయన అన్నారు ప్రభుత్వ ఉద్యోగి గా ప్రజలకు ప్రభుత్వానికి 30 నుండి 35 సంవత్సరాల సేవలం దించి పదవి విరమణ పొందిన తరువాత వారికి న్యాయంగా రావాల్సిన బెనిఫిట్స్ రాక ఉద్యోగులు చాల ఇబ్బందికి గురవుతున్నారు ఇటీవలే ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీనియర్ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ అధ్యక్షతన కమిటీ వేసిందని అట్టి కమిటీతో మన రాష్ట్ర జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాసరావు చర్చలో భాగంగా ప్రభుత్వం నుండి రావల్సిన ఐదు డీఏ లు ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్స్ పెండింగ్ బిల్లులు పిఆర్సి అంశాల పై చర్చలు జరిగాయని తెలిపారు ఉద్యోగుల బెనిఫిట్స్ తో పాటు చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్న ఆర్థికేతర సమస్యలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రాబోయే జూన్ 2వ తేదిన జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులందరికీ తీపి కబురు అందిస్తుందని కరీంనగర్ జిల్లా జేఏసీ నేతలు ఆశాభావం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి సంగేం లక్ష్మణరావు సర్దార్ హర్మీందర్ సింగ్ కోట రామస్వామి నాగుల అనిల్ కుమార్ మారుపాక రాజేష్ పాల్గొన్నారు.

## అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

**-సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీ.లక్ష్మణ్‌కుమార్**



**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్):**
ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు గత 36 సంవత్సరాలుగా పలుచోట్ల పనిచేసి అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందిన రాజకుమార్ నిదర్శనమని తెలిపారు. కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దామ రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, సమాచార శాఖలో పని చేయడం ఒక గొప్ప అదృష్టమని, ఈ శాఖలో పని చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తే భాగ్యం కలుగుతుందన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కరీంనగర్ కార్యాలయంలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని, అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా తన పని తాను చేసుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేసిన రాజకుమార్ ఇకపై కుటుంబ సభ్యులతో మెదులుతూ ప్రశాంతమైన జీవనం సాగించాలని లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, అధికారులు, సిబ్బంది రిటైర్డ్ అధికారులు, బంధుమిత్రులు రాజ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# పేదలకు కార్పొరేట్ వైద్యమే మా లక్ష్యం

**జూన్ 2 న ఓపెనింగ్**
**డాక్టర్లు కే.సురంజన్, లావణ్య**




## మెరుగైన వైద్య సేవలకు కేరాఫ్ శ్రీ లక్ష్మీ నరసింహ హాస్పిటల్

**జమ్మికుంట, మే 31 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణ, మండల పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యం కోసం సకల సదుపాయాలతో 24 గంటల వైద్య సేవలు అందించడానికి శ్రీ లక్ష్మీనరసింహ హాస్పిటల్ మీ ముందుకు వస్తుందని నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందించే దిశగా అడుగులు వేస్తుందని శ్రీ లక్ష్మీనరసింహ హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ కె సురంజన్ లావణ్య దంపతులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున జమ్మికుంట పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రస్తుత రోజుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందని ద్రాక్షలా మిగిలిందని వారికి కూడా హన్మకొండ వరంగల్ కరీంనగర్ లాంటి ప్రాంతాలలో అందించే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో జమ్మికుంట పట్టణ మండల పరిసర ప్రాంత ప్రజలకు అందించడానికి సకల హక్కులతో 30 పడకల ఆసుపత్రిని సోమవారం ప్రారంభిస్తున్నామని వారు పేర్కొన్నారు.

**ఆదాయం కాదు సేవే మా లక్ష్యం....**
**డాక్టర్ కే సురంజన్**



వైద్యరంగంలో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టబో తున్నా మని గత 15 సంవత్స రాలుగా జమ్మికుంట పట్టణంలో విజయ సాయి హాస్పిటల్ నిర్వహిస్తున్నామని ఎంతో మందికి ఈ హాస్పిటల్ లో ప్రాణదానం చేశామని డాక్టర్ సురంజన్ తెలిపారు. పురుగుల మందు సేవించి పాము కాటుకు గురై కరెంటు షాక్ కు గురై ప్రణాపాయ స్థితిలో వచ్చిన వారికి సమయపాలన లేకుండా వారిని రక్షించి ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపామని ఆయన అన్నారు. మాకు డబ్బు ముఖ్యం కాదని ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. బ్రహ్మ జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మ ను ఇస్తారు..

**ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ లావణ్య..**



గత 15 సంవత్సరాలుగా శ్రీ విజయ సాయి హాస్పిటల్ ద్వారా ఎంతో మంది మహిళలకు డెలివరీలు చేసామని డాక్టర్ లావణ్య తెలిపారు. బ్రహ్మ జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మను ఇస్తాడని అలాంటి వైద్య వృత్తిలో 15 సంవత్సరాలుగా జమ్మికుంట పట్టణ మండల పరిసర ప్రాంతాల మహిళలకు ఎన్నో అరుదైన శాస్త్ర చికిత్సలు చేసి వారి ప్రాణాలను కాపాడమని ఆ దేవుడి దయతో రాబోయే రోజుల్లో మహిళలకు మరింత సేవ చేసే అదృష్టం మాకు కలగడం సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. సంతానం లేని మహిళలకు ప్రత్యేక చికిత్సను అందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం మా ప్రత్యేకత అని ఆమె తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ హాస్పిటల్‌లో మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మా సేవలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. హాస్పటల్‌కి వచ్చే రోగులకు శ్రీ లక్ష్మీనరసింహ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ నిమ్మల సతీష్, సిరిసేటి అశోక్ కుమార్ గౌడ్ అందుబాటులో ఉంటారని వైద్య సిబ్బంది కూడా రోగుల పట్ల ప్రేమతో వ్యవహరిస్తారని వారు తెలిపారు.

### శ్రీ లక్ష్మీనరసింహ హాస్పిటల్ ప్రత్యేకతలు...

అత్యాధునిక పరికరాలతో సకల సదుపాయా లతో విశాలమైన సొంత భవనంలో 30 పడకలతో ఆసుపత్రి నిర్మాణం చేశామని పట్టణ నడి బొడ్డున ప్రజలకు అందుబాటులో శ్రీ లక్ష్మీనరసింహ హాస్పిటల్ ఉంటుందని అన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం 24 గంటలు వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఆస్పత్రిలో ల్యాబ్ ఎక్స్రే ఆపరేషన్ థియేటర్ ఎమర్జెన్సీ కేర్ ఐసీయూ పాముకాటుకు పాయిజన్ కేసులకు ప్రత్యేక చికిత్స అందిస్తామని జమ్మికుంట పట్టణం నుండి 25 కిలోమీటర్ల వరకు ఉచిత అంబులెన్స్ సేవలను అందిస్తామని తెలిపారు.

## కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై
# చార్ పత్తా సినిమా మొదలైంది

**6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించేందుకు కొత్త ఎత్తుగడ**
**బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ**
**ఆ పార్టీతో బీఆర్ఎస్ పొత్తు ప్రసక్తే లేదు**
**రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశద్రోహమే**
**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్**



**కరీంనగర్, మే 31(నినాదం న్యూస్) :** కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై కాంగ్రెస్ పార్టీ దర్శకత్వంలో కల్వకుంట్ల కవిత ప్రధాన పాత్రధారిగా 'చార్ పత్తా' సినిమాను నడిపిస్తోం దని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు మార్ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎలాంటి మేలు కలిగించని ఇట్లా డ్రామాలతో సాధించేదేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, దీనిపై ప్రజలు తీవ్రమైన ఆగ్ర హంతో ఉండటంతో వాళ్ల దృష్టిని మళ్లించేందుకు ఇట్లాంటి ఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. కరీంనగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో, చొప్ప దండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో, బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లెలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే గతంలో కరీంనగర్‌లోని అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ప్రశాంతనగర్‌లోని వడ్డెర బస్తీలో 13 గుడిసెలు పూర్తిగా, మరో 12 గుడిసెలు పాక్షికంగా దగ్ధమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కేంద్ర మంత్రితో పాటు నాటి మేయర్ సునీల్ రావు బాధితులను పరామర్శించి తాత్కాలిక షెల్టర్ ఏర్పాటు చేశారు. అందరికీ నిత్యావసర వస్తువులన్నీ అందించారు. ఈటల రాజేందర్, హరీష్ రావు భేటీ అయ్యారనే విషయం నాకు తెలియదు. ఇదంతా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా. కవిత విషయంలోనూ ఇదే డ్రామా నడుస్తోంది. కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిర్మాణ, దర్శకత్వంలో చార్ పత్తా సినిమా నడుస్తోంది. ఇందులో కేసీఆర్ ను జోకర్ గా మార్చారు. నేనడుగుతున్నా. కవిత ఎపిసోడ్ తో ప్రజలకు ఏమైనా మేలు జరుగుతోందా మీడియా కూడా ఆలోచించాలి. అడ్డుకోవాలని చూస్తున్నాయి. వాళ్లెన్ని కుట్రలు చేసినా బీజేపీని అధికారంలోకి రాకుండా ఈసారి అడ్డుకోలేరు.

# జూన్ 3 నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు



**నల్గొండ ప్రతినిధి, మే 31 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులనునిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఉదయాదిత్య భవన్లో తహసీల్దార్లు, సర్వేయర్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, డేటాఎంట్రీ ఆపరేటర్లుతో రెవెన్యూ సదస్సుల నిర్వహణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ రెవెన్యూ సేవలను సరళతరం చేయడం, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని, అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం-2025ను పకడ్బందీగా అమలు చేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే వివరాలను ముందుగానే ప్రజలం దరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని, ఆయా గ్రామాలలో నిర్వహించే సదస్సులకు ఒక రోజు ముందే టాంటాం ద్వారా ప్రచారం కల్పించాలని, అంతేకాక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, వాట్సాప్ ల ద్వారా ప్రచారం చేయాలన్నారు.రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుండి సాయం త్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలని, ప్రతిరోజు సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో ఆ రోజు వచ్చిన దరఖాస్తులపై చర్చించాలని తెలిపారు. దరఖాస్తుల డేటా కోసం ప్రత్యేకంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు, ప్రజావాణి ఫిర్యాదులు, కోర్టు కేసులు, పిటిషన్లు, ఎలక్షన్‌కు సంబంధించిన విషయాలపై సమీక్షించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్‌డిఓ అశోక్‌రెడ్డి, దేవరకొండ ఆర్‌డిఓ రమణారెడ్డిలు మాట్లాడారు.


# కలెక్టర్ సార్ మా గోడు ఆలకించండి..

## ప్రభుత్వాలు మారిన... మారని వైరా మున్సిపాలిటీ తీరు

**వైరా మే 31 (నినాదం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్డుకు దగ్గర్లో ఉన్నటువంటి గంధం టవర్స్ ఈ పేరు వినగానే వచ్చేది డ్రైనేజీ కంపు. ఇదేమిటి అనుకుంటున్నారా అదే అండి. వైరా మున్సిపాలిటీ పరిధిలోని భద్రాచలం కొత్తగూడెం సత్తుపల్లి అశ్వరావుపేట మరియు రాజమండ్రి అటుగా వెళ్లే వారంతా ఈ రోడ్డు మార్గాన వెళ్ళవలసిందే. మెయిన్ రోడ్డుకు దగ్గర్లో ఉన్నటువంటి గంధం టవర్స్ అపార్ట్మెంట్ ముందు డ్రైనేజీ లేక అనేక అవస్థ పడుతున్నారు. డ్రైనేజీ లేకపోవడంతో ఆ అపార్ట్మెంట్ వాసులు వాడిన వాటర్ మొత్తం రోడ్డు మీదకు రావడంతో మురికిమయంగా ఈ ప్రాంతం మొత్తం మారింది అనేక సంవత్సరాలుగా. ఈ రహదారి మార్గాన వందల వేలు వాహనాలు తిరుగుతుండగా పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. ఇంతకు ముందు పాలించిన ప్రభుత్వాలు మరియు ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఈ అపార్ట్మెంట్ సమస్య ఎప్పటికీ కొలిక్కి రావడం లేదు. కొన్నేళ్లుగా పరిష్కారానికి రాణి ఈ సమస్యను మన జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు కూడా ఈ రోడ్డు మార్గాన అనేకసార్లు ప్రయాణం చేస్తూ ఉంటారు. కానీ నాయకులు కానీ మన మున్సిపాలిటీ అధికారులకు గాని ఈ వాసన గాని ఈ నీరు గాని రోడ్డు మీద కనిపిస్తుందా కనిపించట్లేదా అని ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది. ఈ గంధం టవర్స్‌కు సమీపంలో ఉన్నటువంటి గవర్నమెంట్ ఆఫీసులు ఎసిపి ఆఫీస్. ఆర్టీవో ఆఫీస్. మరియు ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో ఉన్నాయి. మన జిల్లాలో ఒక మంత్రి స్వగ్రామమైన స్థానాల లక్ష్మీపురం గ్రామానికి ఎన్నోసార్లు ఈ రోడ్డు మార్గాన మంత్రి వెళ్లి వస్తున్నారు. అంతకుముందు పాలించిన బి ఆర్ ఎస్ పాలించిన టైములో కూడా మన జిల్లాలో మంత్రులు ఉన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ గవర్నమెంట్ లో కూడా మన జిల్లాలో ముగ్గురు మంత్రులు ఈ రోడ్డు మార్గాన తిరుగుతూ ఉన్నారు. మన ఈ మంత్రులకు గాని వైరా లో ఉన్నటువంటి మున్సిపాలిటీ అధికారులకు కానీ ఈ సమస్య మీద ఎందుకు స్పందించట్లేదు. స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి రాందాస్ నాయక్ ఎటు వెళ్లాలన్నా కానీ ఈ రోడ్డు మార్గాన వెళ్ళవలసిందే కానీ స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ సమస్య మీద ఆ ప్రాంతవాసులు అనేకసార్లుగా స్థానిక ఎమ్మెల్యేను, అధికారులను కలవడం జరిగింది. కాని ఈ సమస్యకు పరిష్కారం ఎక్కడా అనేది...? మిగిలి ఉన్నది. కలెక్టర్ సార్ ఇప్పుడు వచ్చేది వానాకాలం కాబట్టి వర్షాలకు వరద రోడ్డు మీదికి వచ్చి ఈ ప్రాంతమంతా కంపు కొడుతూ ఉన్నది. ఈ ప్రాంతమంతా విపరీతమైన దోమలతో చాలా ఇబ్బందికరంగా మారడంతో ఈ ప్రాంత వాసులంతా చాలామంది రోగాల బారిన పడుతున్నారు. ఇకనైనా ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందేమో ఈ మార్గంలో వెళ్లే ప్రజలు మరియు దగ్గరలోని బ్రాహ్మణపల్లి కాలనీవాసులు ఈ సమస్యకు పరిష్కారం చూపవలసిందిగా ఇక్కడ ఉన్న ప్రజలంతా కోరుతున్నారు.



NINADAM CINEMA



# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా...

రానానాయుడు నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్ ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కున్నట్టు- తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమిట్ కోసం అతని ఫ్రెండ్ తో నన్ను అడిగించాడు. ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పుకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.

# పర్సెంటేజీ మీద సినిమాల రిలీజ్ మేలు..!

**గద్దర్ అవార్డులు ఇవ్వడం శుభశూచకం**
**నంది అవార్డులను కూడా ఏపి పునరుద్దరించాలి**
**నటుడు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి**



ఆర్.నారాయణ మూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ సినిమా హరిహార వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేయాలని చూశారంటూ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన వ్యాఖ్యలు తప్పు అన్నారు. శనివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. 'పవన్ కల్యాణ్ మీద ఎవరు కుట్ర చేస్తారు. వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పవన్ కల్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన వస్తుందని అనుకోలేదు. అది కరెక్ట్ కాదు. పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ చేస్తేనే ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. అప్పుడు నిర్మాతలకు కూడా మంచి జరుగుతుంది. దాని కోసం థియేటర్ల బంద్ అంశం వచ్చింది. అంతే గానీ పవన్ కల్యాణ్ మీద కుట్రతో కాదు. పవన్ కల్యాణ్ ఇండస్ట్రీ సమస్యలపై మాట్లాడేందుకు అందరినీ పిలిస్తే ఆయనకు మరింత గౌరవం పెరిగేది. ఇప్పుడు సింగిల్ థియేటర్ల మనుగడ కష్టం అయిపోయింది. నేను కూడా పర్సెంటేజీ విధానమే కోరుకుంటా. చాలా మందికి ఇదే విషయం చెప్పాను. పర్సెంటేజీపై ఇప్పుడు ఓ సమాధానం దొరకుతున్న టైమ్ లో.. వీరమల్లు సినిమాకు లింక్ పెట్టడం సమంజసం కాదు. అలా చేస్తే సమస్యలు పక్కదారి పడుతాయి. సింగిల్ స్క్రీన్ల విషయంలో అందరం ఆలోచించాలి. అవి లేకపోతే సినిమాకు మనుగడ లేదు. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చర్యలుండాలి. పర్సెంటేజీని బతికించి ఇండస్ట్రీని బతికించాలి. ఎన్టీఆర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ నుంచి వెళ్లి సక్సెస్ అయింది పవన్ కల్యాణ్ మాత్రమే. అతనికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ- సీఎం పదవి ఇవ్వడం చాలా సంతోషకరం. ఆయన పర్సెంటేజీ విధానాన్ని అమలు చేసేలా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరు మీద ఇవ్వడం సంతోషం. అందుకే రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వం కూడా నంది అవార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం సినిమా ఖర్చులు కూడా భారీగా పెరుగుతున్నాయి. ప్రేక్షకులకు చవకగా దొరికే సినిమా ఇప్పుడు ఖరీదు అయిపోయింది. దాని వల్ల కూడా ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదు. ఈ ఖర్చులను మనమే తగ్గించాలి. అందుకు అందరం చర్యలు తీసుకోవాలి. పర్సెంటేజీ విధానం తీసుకురావడం వల్ల నిర్మాత, థియేటర్లకు లాభమే. కానీ ప్రేక్షకులను దూరం చేసుకోవడాన్ని కంట్రోల్ చేయాలని నారాయణ మూర్తి అన్నారు.

# రీ రిలీజ్‌లోనూ ఖలేజా చూపిన మూవీ

**తొలిరోజు ఐదు కోట్ల ఆదాయం రాక**



మహేశ్‌బాబు రీ రిలీజ్ ట్రెండ్‌లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్లు చేసిన నాలుగో సినిమాగా నిలిచింది. గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే1 కలెక్షన్లలో టాప్‌లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.



# దండోరాతో గాయని అదితి భావరాజు ఎంట్రీ

'దండోరా' చిత్రంతో ప్రముఖ టాలీవుడ్ గాయని అదితి భావరాజు నటిగా ఎంట్రీ ఇవ్వడోతుంది. 'కలర్‌ఫోటో'తో ప్రశంసలు పొంది, ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని తమ లౌక్య ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు సమాజంలో కొనసాగుతున్న కఠినమైన వాస్తవాలు, సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో సింగర్ అదితి భావరాజు నటిగా వెండితెరపై ఎంట్రీ ఇవ్వబోతుంది. ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలు ఆలపించిన ఈ గాయని.. దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ బీట్ టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బియాండ్ మీడియా నుంచి నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి మీడియా మేనేజ్‌మెంట్, పీఆర్ వర్క్‌ను పర్యవేక్షిస్తుండగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను చూసుకుంటుంది.



# శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అంటూ వార్తలు

**ఫోటోలను చూసి కామెంట్స్..**

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హిట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741